ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

## OFFICIAL REPORT

శుక్రవారము, మార్చి 15, 2002

11శా. స. VII స. వాల్యూం -- III నంబరు -- 5

శకసంవత్సరము - 1923, ఫాల్గుణం - 24

## FRIDAY, THE 15th MARCH, 2002

**11 L.A. VII S. VOL-- III No. - 5**

24 - PHALGUN , 1923 - S.E.

#

శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | ః | శ్రీమతి కె. ప్రతిభా భారతి |
| ఉప సభాపతి | ః | శ్రీ కె. హరీశ్వరరెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | ః | శ్రీ ఎం .వి. కృష్ణారావు |
| | | శ్రీమతి బి. శోభానాగిరెడ్డి |
| | | శ్రీ కె. జయరాం |
| | | శ్రీ సి. ముత్యంరెడ్డి |
| | | శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ |
| | | శ్రీ కె. హరిబాబు |
| కార్యదర్శి | ః | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శులు | ః | శ్రీ ఎస్. వి. రామిరెడ్డి |
| ఉప కార్యదర్శులు | ః | శ్రీమతి వి. జయకుమారి |
| | | శ్రీ పి.కాశిరాజు |
| | | శ్రీ కె. హరినారాయణ రావు |
| | | శ్రీ పి. వెంకటరామారావు |
| సహాయ కార్యదర్శులు | ః | శ్రీ ఎం .ఎ.సిద్దిఖీ |
| | | శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు |
| | | శ్రీ బి. పద్మారెడ్డి |
| | | శ్రీ మహమ్మద్ దావూద్ అలీ |
| | | శ్రీ జి. ఎస్. గోపాలకృష్ణ |
| | | శ్రీ ఎస్. రాజ సదారామ్ |
| | | శ్రీ డి . నరసింహులు |
| | | శ్రీ జి . నారాయణరెడ్డి |
| | | కుమారి బి.కె.ఆర్.లక్ష్మి |
| | | శ్రీ ఐ. రాధాకృష్ణమూర్తి |
| చీఫ్ రిపోర్టర్ | ః | శ్రీ యం .పాండురంగాచార్య |

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
## అధికార నివేదిక

**( ఏడవ సమావేశము : పదిహేడవరోజు )**

**శుక్రవారము, మార్చి 15, 2002**

**సభ ఉ. గం. 8 .30 ని. లకు సమావేశమైంది**

**( గౌ. సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు )**

-------

## విషయ సూచిక


1. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు
2. స్వల్పవ్యవధి ప్రశ్నలు
3. జీరో అవర్
4. అర్జీల సమర్పణ
5. 2002 – 2003వ సం . నకు వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్) గ్రాంట్ల కొరకు అభ్యర్థన
   అభ్యర్థన నెం . (33) – అల్పసంఖ్యాక సంక్షేమం

అభ్యర్థన నెం . (30) – సాంఘిక సంక్షేమం
అభ్యర్థన నెం .(31) – గిరిజన సంక్షేమం
అభ్యర్థన నెం . (34) – వికలాంగుల సంక్షేమం
అభ్యర్థన నెం . (32) – వెనుకబడిన తరగతుల సంక్షేమం
అభ్యర్థన నెం . (35) – మహిళా సంక్షేమం

( ప్రతిపాదించబడినవి )

6. లఘు చర్చ
రాష్ట్రంలోని అన్ని పురపాలక సంఘాలలోనూ ఆస్థిపన్నును హెచ్చించుటపై

------

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు
## వనపర్తి, ఏరియా ఆసుపత్రి భవనంలో సదుపాయాలు

ప్రశ్న నెం . 157(4036)

Dr. G. Chinna Reddy (Wanaparthy), Sri K. Venkat Reddy(Nalgonda) and Sri Younish Sultan(Khammam) Will the Minister for Medical and Health be pleased to state:

a) whether it is a fact that the construction work of Area Hospital Building at Wanaparthy is completed; and
b) if so, whether the Government is contemplating to inagurate the Hospital by sanctioning required specialists doctors, Para Medical Staff, material and other facilities?

**MINISTER FOR MEDICAL AND HEALTH(DR.N. JANARDHAN REDDY)**

a) Yes, Sir.

b) Yes, Sir.

డా. జి. చిన్నారెడ్డి :- మేడమ్ స్పీకర్, హాస్పటల్ భవన నిర్మాణం పూర్తయింది. ప్రారంభోత్సవం చేయడానికి సన్నాహాలు చేస్తున్నామని మంత్రి గారన్నారు. ఎప్పుడు ప్రారంభోత్సవం చేస్తారు? ఇప్పుడు కడుతున్న ఆసుపత్రి భవనం గతంలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ పాత భవనాన్ని కూలగొట్టి కట్టడం వల్ల ఈనాడు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ చాలా తక్కువ వసతులతో నడుస్తోంది. అందువల్ల ఇబ్బంది అవుతోంది. కాబట్టి ఎప్పటిలోగా అన్ని వసతులూ కల్పించి, ఈ ఆసుపత్రి భవనాన్ని ప్రారంభోత్సవం చేస్తారు?

Is it a fact that the District Co-ordinator has taken over the charge of newly completed building on 08-10-2001 and also accorded permission to shift the Community Health Centre hospital to the new building? In this regard, I want a categorical assurance from the Hon'ble Minister.

డా. ఎన్. జనార్దనరెడ్డి :- అధ్యక్షా, గతంలో ఈ హాస్పిటల్ 24 బెడ్స్‌తో ఉండేది. దానిని 100 బెడ్స్ ఈ హాస్పిటల్‌గా దాదాపు రూ.2 కోట్ల, 35 లక్షల, 90 వేలు సివిల్ వర్క్సుకి ఖర్చు చేసి కంప్లీట్ చేయడం జరిగింది. తేది.8-10-2001 నాడు డి.సి.హెచ్. హేండోవర్ చేసుకోవడం జరిగింది. ఈ 100 బెడ్ హాస్పిటల్‌కు 4 మంది సివిల్ సర్జెన్సు, 1 సివిల్ సర్జను ఆర్ఎంఓ, 1 డెప్యూటీ సివిల్ సర్జను, 10 సివిల్ అసిస్టెంట్ సర్జన్సు, 1 డెంటల్ అసిస్టెంట్ సర్జను, 4 హెడ్ నర్సులు, స్టాఫ్ నర్సులు 24, ఎఎన్ఎంలు 3 ఉండాలి. ఈ విధంగా టోటల్ స్టాఫ్‌ను శాంక్షను చేసుకోవాల్సిన అవసరం ఉంది.

ఇంకా 10 హాస్పిటల్స్ ఉన్నాయి. మొత్తం వాటినన్నింటికీ కూడా స్టాఫ్‌ను శాంక్షను చేసుకున్న తర్వాత ఫుల్‌ఫ్లెడ్జెడ్‌గా స్టార్టు చేయాలని డిలే అయిందన్న మాట వాస్తవం. వెంటనే ఈ శాంక్షన్సు పూర్తి చేసి, ఈ హాస్పిటల్ త్వరగా ప్రారంభం చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది.

డా. జి. చిన్నారెడ్డి :- అధ్యక్షా, ఫ్యామిలీ ప్లానింగ్ ఆపరేషన్సులో వనపర్తి మొత్తం జిల్లాలోనే మొదట ఉన్నదని అన్నారు. భవన వసతి లేకపోవడం వల్ల ఈ ఫ్యామిలీ ప్లానింగ్ ఆపరేషన్సుని కూడా ఆపివేశారు. దీనివల్ల ప్రభుత్వ కార్యక్రమం కుంటుపడుతుంది. కాబట్టి వీలైనంత త్వరగా ఈ హాస్పిటల్‌ను ప్రారంభోత్సవం చేయాలని కోరుతున్నాను.

శ్రీ టి. జీవన్‌రెడ్డి (జగిత్యాల):- అధ్యక్షా, రాష్ట్రంలో వైద్య సదుపాయాలు మెరుగుపరచాలనే ఉద్దేశంతో హాస్పిటల్సు ఆధునికీకరణ చేస్తూ, దానిలో భాగంగా డివిజను కేంద్రాలలో ఉన్న ప్రభుత్వ హాస్పిటల్సు అన్నింటినీ ఏరియా హాస్పిటల్సుగా, 100 బెడ్ హాస్పిటల్సుగా అప్ గ్రేడ్ చేస్తూ ప్రపంచ బ్యాంకు సహకారంతో భవన నిర్మాణాలు చేశారు. కాని చాలా వరకు అప్ గ్రేడ్ చేయబడ్డ ఏరియా హాస్పిటల్సులో సరిపోయే వైద్య సిబ్బంది గాని, పారా మెడికల్ స్టాఫ్ గాని లేకపోవడం వల్ల ముఖ్యంగా బ్లడ్ బ్యాంకు ఫెసిలిటీస్ లేకపోవడం వల్ల జనరల్ ఆపరేషన్సు కేసులను కూడా జిల్లా హెడ్ క్వార్టర్సు హాస్పిటల్సుకు రెఫర్ చేస్తున్నారు. ఈవేళ ఏరియా హాస్పిటల్సులో భవన సదుపాయం ఉంది. ఇక మీరు చేయాల్సింది కేవలం రక్త సేకరణ కార్యక్రమం, ఆ రక్తాన్ని నిల్వ చేయడానికి కావలసిన సౌకర్యాలు మాత్రమే. నాకు తెలిసినంత వరకూ రూ.10 లక్షలకు మించి ఆర్థిక భారం పడదు. కాబట్టి ఈ ఏరియా హాస్పిటల్సు అన్నింటిలో బ్లడ్ బ్యాంకు ఫెసిలిటీస్‌ను ఏర్పాటు చేయడానికి వెంటనే చర్యలు తీసుకోవాలి.

దీనితోబాటు ఆర్థో డాక్టర్సు ఉన్నారు. వీళ్లు ఏదైనా ఆపరేషను చేయాలంటే, ఆర్థో ఆపరేషను టేబిల్ కావాలంటారు. ఇన్ని నిధులు ఖర్చుచేసి, ఆర్థో టేబిల్ లేకపోవడం వల్ల ఇబ్బందులు కలుగుతున్నాయి. కనుక వాటిని ఏర్పాటు చేయాలని కోరుతున్నాను.

శ్రీ ఆర్. చెంగారెడ్డి (నగరి):- అధ్యక్షా, ఈ హాస్పిటల్సు పిహెచ్‌సిల నుంచి అప్‌గ్రేడ్ చేయడం జరిగింది. కాని ఆంధ్రప్రదేశ్‌లో 1994 నుంచి ఉత్తర్వులు జారీ చేసి, భవన నిర్మాణాలు పూర్తయ్యి, ఇంతవరకూ ప్రారంభోత్సవానికి నోచుకోనివి ఎన్ని ఉన్నాయి?

రెండవది, భవన నిర్మాణాలు అయినప్పటికీ వైద్య విధాన పరిషత్తుకు సంబంధించిందా లేక ఎ.పి.హెల్త్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషనుకు సంబంధించిందా అనేది తేలక త్రిశంకు స్వర్గంలో ఉండి ఏమీ చేయలేకపోతున్నామని సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. చిత్తూరు జిల్లాలో నాలుగైదు 30 బెడ్ హాస్పటల్సుగా అప్‌గ్రేడ్ చేయబడినాయి. వాటిని అటు వైద్య విధాన పరిషత్తూ మెయిన్‌టెయిన్ చేయడం లేదు, ఇటు ఎ.పి.హెల్త్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషనూ మెయిన్‌టెయిన్ చేయడం లేదు. రోగులు చాలా ఇబ్బంది పడుతున్నారు. మెడికల్ అండ్ హెల్త్ మినిస్టరు గారు గతంలో మా జిల్లా ఇన్‌ఛార్జిగా పని చేసినపుడు వారి దృష్టికి డిడిఆర్‌సి మీటింగ్సులో తేవడం జరిగింది. వీటి మీద ఎప్పుడు యాక్షను తీసుకుంటారు? వీటిని వైద్య విధాన పరిషత్తు చూస్తుందా? లేక డైరెక్టర్, మెడికల్ అండ్ హెల్త్ కు సంబంధించిందా?

శ్రీ నోముల నర్సింహయ్య(నక్రేకల్) :- అధ్యక్షా, 1998లో నా నక్రేకల్ లో అప్‌గ్రేడ్ చేసిన హాస్పిటల్‌లో ఇప్పుడు 2002 నాటికి కూడా స్టాఫ్‌ను, డాక్టర్సును ఇవ్వలేదు. హాస్పిటల్ నిరుపయోగంగా ఉంది. ఇది వాస్తవమా? వీరిని ఎప్పటిలోగా ఇస్తారు?

శ్రీ జె. రత్నాకరరావు (బుగ్గారం):- ఈ ఏరియా హాస్పిటల్సే కాకుండా జిల్లా హాస్పిటల్సులో బ్లడ్ బ్యాంక్సులో బ్లడ్ నిల్వ లేకపోవడం ఇబ్బందిగా ఉంది. పేషెంటు వస్తే మేమే ఏ గ్రూపో చూసి, బజారులోకి పోతున్నాం. చిరంజీవి పేరు మీద కొంతమంది పిల్లలు రక్తదానం చేస్తున్నారు. ప్రభుత్వ పరంగా జిల్లా ఆసుపత్రులలో, ఏరియా ఆసుపత్రులలో నిల్వ చేయాలి.

రెండవది, నా నియోజకవర్గంలో పిహెచ్ సి సెంటర్ కురుట్ల మండలంలో పెట్టి సంవత్సరం అయింది. ఇప్పటి వరకూ దానిలో స్టాఫ్ లేరు. ఇప్పటికైనా వెంటనే స్టాఫ్‌ను ఏర్పాటు చేయాలని కోరుతున్నాను.

డా.డి. శివరాం (కందుకూరు):- అధ్యక్షా, చాలా ఏరియా హాస్పిటల్స్‌లో ఇది ప్రభుత్వం చేపట్టిన చాలా ముఖ్యమైన కార్యక్రమం. మా కందుకూరులో కాంగ్రెసు టైములో ముగ్గురు ప్రామిస్ చేశారు కాని చేయలేదు. కాని ఈనాడు ఈ ముఖ్యమంత్రి గారు ఇచ్చారు. బిల్డింగు అయిపోయింది. హాస్పిటల్ రన్ అవుతోంది. ఒక సూపరింటెండెంటు హేమలత అనే ఆవిడ ప్రమోషను మీద వచ్చారు. జాయిన్ అయ్యి, 80 శాతం రోజులు పని చేసి, లీవులు పెట్టి, మాని వేసింది. కొత్త హాస్పిటల్సు కట్టి డాక్టర్సును ఉండేలా చేయకపోతే, చాలా ఇబ్బంది కలుగుతోంది. కాబట్టి వచ్చిన డాక్టర్సు కంపల్సరీగా పని చేసే ఏర్పాటు చేయాలని కోరుతున్నాను.

డా.ఎం. తిప్పేస్వామి (పలమనేరు):- అధ్యక్షా, చిత్తూరు జిల్లా పలమనేరులో బ్రిటిష్ కాలం నాటి 100 బెడ్ హాస్పటల్ ఉంది. It may collapse at any point of time. ప్రభుత్వపరంగా ముఖ్యమంత్రి గారు కొత్త హాస్పిటల్ కట్టిస్తామని చెప్పినట్లు, రూ.3 కోట్లు శాంక్షను అయిందని పత్రికలలో వచ్చింది. కాబట్టి ఎప్పుడు దీనిని ప్రారంభిస్తారు? మంత్రి గారు చెప్పాలని కోరుతున్నాను.

ఉ. 8 .40

శ్రీ డి నాగేందర్(ఆసిఫ్‌నగర్) : మేడమ్ స్పీకర్, తమరిద్వారా గౌరవ మంత్రిగారిని అడిగేది, ప్రస్తుతం ఫం క్షన్ చేస్తున్న ఏరియా హాస్పిటల్స్ అన్నింటితో డాక్టర్లు ఉన్నారా ? మా నియోజకవర్గంలో అర్బన్ హెల్త్ సెంటర్ కట్టి సంవత్సరంన్నర అయినా ఇంతవరకు ప్రారంభోత్సవానికి నోచుకోలేదు . మంత్రిగారు గతంలో వాగ్దానం చేసిన విధంగా ఉస్మానియా, గాంధీ హాస్పిటల్స్‌లో సి టి స్కానింగ్ పెడతామని అన్నారు . పెట్టారా ? లేకపోతే ఎప్పుడు పెడతారు ? చెప్పాలని కోరుతున్నాను .

శ్రీ గద్దె బాబూ రావు (చీపురుపల్లి): అధ్యక్షా, తమద్వారా మంత్రిగారిని అడిగేది, ఏరియా హాస్పిటల్స్‌కు సంబంధించి ముఖ్యంగా విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లో ఈ మధ్య ఎక్స్‌రే ప్లాంట్లు ఇవ్వడం జరిగింది . రు 20 లక్షల విలువ కల 2 ప్లాంట్లు 6 మాసాల నుండి 9 మాసాల వరకు అక్కడే ఉంది . నా నియోజకవర్గంలోని పొందూరు, చీపురుపల్లిలో ఇచ్చారు . ఈ విధంగా చాలాచోట్ల ఇచ్చారు . ఆ విధంగా ఇచ్చినవి 9 మాసాల తరువాత తీసుకుని వెళ్లారు . వీటిని రెండింటిని మరల అక్కడ వెంటనే ఏర్పాటుచేస్తారా అని తమద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను .

డా ఎన్ జనార్ధన రెడ్డి : అధ్యక్షా, వనపర్తిలో తొందరలోనే హాస్పిటల్ ప్రారంభిస్తాము . సిబ్బందిని వెంటనే డెప్యూటేషన్, లేక కంట్రాక్టు పద్ధతిపై రెగ్యులర్ అపాయింట్‌మెంట్ చేయడం జరుగుతుందని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను . జీవన్‌రెడ్డిగారు మాట్లాడుతూ వైద్య సిబ్బంది, పారా మెడికల్ కొరత ప్రస్తావించారు . సిబ్బంది కొరత ఉన్న విషయం వాస్తవం . త్వరగా రిక్రూట్‌మెంట్ చేసి అని పి హెచ్ సి లలో , ఏరియా హాస్పిటల్స్‌లో, కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్‌లో , టీచింగ్ హాస్పిటల్స్‌లో వెంటనే బర్తీ చేయడానికి చర్యలు తీసుకుంటాము . బ్లడ్ బ్యాంకులు అన్ని ఏరియా హాస్పిటల్స్‌లో ఏర్పాటుచేయాలనీ ఆలోచన ప్రభుత్వానికి ఉంది . కొత్త నిబంధనల ప్రకారం డిస్ట్రిక్ట్ హెడ్ క్వార్టర్ హాస్పిటల్ నుండి తెచ్చి మనం బ్లడ్ స్టోర్ చేసుకోవచ్చు . దీనిని వెంటనే చేపట్టడం జరుగుతుంది . ఆర్థోకు సంబంధించి స్పెషలిస్టుల శాంక్షన్ ప్రస్తుతం లేదు . ఆర్థోపెడిక్ టేబుల్స్ కావాలని అన్నారు . ఇది మంచి సూచనే . దీనిని పరిశీలించడం జరుగుతుంది . అవసరం ఉన్నచోట హైవేస్ పైన ఇవి పెడతాము . యాక్సిడెంట్స్ ఏరియా గుర్తించి ఆపరేషన్ టేబుల్స్ అరేంజ్ చేస్తాము . ఎవరు మెయిన్‌టెయిన్ చేస్తున్నారని చెంగారెడ్డిగారు అడిగారు . డైరెక్టర్ ఎ పి వి వి పి , నిర్దిష్టంగా డైరెక్టర్, కమీషనర్, టీ చింగ్ హాస్పిటల్స్, డిఎంఇ హాస్పిటల్స్ ఉన్నాయి . వీటి మెయిన్‌టెనెన్స్‌కు పూర్తిగా నిధులు కేటాయించడం జరుగుతుందని మనవిచేస్తున్నాను . నర్సింహయ్యగారు అడిగినట్లుగా డాక్టర్లను కంట్రాక్టులో గానీ, డెప్యుటేషన్‌పై గాని తీసుకుని నకిరేకల్‌లో డాక్టర్లను, ఇతర సిబ్బందిని పంపడం జరుగుతుంది . రత్నాకర రావుగారు కోరిన బ్లడ్ బ్యాం కుల విషయం ఇంతకుముందే చెప్పాను . పిహెచ్‌సి ల విషయం పరిశీలించడం జరుగుతుంది . డా శివరాం గారు చెప్పారు వచ్చిన డాక్టర్లు వెంటనే వెళ్లిపోతున్నారని . పిహెచ్‌సి లను పెంచాము . స్పెషలిస్ట్స్ అయితే ఎక్కువ కేర్ ఉంటుందని వీరిని రిక్రూట్ చేసి ఉన్న వేకెన్సీలను ఫిలప్ చేయడానికి చర్యలు తీసుకుంటాము . డా తిప్పేస్వామిగారు పలమనేరులో పాత హాస్పిటల్ బిల్డింగు ఉందని చెప్పారు . ఈ హాస్పిటల్ నిర్మాణానికి శాంక్షన్ ఇవ్వడం జరిగింది . నిధులు సమకూర్చుకుని వెంటనే పని ప్రారంభిస్తామని తెలియజేస్తున్నాను . నాగేందర్ గారు అర్బన్ హెల్త్ సెంటర్ ప్రారంభించలేదని చెప్పారు . వీటిని ప్రారంభించడానికి మాకు అభ్యంతరం లేదు . నాగేందర్ గారిని తీసుకుని వెళ్లి, వారి సమక్షంలో హాస్పిటల్ ప్రారంభించడం జరుగుతుంది . సి . టి స్కాన్ ఉస్మానియా జనరల్ హాస్పిటల్‌లో ప్రారంభించడం జరిగింది . గాంధీలో చక్కటి కొత్త హాస్పిటల్ నిర్మించుకుంటున్నాము . అందులో ఎం ఆర్ ఐ, సి టి స్కాన్ అన్ని వసతులు ఏర్పాటుచేసుకునే ఆలోచన ప్రభుత్వానికి ఉంది . గద్దె బాబూరావుగారు చెప్పినదానికి పొందూరు చీపురుపల్లిలలో ఎక్స్‌రే ప్లాంట్ల సమాచారం తెలుసుకుని వెంటనే డైరెక్షన్స్ ఇచ్చి ఎక్స్‌రే ప్లాంట్లు ఏర్పాటుచేయడం జరుగుతుంది .

డా జి చిన్నారెడ్డి ః అధ్యక్షా, వనపర్తి హాస్పిటల్ ఎప్పుడు ప్రారంభిస్తారు చెప్పాలి . ఇప్పుడు కాకపోతే ఒక నెల, కాకపోతే సంవత్సరం నాటికయినా ఏర్పాటుచేస్తారా ?

డా ఎన్ జనార్ధన రెడ్డి ః అసెంబ్లీ సమావేశాలు అయిన తరువాత త్వరలోనే ఏర్పాటుచేస్తాము .

డా జి చెన్నా రెడ్డి ః డేట్ కాకపోతే నెల, నెల కాకపోతే సంవత్సరం అయినా చెప్పండి . ఎప్పుడు ప్రారంభోత్సవం చేస్తున్నారు ?

డా ఎన్ జనార్ధన రెడి ః ఏప్రిల్ 9వ తేది తరువాత ఖచ్చితంగా దీనిని మేము ప్రారంభిస్తాము .

శ్రీ ఆర్ చెంగారెడ్డి ః అధ్యక్షా, నేను డైరెక్ట్‌గా ప్రశ్న వేశాను . అప్ గ్రేడ్ చేసిన హాస్పిటల్స్ ప్రారంభోత్సవా నికి నోచుకోకుండా రాష్ట్రంలో ఎన్ని ఉన్నాయి ? ఇవి వైద్య విధాన పరిషత్‌కు చెందుతాయని అంటున్నారు . ఎ పి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ వారి కంట్రోల్‌లో ఎన్ని ఉన్నాయి ?

డా ఎన్ జనార్ధన రెడ్డి ః అధ్యక్షా, క్వశ్చన్ వచ్చింది వనపర్తి హాస్పిటల్ గురించి . మొత్తం అడిగారు . గౌరవసభ్యులందరకీ సమాధానం చెబుతున్నాను . మళ్లీ అడుగుతున్నారు అధ్యక్షా .

## 24 గంటలూ విద్యుచ్ఛక్తి సరఫరాకు సమగ్ర ప్రణాళిక

ప్రశ్న నెం 158(4157)

సర్వశ్రీ వి వేణుగోపాల్ రెడ్డి (కావలి), యస్ స్వామిదాస్(తిరువూరు), శ్రీమతి బి. శోభా నాగిరెడ్డి (ఆళ్లగడ్డ)– గౌరవనీయులైన ఇంధన శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ?

అ.2002 ఆగష్టు నాటికి వీలైనన్ని గ్రామాలకు 24 గంటలు విద్యుత్ సరఫరాను కల్పించడానికి ప్రభుత్వం సమగ్ర ప్రణాళికను చేపట్టిన విషయం వాస్తువమేనా ?
ఆ. 1,104 మండల ప్ర ధాన కార్య స్థానాలకు గాను 741 మండల ప్రధాన కార్యస్థానాలకు 24 గంటలు సరఫరా చేసేందుకు ఇప్పటికే ఏర్పాట్లు చేసిన విషయం కూడా వాస్తవమేనా ?
ఇ. అయితే, రాష్ట్రంలో మిగిలిన మండలాల్లో 24 గంటలు సరఫరా చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందా ?

**ఇంధనం, శాఖ మంత్రి ( శ్రీ కె సుబ్బారాయుడు )**

అ. అవునండీ .
ఆ. అవునండీ
ఇ. అవునండీ .

శ్రీ వి. వేణుగోపాల రెడ్డి ః అధ్యక్షా, మంత్రిగారు తమ సమాధానంలో ఎ బి లకు రెంటికి అవును అన్నారు . చాలా సంతోషం . అయితే, ఈరోజు కూడా చాలా మండలాల్లో 24 గంటలు పవర్‌సప్లయి కావడంలేదు . కావలి నియోజకవర్గంలోని కలిగిరి, జవదంకి, కొండాపురం మండల హెడ్‌క్వార్టర్సులో 9 గంటలు మాత్రమే ఇస్తున్నారు . మిగిలిన 9 మండలాల్లో సింగిల్ ఫేజులో 6 గంటలు పవర్ లేకుండా ఉంది . ఎప్పటిలోగా ఇస్తారు ? ఇస్తున్న మండలాల్లో పవర్ క్వాలిటీ, అంటే లో వోల్టేజి లేకుండా యావరేజ్ పవర్ ఎప్పుడు ఇంప్రూవ్ చేస్తారు ? ఎడిషనల్‌గా ట్రాన్స్‌ఫార్మర్స్ ఇస్తారా ? అగ్రికల్చర్ కనెక్షన్లు ఇప్పుడు కూడా ఇల్లీగల్‌గా చేస్తున్నారు . వీటిని రెగ్యులరైజ్ చేసే ఆలోచన మంత్రిగారికి ఉందా ? ఆర్ ఇ సి క్రింద అనేక దళితవాడలకు, వీకర్ సెక్షన్స్ కాలనీలకు ఎలక్ట్రిఫికేషన్ జరగలేదు . 2001-2002 కు చేస్తామని అన్నారు . ఎప్పటిలోగా చేస్తారు? మంత్రిగారు సమాధానం చెప్పాలని కోరుతున్నాను .

శ్రీ కె సుబ్బారాయుడు ః అధ్యక్షా, మొత్తం 1125 మండలాల్లో 50 మండలాలు రూరల్, 90 అర్బన్ పోగా, 1066 మండలాలు ఉన్న విషయం తెలియజేస్తున్నాను . ఇందులో 798 మండలాల్లో 24 గంటలు పవర్ సప్లయి అమలుచేస్తున్నామనీ, మిగిలిన 268 కి గాను ఆగస్టు నాటికి 24 గంటలు పవర్ సప్లయి ఏర్పాటుచేయడానికి ప్రభుత్వం అన్ని విధాలైన చర్యలు తీసుకోవడం జరుగుతున్నది . 24 గంటలు పవర్ సప్లయి అన్ని గ్రామాలకు ఇవ్వాలనే ఉద్దేశ్యంతో రు 558 కోట్లు మంజూరు చేయడం జరిగింది . ఇప్పటివరకు కొన్ని పనులు జరిగాయి . ఆగస్టు నెల నాటికి పూర్తిచేసి రాష్ట్రమంతా 24 గంటలు పవర్‌సప్లయి చేయడానికి చర్యలు తీసుకుంటున్నాము . ఇంకా కొన్ని ప్రాంతాలలో లో వోల్టేజికి సంబంధించిన సమస్యలు ఉన్నాయి . ఈ సమస్యను అధిగమించడానికి ప్రత్యేకంగా 15 వేల త్రీ ఫేజు ట్రాన్స్‌ఫార్మర్స్ , 28,500 సింగిల్ ఫేజు ట్రాన్స్‌ఫార్మర్స్ ఏర్పాటుచేసిన విషయాన్ని మీద్వారా గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను .
ఉ. 8.50

శ్రీ ఎన్.స్వామిదాసు ః మంత్రిగారి సమాధానం మంచిగా వుంది. అయితే వీకర్ సెక్షన్స్‌కు సంబంధించి, ఎస్.సి. ఫార్మర్స్‌కు 3 పోల్స్ వరకు కరెంట్ ఇస్తున్నారు. రు.843.00 కోట్లు ఖర్చు చేస్తామని అంటున్నారు. నా నియోజక వర్గంలోని గంపల గూడెం, చాట్రాయ్, విస్సన్నపేట మండలాలలో 3 పోల్స్ వరకు కరెంట్ ఇస్తూండడంవల్ల చాలా మంది రైతులు వినియోగించుకోలేకపోతున్నారు. జిల్లాలలో టార్గెట్స్ మిగిలిపోతున్నాయి. మా తిరువూరు నియోజక వర్గానికి సంబంధించి మంత్రిగారు సబ్‌స్టేషన్ సెక్షన్ ఆఫీసు ఓపెనింగ్ సందర్భంగా వచ్చినపుడు చెప్పడం జరిగింది. సెక్షన్ ఆఫీస్ లేకపోతే 24 గంటలు నిరాటంకంగా విద్యుత్ సరఫరా చేయడం ఇబ్బందికరంగా వుంటుంది. గంపలగూడెం, చాట్రాయ్ మండలాలలో సెక్షన్ ఆఫీస్ ఓపెన్ చేయవలసిందిగా కోరుతున్నాను. రెవిన్యూ కలెక్షన్ ఆఫీస్ కూడా మా నియోజక వర్గంలో లేక నూజివీడు డివిజన్ ఆఫీసుకు వెళ్లడం జరుగుతోంది. మంత్రిగారే స్వయంగా వచ్చి చూసారు కనుక, ఆ విషయాన్ని పరిశీలించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీమతి హైమవతీ దేవి, శోభ(ఎస్.కోట)ః అధ్యక్షా, రాష్ట్రంలో ఇంతవరకూ కరెంట్ లేని గిరిజన గ్రామాలు ఎన్ని వున్నాయి? అదే విధంగా గిరిజన గ్రామాలలో ఆగస్టు నుంచి 24 గంటలూ నిరాటంకంగా విద్యుత్ సరఫరా అన్ని గ్రామాలకూ ఇస్తామని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఆగస్టు నాటికి అన్ని గ్రామాలలో కరెంట్ ఇవ్వడానికి ప్రణాళిక తయారు చేసుకున్నారా? అదే విధంగా కొన్ని గ్రామాలలో డిస్టెన్స్ ఎక్కువగా వుండడంవల్ల ప్రభుత్వం ఒక గ్రామానికి శాంక్షన్ చేసినప్పటికీ కూడా రు.1 లక్ష 2 లక్షలు మాత్రమే నిధులను ఇస్తోంది. నా నియోజక వర్గంలో వున్న అనంతగిరి మండలం, కోనాపూర్ పంచాయతీ హెడ్ క్వార్టర్స్‌కు కరెంట్ ఇవ్వడం జరగలేదు. అక్కడ శాంక్షన్ అయినా కాని, రు.5.00 లక్షలు ఎస్టిమేషన్ వుంది కనుక ఇవ్వడం కుదరదని చెబుతున్నారు. అటువంటి గ్రామాలకు ప్రత్యేకంగా ఎక్కువ నిధులను ఇస్తారా? అదే విధంగా బి.సి. కాలనీలు కూడా కరెంట్ లేనివి చాలా వున్నాయి. అటువంటి గ్రామాలకు ప్రత్యేకమైన ప్రణాళిక తయారు చేస్తున్నారా? అలాగే గ్రామ స్థాయిలో లైన్‌మెన్ కొరత కూడా ఎక్కువగా వుంది.

(మైక్ కనక్షన్ తొలగించబడింది)

డా. ఎం.వి. మైసూరా రెడ్డి (కమలాపురం): స్పీకర్ మేడమ్, మంత్రిగారు అత్యధిక గ్రామాలకు ఆగస్ట్ నుంచీ 24 గంటలు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేస్తామని సభకు తెలిపినందుకు సంతోషం. ఈ విద్యుత్ కేవలం గృహ సముదాయాలకేనా లేకపోతే వ్యవసాయానికి కూడా 24 గంటలూ ఇస్తారా? వ్యవసాయానికి ఇవ్వకపోతే కనీసం 9 గంటల పాటైనా నిరంతరాయంగా వ్యవసాయానికి కూడా విద్యుత్ సరఫరా చేస్తారా?

శ్రీమతి ఎన్.రాజ్యలక్ష్మి (వెంకటగిరి): అధ్యక్షా, 24 గంటలు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేసేందుకు ఒక సమగ్ర ప్రణాళికను తయారు చేసినట్లుగా మంత్రిగారు చెప్పడం జరిగింది. ఆ ప్లాన్ వివరాలు ఏమిటి, దానికి ఎంత ఖర్చవుతుంది? ఈ నిధులను ఎవరు సమీకరిస్తున్నారు? ఇప్పటికే రైతులు గ్రామాలలో విద్యుత్ లేక సతమతమవుతూ వుంటే, ఏ విధంగా ఆగస్ట్ నుంచీ 24 గంటలు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా అవుతుందో చెప్పాలని కోరుతున్నాను. అదే విధంగా ప్రభుత్వం చెప్పినట్లు ఆగస్ట్ నుంచీ 24 గంటలు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా వ్యవసాయానికి కూడా వర్తిస్తుందా, ఇది ఎంతవరకూ వాస్తవం అనేది తెలియజేయాలని కూడా మంత్రిగారిని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ సున్నం రాజయ్య : అధ్యక్షా, మంత్రిగారు మండలాలలో ఆగస్ట్ నుంచీ 24 గంటలు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయడం జరుగుతుందని అన్నారు. రాష్ట్రంలో ఎన్ని జిల్లాలలో ఆ విధంగా చేస్తారు? ఎందుకంటే మండల్ హెడ్ క్వార్టర్స్‌లో పట్టుమని 6 గంటలు కూడా కరెంట్ సప్లయ్ వుండడం లేదు. నా భద్రాచలం నియోజక వర్గంలోని 8 మండలాలలో

(మైక్ కనక్షన్ తొలగించబడింది)

శ్రీ అయ్యాజీ వేమ, మానేపల్లి(నగరం) : అధ్యక్షా, మంత్రిగారు మండలాలలో ఆగస్ట్ నుంచీ 24 గంటలు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేస్తామని అన్నారు. వ్యాపారం అధికంగా వుండి, మండల కేంద్రాలు కాని చోట్ల కూడా 24 గంటల పాటు విద్యుత్ సరఫరా చేసే ఆలోచన ప్రభుత్వానికి వుందా?

(మైక్ కనక్షన్ తొలగించబడింది)

శ్రీ కె.అచ్చంనాయుడు (హరిశ్చంద్రాపురం): అధ్యక్షా, ఇప్పుడు రాష్ట్రంలో ఎన్ని మెగావాట్ల విద్యుదుత్పత్తి చేస్తున్నారు? రేపు ఆగస్ట్ నుంచీ అన్ని మండలాలలో 24 గంటలు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలనుకుంటున్నారు. ఇప్పుడు అసలు ఎన్ని మెగావాట్ల విద్యుదుత్పత్తి అవుతోంది? రేపు అన్ని గ్రామాలకూ విద్యుత్‌ను ఇవ్వాలంటే ఎన్ని మెగావాట్లు మనకు అవసరం అవుతుంది? విద్యుత్ ఉత్పత్తి స్థాయిని ఎక్కడెక్కడ పెంచడానికి ఆలోచన చేస్తున్నారనేది చెప్పాలి. ఈ రోజు 220 కె.వి. సబ్ స్టేషన్లు ......

(మైక్ కనక్షన్ తొలగించబడింది)

శ్రీ ఆర్. వెంకట రెడ్డి (సుజాతానగర్): అధ్యక్షా, నా సుజాతనగర్ నియోజక వర్గంలో 24 గంటలు కరెంట్ లేదు. వేల్పూరు, జూలూరుపాడు మండలాలలోనూ, అదే విధంగా ట్రైబల్ గ్రామమైన పీతపూడి గ్రామ పంచాయతీలో నేటివరకూ లేదు. మీ ద్వారా మంత్రిగారికి తెలియజేస్తున్నాను, మీరు ఆగస్ట్ నుంచీ 24 గంటలు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేస్తామని

అంటున్నారు కాని, కాన్స్టిట్యుయెన్సీ హెడ్ క్వార్టర్స్‌లో కూడా కరెంట్ లేదు. అదే విధంగా 4 ఏజెన్సీ గ్రామాలలో కరెంట్ లేదు. మంత్రిగారు దయచేసి నోట్ చేసుకుని, అక్కడ ఎప్పటిలోగా కంప్లీట్ చేస్తారో చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ ఇ.దయాకర రావు(వర్ధన్నపేట) ః మేడమ్ స్పీకర్, అన్ని గ్రామాలకూ ఆగస్ట్ నుంచీ 24 గంటలు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయగలుగుతారా? మొదట మండల హెడ్‌క్వార్టర్స్‌కు ఇస్తారా? నేను మంత్రిగారిని అడిగేది, ఆగస్ట్ నుంచీ 24 గంటలు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేస్తామని మంత్రిగారు అన్నారు, చాలా సంతోషం. అలాగే, త్రాగునీటికి కూడా దానిని వర్తింపజేయడానికి అవకాశం వుంటుందా?

అదే విధంగా మా వర్ధన్నపేట నియోజక వర్గంలో అన్ని మండలాలకూ ఈ విధంగా చేయడానికి ఫీజిబిలిటీ లేదని అంటున్నారు. ముఖ్యంగా సాంగ్యం మండలానికి చాలా అవసరముంది. సాంగ్యం మండలానికి ఎప్పటిలోగా ఇస్తారు?

శ్రీ వనమా వెంకటేశ్వర రావు (కొత్తగూడెం)ః అధ్యక్షా, మంత్రిగారు ఆగస్ట్ నుంచీ 24 గంటలు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేస్తామని అన్నారు. కొత్తగూడెం నియోజక వర్గంలో థర్మల్ పవర్ స్టేషన్ వుంది. అటువంటి మా ప్రాంతంలోనే కనీసం 8 గంటలు కూడా కరెంట్ ఇచ్చే పరిస్థితి లేదు. కొత్తగూడెం టౌన్‌లోనూ, గిరిజన గ్రామాలలోనూ అసలు కరెంట్ ఎప్పుడు వస్తుందో తెలియని పరిస్థితి. అందుచేత నేను కోరేదేమిటంటే, సత్యదూరమైన మాటలు చెప్పకుండా ప్రాక్టికల్‌గా చెప్పాలని కోరుతున్నాను. మా ప్రాంతంలో ఒక థర్మల్ పవర్ స్టేషన్ వున్నా కూడా అనేక బాధలు పడుతున్నాము. అందుచేత నేను కోరేది, 24 గంటలు కాకపోయినా, కనీసం 20 గంటల పాటు కరెంట్ ఇచ్చినా కూడా సంతోషమే. దీనికి సమాధానం చెప్పాల్సిందిగా కోరుతున్నాను.

SMT.R.SOBHA (Madanapally): Madam Speaker, I am happy to know that 24 hours of power supply will be provided in the State from the month of August. Madanapalle Sub-division, Chittoor District, is suffering from low voltage problem since many years. The problem has been brought to the notice of the Hon'ble Minister for Energy many times. But so far, the problem has not been rectified. I therefore request the Hon'ble Minister for Energy to arrange to rectify the low voltage problem and ensure 24 hours power supply from the month of August.

శ్రీ ఎం.ధర్మారావు (హన్మకొండ)ః అధ్యక్షా, రాష్ట్ర ప్రభుత్వం అన్ని మండల హెడ్ క్వార్టర్స్‌కూ, గ్రామాలకూ ఆగస్ట్ నుంచీ 24 గంటలు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేస్తామని చెప్పడం హర్షించదగ్గ విషయమే. అయితే గ్రామాలకు కొన్ని మంచినీటి పథకాలు వున్నాయి. ఆ పథకాలు గ్రామాల పరిధిలో కాకుండా, గ్రామాల నుంచి 2 నుంచి 3 కి.మీ. దూరంలో వున్న ఇతరత్రా చెరువులూ, కుంటల నుంచి నీటిని సరఫరా చేసే పథకం. గ్రామాలకు నీటి సరఫరా చేసే విషయంలో నిరంతరాయంగా పవర్ ఇవ్వడానికి ప్రభుత్వం ఏమైనా నిర్దిష్టమైన ఆలోచన చేస్తుందా?

ఉ.9.00

శ్రీ కె.సుబ్బరాయుడు :- అధ్యక్షా, హైమవతి గారు మాట్లాడుతూ, రాష్ట్రంలోని అన్ని గ్రామాలకు విద్యుదీకరణ ఎప్పటిలోపు పూర్తౌతుందని, అలాగే గిరిజన గ్రామాలకు విద్యుత్ సరఫరా కావడం లేదని చెప్పారు. ఆంధ్ర రాష్ట్రములో ఉన్న అన్ని గ్రామాలను ఎలక్ట్రిఫికేషన్ చేయడం జరిగింది. రాష్ట్రం మొత్తం మీద, వివిధ ప్రాంతాల్లో 15వేల ఎస్.సి. కాలనీలు, గిరిజన తండాలు ఎలక్ట్రిఫికేషన్ కావాల్సి ఉంది. దీనికి మూడు సంవత్సరాల ప్రణాళికను రూపొందించుకొని రమారమి రూ.500కోట్లతో ఈ ఆర్థిక సంవత్సరంలో 501 హ్యాబిటేషన్స్‌ని ఎలక్ట్రిఫై చేయడానికి నిర్ణయం తీసుకోవడం జరిగింది. వచ్చే మూడు సంవత్సరాలలో, అన్ని ప్రాంతాలను పూర్తిగా, వంద శాతం ఎలక్ట్రిఫికేషన్ చేయడానికి ఖచ్చితమైన చర్యలు తీసుకొంటామని తెలియజేస్తున్నాను.

స్వామిదాస్‌గారు మాట్లాడుతూ, సెక్షన్ ఆఫీసు గురించి ఆ రోజు ఏవైతే చెప్పారో దానిని యింప్లిమెంట్ చేస్తారా అని అడిగారు. దాని గురించి ఆ రోజే చెప్పాము. దానిని యింప్లిమెంట్ చేస్తాము. రెవెన్యూ కలక్షన్ సెంటర్‌ని కూడా అక్కడ ఏర్పాటు చేస్తామని తెలియజేస్తున్నాను.

డా.ఎమ్.వి. మైసూరారెడ్డి గారు మాట్లాడుతూ, గ్రామాలకు 24 గంటలు, వ్యవసాయానికి 9 గంటల చొప్పున విద్యుత్ సరఫరానైనా ఖచ్చితంగా అమలు చేస్తారా, లేదా అని అడిగారు. గ్రామాలకు 24 గంటలు విద్యుత్ సరఫరా చేయడానికి అన్ని చర్యలు తీసుకొంటున్నాము. వ్యవసాయానికి 9 గంటలు నిరంతరాయంగా ఇవ్వడానికి ఖచ్చితమైన చర్యలు తీసుకొంటున్నామని తెలియజేస్తున్నాను.

రాజ్యలక్ష్మి గారు మాట్లాడుతూ, ఏ విధంగా నిధులు ఏర్పాటు చేస్తారని అడిగారు. ఆర్.ఇ.సి. నుండి ఈ నిధులు మంజూరు చేయడం జరిగింది. ఆ విధంగా నిధుల కొరత కూడా లేదని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

రాజయ్యగారు మాట్లాడుతూ, వారి ప్రాంతములో కరెంటు లేదని చెప్పారు. రూరల్ ఏరియాల్లో ఆరు గంటలకు కట్టేసే విషయం మీకు తెలుసు. ఆగస్టు15వ తేదీ నుండి 24 గంటల సేపు పవర్ సప్లయి చేస్తామని తెలియజేస్తున్నాను. దీనికి గాను చర్యలు తీసుకొంటున్నామని తెలియజేస్తున్నాను.

అచ్చెన్నాయుడు గారు మాట్లాడుతూ, పవర్ సప్లయి సరిపోతుందా లేదా అని అడిగారు. ఆరు గంటలు ఎక్కువగా విద్యుత్ ఇవ్వడానికి ఎంత పవర్ అదనంగా అవసరమౌతుందిని కూడా అడగడం జరిగింది. ఈనాడు ఉన్న డిమాండ్ కంటే పర్ డే ఆరు మిలియన్ యూనిట్స్ అదనంగా ఖర్చు అవుతుందని తెలియజేస్తున్నాను. సంవత్సరానికి 1500 నుండి 1600 మిలియన్ యూనిట్లు అదనంగా ఖర్చు అవుతోందని తెలియజేస్తున్నాను. ఆ విధంగా ఈనాడు మనకు పవర్ అందుబాటులో ఉందని తెలియజేస్తున్నాను.

వెంకటరెడ్డి గారు మాట్లాడుతూ, వారి నియోజకవర్గంలోని హెడ్‌క్వార్టర్‌లోనే 24 గంటలసేపు పవర్ ఇవ్వడం లేదని చెప్పారు. మీ నియోజక హెడ్ క్వార్టర్‌లోనే కాదు, రాష్ట్రంలో ఉన్న అన్ని మండల హెడ్ క్వార్టర్స్‌లోని అన్ని గ్రామాలకు ఆగస్టు నుండి 24 గంటలసేపు విద్యుత్‌ని ఇస్తామని తెలియజేస్తున్నాను. మీ నియోజకవర్గం, మండల హెడ్ క్వార్టర్‌కి ఇంకొంచెం ముందు ఇవ్వడానికి ప్రయత్నం చేస్తామని తెలియజేస్తున్నాను. ప్రభుత్వం, ఆగస్టు నుండి 24 గంటలసేపు విద్యుత్‌ని ఇస్తామని ఏదైతే హామీ ఇచ్చిందో దానిని నూటికి నూరుపాళ్లు ఖచ్చితంగా అనులు చేస్తుందని తెలియజేస్తున్నాను.

( అంతరాయం )

శ్రీ డి.నాగేందర్ :- అధ్యక్షా, మంత్రి గారు మొట్టమొదటసారిగా వేసిన ప్రశలన్నిటికి, ఎస్ సార్, ఎస్ సార్ అని చెప్పారు. 24 గంటలసేపు బయట ప్రపంచానికి పవర్ ఇస్తారో లేదో ఆ దేవుడెరుగు గానీ, అసెంబ్లీలోనైనా ఇస్తారా? లేదా? ఒక మాట చెప్పండి. లేకపోతే రాజనామా చేస్తారా?

( అంతరాయం )

MADAM SPEAKER: That is not proper. ఒక సీరియస్ ఇష్యూ పైన ఆ విధంగా మాట్లాడితే ఎట్లా ?

( అంతరాయం )

శ్రీ టి. జీవన్‌రెడ్డి :– అధ్యక్షా, నాగేందర్ గారు అన్న అసెంబ్లీ మాట ప్రక్కన పెట్టండి. ముఖ్యంగా నిన్నటి నుండి రాష్ట్రంలో పదవ తరగతి మరియు ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. విద్యార్థులు పరీక్షలకు ప్రిపేరౌతున్నారు. మీరు సాయంత్రం 5 గంటల నుండి ఉదయం 7 గంటల వరకు విద్యుత్ సరఫరాని పిల్లల పరీక్షలయ్యే వరకు ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ కె.సుబ్బారాయుడు:– గౌరవ జీవన్ రెడ్డి గారు చెప్పినట్లు, విద్యార్థుల పరీక్షలను దృష్టిలో పెట్టుకొని, సాయంత్రం 6 గంటల నుండి ఉదయం 6 గంటల వరకు విద్యుత్ సరఫరా విషయంలో ఖచ్చితమైన ఆదేశాలు ఇదివరకే ఇవ్వడం జరిగింది.

శ్రీ టి.జీవన్‌రెడ్డి :– ఉదయం 7 గంటల వరకు.

శ్రీ కె.సుబ్బారాయుడు:– ఓ.కే. ఉదయం 7 గంటల వరకు ఇస్తాము. ప్రభుత్వం ఖచ్చితమైన ఆదేలు జారీ చేసింది. ఎక్కడైనా ఏదైన ఒక ప్రాంతములో లోకల్ ఇంటరప్షన్స్ వల్ల పవర్ పోయే సరిస్థితి ఉంటే ఏమీ చేయలేము. కానీ మా సప్లయిలో ఇటువంటి ఇబ్బంది ఉండదని తెలియజేస్తున్నాను. నాగేందరు గారు తెలుసుకోవాల్సినదేమంటే, అసెంబ్లీలో పవర్ సప్లయి సరిగానే ఉంది. ఇన్‌సైడ్ టెక్నికల్ ఫాల్ట్స్ ఉంటే తప్పవు. ఈ విషయాలు కూడా నాగేందర్ గారు తెలుసుకోకపోతే మేము ఏమీ చేయలేము. ఆగస్టు 15 నుండి భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా అన్ని గ్రామాలకు 24 గంటల సేపు పవర్ సప్లయి చేస్తామన్న విషయాన్ని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

Madam Speaker: Question No.159(3841) is postponed at the request of the Member.

## మునిసిపాలిటీలకు వినోదపు పన్ను బకాయిలు

ప్రశ్న నెం. 160 (4117 )

శ్రీ యూనిస్ సుల్తాన్ – గౌరవనీయులైన వాణిజ్య పన్నుల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ. మున్సిపాల్టీలకు వినోదపు పన్ను బకాయిని ఇంతవరకు ఇవ్వని విషయం వాస్తవమేనా.
ఆ. అయితే, ఆ మున్సిపాల్టీలకు ఏ రూపంలో భర్తీ చేస్తారు ?

**వాణిజ్య పన్నుల శాఖ మంత్రి ( శ్రీ కె. విజయరామారావు )**

అ. లేదండి.
ఆ. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

SRI YOUNIS SULTAN: Madam Speaker, entertainment tax for the third and fourth quarter have not been released. Most of the Municipalities are starving of funds due to non-release of funds in time. Professional taxes being collected by Commercial Taxes Department are being adjusted with A.P.TRANSCO. Let the Hon'ble Minister assure this House that money would be transferred directly to the Municipalities. Most of the departments in APTRANSCO and other Government Departments owe lot of money to the Municipalities. So this method of adjusting the professional tax directly is not viable

and also I would like to know as to whether there is any proposal with the Government to stop this entertainment tax to municipalities.

శ్రీ కె.విజయరామారావు :- అధ్యక్షా, ప్రతి క్వార్టర్‌కి, ఏ మునిసిపాల్టీకి రావాల్సిన భాగం ఆ మునిసిపాల్టీకి, ఆ క్వార్టర్ కాగానే, డైరెక్టుగా, కమర్షియల్ ట్యాక్స్ ఆఫీసరు ఆ మునిసిపాలిటీకి ట్రాన్స్‌ఫర్ చేస్తున్నారు.

( కొంత మంది సభ్యులు నో నో అంటూ అభ్యంతరం తెలుపసాగారు )

కావాలంటే యాక్టు ప్రకారంగా ఫిగర్స్ నేను ఇస్తాను. మీరు కాదంటే ఎట్లా? యాక్టు ప్రకారంగా 90 శాతం మునిసిపాలిటీలకు గానీ, స్థానిక పంచాయితీలకు వెళుతుంది. క్వార్టర్ అవగానే నెక్స్ట్ క్వార్టర్ లోపే ఆ అమౌంటు, ఆ మునిసిపాల్టీకి వెళుతోంది. కమర్షియల్ ట్యాక్స్ అధికారికే ఆ అధికారం ఉంది. కమర్షియల్ ట్యాక్స్ అధికారి ఆ మునిసిపాలిటీలకు ట్రాన్స్‌ఫర్ చేస్తున్నారు. కావాలంటే ఫిగర్స్ ఇస్తాను. but, specifically with reference to Hon'ble Member Younis Sultan's question. I can tell you as to how much money is given to Khammam Municipality.

SRI YOUNIS SULTAN: Amount under third quarter has not been released. Professional taxes are being adjusted directly.
ఉ.9.10

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి (నెల్లూరు):- అధ్యక్షా, మునిసిపాలిటీలలో పన్నులు వసూలు చేసే విషయంలో పలు సమస్యలు వున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే రాయితీల వల్ల పురపాలక సంఘాలకు ఆదాయానికి గండి పడుతున్నది. గతంలో సినిమా థియేటర్లలో అప్పుడు టికెట్టు ధర దాదాపు రూ. 10 ఉండేది. ఆ టైములో గ్రేడ్ వన్ మునిసిపాలిటీలకు రూ. 80 లక్షలు లేక రూ. 90 లక్షల వరకు పన్నుల రూపంలో ఈ కమర్షియల్ టాక్సెస్ వారు ' పే 'చేసే వారు. ఇప్పుడు టికెట్టు రూ. 25 లేక 30 వున్నప్పటికీ కూడా ఈ రోజు రూ. 50 లక్షలు మాత్రమే గ్రేడ్ వన్ మునిసిపాలటీలకు యిస్తున్నారు. ఈ రాయితీలను ఇచ్చేప్పుడు ప్రభుత్వం వారు యిచ్చే రాయితీలకు కాంపెన్‌సేషన్ యివ్వవలసిన అవసరం వుంది. నేను మీద్వారా గౌరవ మంత్రి గారిని కోరేదేమంటే, స్టేట్ ఫైనాన్షియల్ కమిషన్ రిపోర్ట్‌లో పేజ్ నెం .123, 124 లలో పేరా 13 , 8 , 1 కాంపెన్‌సేషన్ అండర్ ఎంటర్‌టైన్‌మెంట్ టాక్స్ అనే దానిని ఫస్ట్ స్టేట్ ఫైనాన్షియల్ కమిషన్‌లో కాంపెన్‌సేషన్ ఇచ్చారు. ఆ కాంపెన్‌సేషన్ ఇప్పుడు ఎందుకు యివ్వడం లేదు. అందువల్లనే ఈ రోజు పురపాలక సంఘాల వారి ఆదాయానికి గండి పడే అవకాశం వుంది. ఇప్పుడు మంత్రి గారు చెప్పేది మాత్రం యిస్తున్నాము, ప్రతి క్వార్టర్‌కీ సరిగ్గా యిస్తున్నాము అంటున్నారు. వారు చెప్పేది తప్పు, సత్యదూరమైన జవాబు. బహుశా ఇంత బాగా పే చేసే కమర్షియల్ టాక్స్ ఆఫీసు ఏ జిల్లాలోను ఈ రాష్ట్రంలో ఎక్కడా లేదన్న మాట వాస్తవం .

శ్రీ కె.విజయ రామారావు :- అధ్యక్షా, ప్రశ్న ఎంటర్‌టెయిన్‌మెంట్ టాక్స్‌లో మునిసిపాలిటీలకు రావలసినటువంటి భాగం అందుతున్నదా లేదా అన్నది . నేను దానికి జవాబు చెప్పాను. ప్రతి క్వార్టర్‌కీ యిస్తున్నారని చెప్పడం జరిగింది. గౌరవ సభ్యులు ఆనం వివేకానంద రెడ్డి గారు రాయితీలు ఇస్తున్నందువల్ల మునిసిపాలిటీలకు ఆదాయం తగ్గుతుంది అంటున్నారు. దానికి జవాబు చెబుతాను. ఇప్పుడు అమౌంట్స్ ఎంతైతే మునిసిపాలిటీలకు వస్తున్నాయో నేను చదివి చెబుతాను. మునిసిపాలిటీలకు 90 శాతం పోతున్నది. అదే విధంగా ఈ రాయితీలేవైతే ఉన్నాయో అవి మనందరికీ తెలిసినవే. సినిమాలకు ఇప్పుడు ఆదరణ తగ్గుతున్నది. ఇదివరకులా లేదు. రాయితీలు ఎంత యిచ్చినా ఆదాయం పెంచడానికి, ఇంకా ఎక్కువ ఆదాయం రావడంకోసం సమర్థవంతంగా పన్నులు కలెక్ట్ చేయడానికి రేషనలైజేషన్ చేయడంతో పాటు పన్ను శాతం తగ్గించాలా? ఏవిధంగా తగ్గించాలి అన్నది లేదు. ఎంత తగ్గించాలన్నది ఆ ప్రాతిపదిక పైన ఆధారపడి ఉంటుంది . అది 24

శాతం నుంచి 1 శాతం వరకు ఉంటుంది. ఫస్ట్ గ్రేడ్ మునిసిపాలిటీ, సెకండ్ గ్రేడ్ మునిసిపాలిటీ , మునిసిపల్ కార్పొరేషన్ నుంచి గ్రామం, టూరింగ్ టాకీస్, ఎసి థియేటర్, హై బడ్జెట్ ఫిల్మ్ లో బడ్జెట్ ఫిల్మ్ అన్న ఎన్నో ప్రాతిపదికలపై ఈ టాక్స్ నిర్ణయించడం జరుగుతుంది. ఈ విషయమై అసెంబ్లీలో చాలా సార్లు చర్చ కూడా జరిగింది. టాక్స్ గురించి ఎక్కువ, తక్కువ చేసినప్పుడు దానికి పూర్తిగా ఎందుకు ఎక్కువ చేశారు? ఎందుకు తగ్గించవలసివచ్చినదీ అన్న విషయలను చెప్పడానికి నేను సిద్ధంగా వున్నాను.

అయితే ఇప్పుడు గౌరవ సభ్యులు యూనిస్ సుల్తాన్ అడిగారు. ఖమ్మం మునిసిపాలిటీలో 31.12.2001 లాస్ట్ క్వార్టర్ వరకు కూడా వచ్చిన అమౌంట్ రూ. 51,86,000 లక్షలు చెల్లించబడింది. అది ఒక్క ఖమ్మం టౌనుకు మాత్రమే. (అంతారాయం ) నేను యిచ్చాము అంటున్నాను, మీరు రాలేదు అంటున్నారు. నా దగ్గర amount allocated to all Municipalities వుంది. ఏదైనా రాకపోతే ......

అమౌంట్ రూ. 51 లక్షల 86 వేలు ఖమ్మానికి 31.12.2001 వరకు డ్యూ వుంది . అది పంపించడం జరిగింది. ఒక వేళ వారు ఎవరికో బాకీ వుంటే , అంటే ఎలక్ట్రిసిటీ చార్జెస్ పే చేయవలసి వుంటే దానిని తగ్గించుకుని మిగిలిన దానిని వారికి యిచ్చి వుంటారు. అలా వాళ్లకు ఎడ్జస్ట్ చేయబడి మిగిలిన డబ్బు యిచ్చి వుంటే దానికి నేను బాధ్యుడినా? అలాటి వాటికి నేను ఏమి సమాధానం చెప్పగలను? ఆ వివరాలు తెలియకుండా నేను చెప్పలేను. మేము ప్రతి క్వార్టరుకు తర్వాతి క్వార్టర్ అయ్యేలోపుగా డబ్బు వారికి ట్రాన్స్‌ఫర్ చేయడం జరిగిందని చెబుతున్నాను.

ఈ సంవత్సరం యాక్చ్యువల్ మొత్తం మునిసిపాలిటీలకు , కార్పొరేషన్స్‌కి అన్నిటికీ కలిపి ఒక్కొక్క డివిజనులోను సుమారు రూ.2 కోట్లు లేక రూ. 3 కోట్లు ట్రాన్స్‌ఫర్ అవుతూ వుంది. ప్రతి మునిసిపాలిటీకి సంబంధించిన వివరాలు వున్నాయి. తమరు అనుమతించినట్లయితే నేను సభ్యులకు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి (మలక్‌పేట):- అధ్యక్షా, ఈ ఎంటర్‌టైన్‌మెంట్ టాక్స్ కొన్ని సార్లు వాళ్లు డిలే చేసి పంపిస్తున్నారు. అదే విధంగా ప్రొఫెషనల్ టాక్స్ ఏదైతే ఉందో డ్యూస్ ఉన్న ఎలక్ట్రిసిటీ చార్జ్ గానీ, ఇతర చార్జ్ డ్యూస్ గానీ ఉన్న మునిసిపాలిటీలకు కట్ చేయడం జరుగుతోందంటే ఒప్పుకో వచ్చు. కానీ డ్యూస్ లేని మునిసిపాలిటీస్‌కు కూడా ఇవ్వడం లేదు. ఎప్పుడు ఇప్పిస్తారు? ఇప్పటికే మునిసిపాలిటీలు నిధులు లేక సతమతమవుతున్నాయి. అలాంటపుడు మీరు వాటికి రావలసిన నిధులు ఇవ్వకుండా మీ వద్ద పెట్టుకుంటే ఎలా? మీరు ఇంట్రెస్ట్‌కు ఆశపడి చేస్తున్నారా? ఎందుకు ఇవ్వడం లేదు. మాకు రావలసినది ఇవ్వడం లేదు.

శ్రీ కె. విజయ రామారావు :- అధ్యక్షా, ఇది మునిసిపాలిటీలు, స్థానిక సంస్థల నిధులకు సంబంధించిన ప్రశ్న కాదు. ఇది కేవలం ఎంటర్‌టెయిన్‌మెంట్ టాక్సెస్‌కు సంబంధించి వేసిన ప్రశ్న మాత్రమే. ఇది ప్రొఫెషనల్ టాక్స్ కు సంబంధించింది కాదు. ప్రొఫెషనల్ టాక్స్‌కు సంబంధించి ఇంకో ప్రశ్న వేస్తే దానికి సమాధానం చెబుతాను.

ఇంద్రసేనా రెడ్డి గారు ప్రొఫెషనల్ టాక్స్ కలెక్ట్ చేస్తున్నారా అని అడిగారు. కలెక్ట్ చేస్తున్న మాట వాస్తవం . రూ. 87 కోట్ల 51 లక్షలు ఈ సంవత్సరం మునిసిపాలిటీలకు, స్థానిక సంస్థలకు ట్రాన్స్‌ఫర్ చేయడం జరిగింది. ఇది కరెక్ట్‌గా తర్వాతి క్వార్టర్ లోపే ఇవ్వడం జరుగుతోంది. ఈ విషయమై కమర్షియల్ టాక్స్ ఆఫీసరుకు అధికారం ఇచ్చాము. ఇది గవర్నమెంట్‌కు రావలసిన అవసరం లేదు.

డా. డి.శివరాం (కందుకూరు):- మేడమ్ స్పీకర్, ఈ ఎంటర్‌టైన్‌మెంట్ టాక్స్ కలెక్షన్ ఇప్పుడు కమర్షియల్ టాక్స్ ఆఫీసరు గారి ఆధ్వర్యంలో ఉన్నందువల్ల అక్కడ కలెక్షన్ చేయడంలో బకాయిలు ఇవ్వడం లేదు అన్న మాట ప్రక్కన పెడితే , అక్కడక్కడ సక్రమమైన కలెక్షన్ కూడా జరగడం లేదు. ఎందుకంటే ఆ థియేటర్స్ వారు కొన్ని ఛైర్స్ తీసి వేయడం, తర్వాత శ్లాబ్ రేట్ తగ్గించడం లేదా , కొత్త సినిమాలు వేస్తూ, పాతవి వేస్తున్నామని చెప్పడం జరుగుతున్నది. వారి మీద కమర్షియల్ టాక్స్ డిపార్ట్‌మెంట్ వారు సక్రమమైన అజమాయిషీ జరగడం లేదు. అందువల్ల మునిసిపాలిటీల ఆదాయంలో నష్టపోయే పరిస్థితి వుంది . మంత్రి గారు ఈ విషయమై సక్రమమైన విచారణ జరిపించి జవాబు ఇవ్వవలసిందిగా కోరుతున్నాను.

SRI ASADUDDDIN OWAISI: Madam Speaker, I would like to know from the Hon'ble Minister as to what is the amount collected as Entertainment Tax in Adilabad and Nizamabad Municipalities. What is the amount paid to Adilabad and Nizamabad Municipalities?

శ్రీ వనమా వేంకటేశ్వర రావు :- అధ్యక్షా, నా నియోజక వర్గంలో కొత్తగూడెం, పాల్వంచ రెండు మునిసిపాలిటీలు ఉన్నాయి. కొత్తగూడెం మునిసిపాలిటీకి రెండు సంవత్సరాల క్రితం ఎలక్షన్స్ జరిగాయి. అంతకు ముందు జరుగలేదు. మంత్రి గారు మునిసిపాలిటీలకు మొత్తం మేము పే చేశాము అంటున్నారు. ఈ మధ్య కమిషనర్‌తో మాట్లాడితే మాకు డిపార్ట్‌మెంట్ అమౌంట్ రావడంలేదు. మా ఆర్థిక పరిస్థితి బాగాలేదని చెప్పడం జరిగింది. మొత్తం పే చేశామని వారన్నారు. అది సత్యదూరమైనది. ఉదాహరణకి లోగడ టికెట్టు రూ. 10 వుంటే రూ. 90 లక్షలు వచ్చాయి. ఇప్పుడు టికెట్టు రూ. 30 ఉంటే వారికి రూ. 50 లక్షలు రావడం ఎక్కడైనా వుందా? అందువల్ల మంత్రిగారు దయచేసి మునిపాలిటీలకు వెంటనే డబ్బులు రిలీజ్ చేయాలి. లేకపోతే పరిస్థితి అగమ్యగోచరంగా వుంటుంది. మునిసిపాలిటీ అభివృద్ధి చెందే పరిస్థితి లేదు.

SRI YOUNIS SULTAN: Madam Speaker, The Commercial Taxes Department also collects Professional tax. I request the Hon'ble Minister not to adjust the amount directly with APTRANSCO. Let the amount be released because lot of dues are there pending with the Municipalities. Let the Government does not adjust the Professional tax with other Departments.
ఉ.9.20

శ్రీ కె. విజయరామారావు: గౌరవసభ్యులు శివరాంగారు మాట్లాడుతూ సమర్థవంతంగా కలెక్ట్ చేయడం లేదన్నారు. నాకు తెలిసిన సమాచారంమేరకు ఇందులో టాక్స్ ఎవేషన్‌కి స్కోప్ లేదు. ఎందుకంటే స్లాబ్ సిస్టం వచ్చినప్పటి నుండి ఎవేషన్‌కి స్కోప్ లేదు. సీట్లు లెక్కపెట్టడంతప్ప అందులో ఏ మాత్రం టాక్స్ ఎవేషన్‌కి స్కోప్ లేదు. ఏదయినా స్పెసిఫిక్‌గా ఉంటే దాని మీద గట్టిచర్య తీసుకోవడం జరుగుతుంది. ఆదిలాబాద్‌లో రు.42,36,000 ఇవ్వడం జరిగింది నిజామాబాద్‌లో 1,09,00,000 ఇవ్వడం జరిగింది. ఇదంతా 31.12.01 వరకూ , ఇంకా ఒక క్వార్టర్ ఉంది. అది కూడా 30వ తేదీ వరకూ వస్తుంది. కొత్తగూడెంలో రు.12,38,000 31.12.01వరకూ వచ్చింది, ఈ క్వార్టర్ జరుగుతోంది. తరువాత ఆ డబ్బు వారికి అందచేయడం జరుగుతుంది. నేను ముందే చెప్పాను. కమర్షియల్ టాక్స్ ఆఫీసర్‌కి డబ్బు ట్రాన్స్‌ఫర్ చేసే అధికారం ఉంది. మిగతా ఫండ్స్ లాగా ఇక్కడ నుండి ఇచ్చేది లేదు. ఒకవేళవేరేవారు ఎవరయినా క్లెయిమ్ పెట్టి అక్కడ లోకల్‌గా అడ్జస్ట్ చేసి మున్సిపాలిటిలో చేస్తే నేను చెప్పలేను.రావలసిన వరకూ డబ్బు ట్రాన్స్‌ఫర్ చేయడం జరుగుతుంది. ఎక్కడయినా ఏదయినా జరగలేకుంటే నా దృష్టికి వస్తే సరిచేయడానికి వీలుంటుంది.

## ప్రభుత్వ పాఠశాలలలో సిలబస్‌ను పూర్తి చేయకపోవుట

ప్రశ్న నెం:161(4198)

సర్వశ్రీ ఎ. ప్రభాకరరెడ్డి(అకల్లూరు), శీతంశెట్టి వెంకటేశ్వరరావు (ఎల్లవరం)– గౌరవనీయులైన పాఠశాల విద్యాశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

అ. నెల్లూరు జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు సిలబసు పూర్తి చేయడంలో వెనుకబడి వున్న మాట వాస్తవమేనా?
ఆ. ప్రయివేటు పాఠశాలలతో సమానంగా ప్రభుత్వ, ఎయిడెడు పాఠశాలల్లోని పరీక్షాఫలితాలను మెరుగుపరిచేందుకు ప్రభుత్వం గట్టి ప్రయత్నాలు చేస్తున్నప్పటికి, నెల్లూరు జిల్లాలోని అనేక పాఠశాలలు వెనుకబడివున్న మాట వాస్తవమేనా?
ఇ. డిఎస్‌సి ద్వారా ఖాళీ టీచరు పోస్టులను భర్తీచేసేందుకు ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతనిస్తున్న మాట కూడా వాస్తవమేనా?
ఈ. అయితే, రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో సిలబస్ పూర్తి చేయడంలో వెనుకబడిడానికి గల కారణాలేమిటి?

**పాఠశాల విద్యాశాఖ మంత్రి (శ్రీ మండవ వెంకటేశ్వరరావు)**

అ. లేదండి
ఆ. ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో పరీక్షాఫలితాలు మెరుగుపరిచేందుకు తగు చర్యలు తీసుకోవడం అయింది. నెల్లూరు జిల్లాలోని ఎస్ఎస్‌సి పరీక్షా ఫలితాలలో మంచి మెరుగుదల వుంది.
ఇ. అవునండి
ఈ. తరగతులన్నింటిలోనూ సకాలంలో సిలబసు పూర్తి చేయడానికి తగు చర్యలు తీసుకోవడమయినది.

శ్రీ ఎ. ప్రభాకరరెడ్డిః గౌరవ మంత్రిగారు 'ఎ' ప్రశ్నకు సమాధానం లేదని చెప్పారు. కాని పత్రికలలో ముఖ్యంగా న్యూస్‌టుడే, న్యూస్‌టైమ్‌లలో అంతా కూడా రావడం జరిగింది. దాదాపు జిల్లాలో 50 శాతం స్కూళ్లలోసిలబస్ పూర్తి కాలేదని వ్రాయడం జరిగింది. మంత్రిగారిపూర్తి అయిందని చెప్పారు. మేము కొన్ని పాఠశాలలకు వెళ్లి విచారించాము. అక్కడ టీచర్స్ దీనిని ఒప్పుకున్నారు. ముఖ్యంగా నాన్ టీచింగ్ అసైన్‌మెంట్స్ ఎక్కువగా మాకు ఇస్తున్నందువల్ల పూర్తి చేయలేదు. త్వరలో పూర్తి చేయడానికి ప్రయత్నం చేస్తామని వారు చెప్పారు. ఇంకా చాలా పాఠశాలల్లో సైన్స్, లెక్కలు, సోషల్‌స్టడీస్, ఉర్దూ, ఇంగ్లీష్‌కు టీచర్లు తక్కువగా ఉన్నారు. ఇది వాస్తవమా? అయితే ఎప్పటిలోగా టీచర్‌పోస్టులను భర్తీ చేస్తారు. కొన్ని బాలికల పాఠశాలల్లో క్కడక్కడ చూడడం జరిగింది. ఇప్పటికి అక్కడ కనీస వసతులు లేవు. ముఖ్యంగా బాలికల పాఠశాలల్లో టాయిలెట్స్, మంచినీటి సౌకర్యాలు, ప్లేగ్రౌండ్స్ లేవు. వీటన్నింటికి తగు సదుపాయాలు కల్పించడానికి ప్రభుత్వం ఏమయినా చర్యలు తీసుకుంటుందా? అవి ఎప్పటిలోగా పూర్తిచేస్తారు.

శ్రీ వి. వేణుగోపాలరెడ్డిః ఒకప్పుడు బ్రతకలేక బడిపంతులుఅనేవారు. ఈనాడు ఆ పరిస్థితి లేదు. మంచి జీతాలు ఇస్తున్నారు. క్వాలిటి ఆఫ్ ఎడ్యుకేషన్ తేడా లేదు. పూర్ రిజల్ట్స్, జీరో రిజల్ట్స్ వచ్చిన పాఠశాల అధికారులపై, హెడ్‌మాస్టర్‌పై గతంలో చర్యలు తీసుకుంటామనిఅన్నారు. ఈనాటివరకూ చర్యలు తీసుకుంటామన్నారు. ఎక్కువ మంది ఉపాధ్యాయులు దాదాపు అన్ని జిల్లాల్లో హెడ్‌క్వార్టర్స్‌లో కాకుండా, ప్రక్కనున్న పట్టణాలలో ఉంటున్నారు. అందుకుగాను విద్యా ప్రమాణాలు తగ్గుతున్నాయి. దీని మీద ప్రత్యేకంగా చర్యలు తీసుకుంటారా?

శ్రీ సీతంశెట్టి వెంకటేశ్వరరావుః ఈ రాష్ట్రంలో సబ్జెక్ట్ టీచర్స్‌లేక సిలబస్ పూర్తి కావడం లేదు. దానివల్ల అనేకమంది విద్యార్థులు ఫెయిలవుతున్నారు. సబ్జెక్ట్ టీచర్ పోస్టులు అసలు ఎన్ని ఖాళీలు ఉన్నాయి? భాషాపండిట్స్ పోస్టులు ఖాళీగా ఎన్ని ఉన్నాయి? ఎప్పటిలోగా భర్తీచేస్తారు.

శ్రీ ఆనం రాంనారాయణరెడ్డి(నెల్లూరు): ఈ హైస్కూల్స్ విషయంలో క్రితంసారి ఎయిడెడ్ స్కూల్స్‌కి గ్రాంట్ ఇన్ ఎయిడ్ ఇవ్వడంలో నెల్లూరుకు ఇన్‌జస్టిస్ జరిగింది. అప్పుడున్న ప్రైమరీ ఎడ్యుకేషన్ మినిస్టర్‌గారికి రిప్రజెంటేషన్ ఇచ్చినప్పుడు చెప్పడం జరిగింది. దానిని క్లరికల్ మిస్టేక్ క్రింద ట్రీట్ చేసి రెక్టిఫై చేసి ఆర్డర్ ఇస్తామన్నారు. కానీ నెల్లూరు జిల్లాలో 62 పాఠశాలలకు గ్రాంట్ ఇన్ ఎయిడ్ ఇవ్వాలంటే, క్లరికల్ తప్పు వల్ల కర్నూలుజిల్లా లిస్ట్‌ను నెల్లూరుజిల్లాకు చూపించారు. కేవలం 19 పాఠశాలలకు ఇచ్చామన్నారు. అధికారులు ఒప్పుకున్నారు. గతంలో వాటికి వెంటనే ఇస్తామన్నారు. సంవత్సరం అయింది. ఇప్పటివరకూ ఏ ఆదేశాలు రాలేదు. కాబట్టి తమద్వారా మంత్రిగారిని కోరేదేమంటే నెల్లూరు జిల్లాకు గ్రాంట్ ఇన్ ఎయిడ్ స్కూల్స్‌కి సంబంధించిన లిస్ట్‌ను ఎప్పటిలోగా సరిచేసి చర్యలు తీసుకుంటారు.

శ్రీ అయ్యాజీ వేమ, మానేపల్లి(నగరం): ఉపాధ్యాయులు తక్కువ ఉన్న స్కూల్స్‌లో విద్యా సంవత్సరం ప్రారంభదశలో వాలంటరీ టీచర్స్, ప్యారా టీచర్స్‌ని నియామకం చేయడం లేదు. చాలా సిలబస్ పూర్తి కావడం లేదు. వీరిని విద్యా సంవత్సరం ప్రారంభ దశలోనియమించడానికి చర్యలు తీసుకుంటారా?

శ్రీ సున్నం రాజయ్య(భద్రాచలం): గ్రామీణ ప్రాంతాలలో ఉన్న మండలప్రజాపరిషత్తు పాఠశాలల్లో సబ్జెక్ట్ టీచర్స్ లేకపోవడంవల్ల ఇంగ్లీష్, లెక్కలు, సైన్స్‌లో విద్యార్థులు చాలా మంది ఉత్తీర్ణులు కావడం లేదు. నా నియోజకవర్గంలో వెంకటాపురం జిల్లాప్రాంతం, వాజేడు, విఆర్‌పురం హైస్కూళ్లలో తగినంత మంది ఉపాధ్యాయులు లేకపోవడంవల్ల చాలా సబ్జక్ట్‌లు పూర్తి కాలేదు. త్వరితగతిన ఆ పాఠశాలల్లో సిలబస్‌ను పూర్తి చేస్తారా, లేదా?

శ్రీ పల్లె రఘునాథరెడ్డి(నల్లమడ): ఈప్రభుత్వం తీసుకున్న ప్రత్యేక చర్యలవల్ల గత సంవత్సరం పదవ తరగతిలో ఉత్తీర్ణతశాతం చాలా గణనీయంగా పెరిగింది. ఆ పెరిగిన శాతం ఎంత? ప్రైమరీ స్కూల్స్ అప్పర్ ప్రైమరి స్కూల్స్‌గా, అప్పర్ ప్రైమరి స్కూల్స్ హైస్కూల్స్‌గా అప్‌గ్రేడ్ చేయడానికి కార్పస్ ఫండ్‌ని మినహాయించడం వాస్తవమా? ఎప్పుడూ లేని విధంగా ఈ ప్రభుత్వం 1,50,000 మంది టీచర్స్‌ను భర్తీ చేసినా ఇంకా చాలా చోట్ల ఖాళీలు ఉన్న మాట వాస్తవమా? డిఎస్‌సి పెట్టి ఎప్పుడు భర్తీ చేస్తారు? ఈ పాఠశాలల్లో కావలసిన మౌలిక సదుపాయాలు కల్పిస్తారా?

శ్రీ మండవ వెంకటేశ్వరరావు: నెల్లూరు జిల్లాలో 10వ తరగతి ఉత్తీర్ణతా స్థానం గతంలో1999తో పోలిస్తే 15 శాతం వరకూ పెంచడం జరిగింది. అక్కడ ఇంకా ప్రత్యేకమయిన చర్యలు తీసుకొని ఎస్ఎస్‌సి ఉత్తీర్ణతా స్థానాన్ని పెంచే చర్యలు తీసుకోవడం జరిగింది. గౌరవ సభ్యులు చెప్పినట్లు నెల్లూరులో కాకుండా, రాష్ట్రంలో ఎక్కడ సిలబస్‌కాలేదో, గతంలో ఉన్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ఇయర్‌వైజ్, మంత్లీవైజ్, వీక్లీవైజ్ కాలెండర్స్ ఇచ్చి, పోర్షన్ టార్గెట్స్ ఇచ్చాము. నెల్లూరులో 40 శాతంకన్నా ఎక్కువ క్రితంసంవత్సరం పర్సంటేజ్ తగ్గిందో చూసి పాసయిన వారందరి సెంటర్స్‌ని ఐడెంటిఫై చేసి వాటి మీద ప్రత్యేమయిన శ్రద్ధ తీసుకోవడం జరిగింది. ఆ స్కూల్స్‌లో అంతటా ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ కొంత మందిని దత్తత ఇచ్చి మెరుగయిన చర్యలు తీసుకోవడం జరిగింది. నెల్లూరులో పోర్షన్ పూర్తి కాలేదు, జనవరి నుండి అడిషనల్‌గా ఉదయం, సాయంత్రం స్పెషల్ క్లాసెస్ పెట్టుకొని చర్యలు తీసుకోవడం జరిగింది.

ఉ.9.30

ఈ సారి కూడా అక్కడ ఉన్న ఉత్తీర్ణత శాతాన్ని ఇంకా కొంత పెంచడానికి చర్యలు తీసుకుంటున్నాము. ఇంతకుముందు 47.2 శాతం ఉంటే ఈ సంవత్సరం 62.3 వరకు శాతాన్ని పెంచడం జరిగింది. ఈ సంవత్సరం 70 శాతానికి పెంచడానికి ప్రత్యేకంగా ఉత్తీర్ణత శాతంలో వెనుకబడిన నెల్లూరు జిల్లా లాంటి వాటి మీద కాన్‌సెంట్రేషన్ చేయడం జరుగుతోంది.

టీచర్సు లేరని గౌరవ సభ్యులు అడగడం జరిగింది. ప్రత్యేకంగా నెల్లూరు జిల్లాలో 906 ఖాళీలు ఉండగా 740 మందిని రిక్రూట్ చేయడం జరిగింది. తెలుగు పండిట్సు కోర్టులో కేసు ఉండడం మూలంగా డిలే అయినది. అది కూడా రిక్రూట్ చేయడం జరుగుతుందని మీ ద్వారా తెలియచేస్తున్నాను. రాష్ట్రంలో 32,129 పోస్టులు నోటిఫై చేశాము,అందులో దాదాపు 22,670 మంది టీచర్సును భర్తీ చేయడం జరిగింది. మిగిలినవి 9,459 పోస్టులు బ్యాక్‌లాగ్ మూలంగా ఆగిపోయాయి , అవి అన్నీ కూడా భర్తీ చేయడానికి సత్వర చర్యలు తీసుకుంటున్నాము. ఖాళీగావున్న టీచర్సు పోస్టులలోకి విద్యా వాలంటీర్‌స్‌ను అందుబాటులోకి తీసుకురావడం జరిగింది. నెల్లూరు జిల్లాలో గ్రాంట్ ఇన్ ఎయిడ్ విషయంలో వివక్షత తీసుకోవడం లేదు. అయినప్పటికి గౌరవ సభ్యులు చెప్పినట్టు సూచనను తీసుకొని పరిశీలన చేయడం జరుగుతుందని తెలియచేస్తున్నాను. మిగిలిన ఖాళీలు అన్నీటిని భర్తీ చేయడానికి చర్యలు తీసుకుంటున్నాము. ఈ సంవత్సరం నుంచి ముందుగానే విద్యా వాలంటరీస్‌ను రిక్రూట్ చేసి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవడం జరుగుతోంది మీ ద్వారా తెలియచేస్తున్నాను.

## జంటనగరాలలో ట్రాఫిక్ సమస్య

ప్రశ్న నెం . 162 (3831)

సర్వశ్రీ మాకినేని పెదరత్తయ్య(ప్రత్తిపాడు), డి.నరేంద్ర కుమార్(పొన్నూరు), వై. వీరాంజనేయులు(పెనుగొండ), ఎం .వెంకటసుబ్బయ్య(రేపల్లె), వి.ఎలమందరావు(వినుకొండ) – గౌరవనీయులైన హోంశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ. రాష్ట్రంలో ప్రత్యేకంగా జంటనగరాలలోను ముఖ్యమైన పట్టణాలలో రోడ్లను వెడల్పు చేసినప్పటికి విపరీతంగా ట్రాఫిక్ సమస్యలు పెగిరిన విషయం వాస్తవమేనా?
ఆ. అయితే, ఆ సమస్యలను పరిష్కరించడానికి తీసుకోదలచిన చర్యలు ఏమిటి?

**హోం శాఖ మంత్రి (శ్రీ టి.దేవేందర్‌గౌడ్)**

అ. అవునండి.
ఆ. రోడ్డును ఉపయోగించే వారిని చైతన్యవంతులను చేసే చర్యలను, ట్రాఫిక్ నియంత్రణ కోసం అవసరమయిన ఇంజనీరింగ్ సంబంధ చర్యలను అధికం చేయమవుతున్నది. వీటికి అదనంగా, అమలు చర్యలను కూడా తీవ్రతరం చేయడమయింది. గత సంవత్సరం మోటారు వాహనా చట్టం క్రింద 9,05,947 కేసులను బుక్ చేయడమయింది.

శ్రీ డి.నరేంద్రకుమార్:అధ్యక్షా, జంటనగరాలలో కాని ప్రధాన మైన పట్టణాలలో రోడ్ల వెడల్పు చేయడం లాంటి కార్యక్రమం తీసుకున్నా ట్రాఫిక్ తీవ్రత తగ్గని పరిస్థితులు మనం చూస్తున్నాము. దానిని దృష్టిలో పెట్టుకొని పోలీస్ శాఖ ప్రత్యేకంగా ట్రాఫిక్ వారోత్సవాలు లాంటివి తాత్కాలికంగా కాకుండా శాశ్వత ప్రాతిపదికన చేసే ఆలోచన ప్రభుత్వం దగ్గర ప్రతిపాదన ఏదైనా ఉన్నదా తెలియచేయవలసిందిగా కోరుతున్నాను. అట్లానే జంటనగరాలలో ప్రధానమైన పట్టణాలలో ట్రాఫిక్ కమిటీస్ ఉన్నాయి , స్థానికంగా మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, ఆర్ అండ్ బి, ఇతర డిపార్టుమెంట్సు పట్టణ స్థాయిలో కమిటీలు ఏర్పాటు చేసి ట్రాఫిక్ ఇబ్బంది కలిగే బాటిల్‌నెక్సు వాటిని ఐడింటిఫై చేసి వాటిని పరిష్కరించే విధంగా కమిటిలు వేసే ఆలోచన ప్రభుత్వం దగ్గర ఉన్నదా?

శ్రీ టి.దేవేందర్‌గౌడ్: అధ్యక్షా, గౌరవ సభ్యులు తెలియచేసినట్లుగా ట్రాఫిక్ అనేది ప్రధానమైనటువంటి సమస్యగా తయారు అయినది. ముఖ్యంగా హైద్రాబాదులో రోజురోజుకి పెరిగిపోతున్న వెహికల్సు మూలంగా చాలా ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. ఇది వాస్తవం . ఇప్పటికే 11 లక్షల వెహికల్సు వచ్చాయి, ప్రతి సంవత్సరం లక్ష వెహికల్సు ఇంకా హైద్రాబాదులో యాడ్ అవుతున్న మూలంగా సమస్యలు పెరిగిపోతున్నాయి. ఒక డిపార్టుమెంటే కాకుండా పోలీసుతోబాటు ఎంసిహెచ్, హుడా, ట్రాన్సుపోర్టు, ఆర్ అండ్ బి , వాటర్ వర్క్స్, ఆర్‌టిసి, ట్రాఫిక్ పోలీస్ వీళ్ల అందరి కో ఆర్డినేషన్‌తో ఈ సమస్యను పరిష్కరించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఆ విధంగా రెగ్యులర్‌గా మీటింగ్ పెట్టుకొని ఎక్కడెక్కడ సమస్యలు ఉన్నాయో వాటిని పరిష్కరించడానికి ప్రయత్నం చేస్తున్నాము. అదే విధంగా రాష్ట్రంలో ఇతర ప్రాంతాలలో ఇదే విధమైన ఇంటర్ డిపార్టుమెంటులతో కో ఆర్డినేషన్ చేసుకోమని చెప్పడం జరిగింది. ఇంకా సమస్య మాత్రం చాలా తీవ్రంగా వుంది. బాగా ఇంప్రువ్‌మెంటు చేయమని ట్రాఫిక్ ఇంజనీర్సును కూడా సిగ్నల్ సిస్టమ్‌ను, వాటి అన్నిటిని పూర్తి చేయడానికి తగిన చర్యలు తీసుకొవడం జరుగుతుంది. కొన్ని ఫలితాలు ఇప్పుడిప్పుడే వస్తున్నాయి, ఇంకా ఇంప్రూవ్ మెంటు చేయాలని ఆలోచన ప్రభుత్వానికి వుంది. మ్యాన్ పవర్‌ని కూడా పెంచడం జరుగుతుందని మీ ద్వారా తెలియచేస్తున్నాను.

మేడమ్ స్పీకర్ ః ప్రశ్న నెం .163( 3869) పోస్టుపోన్డు చేయబడింది. ప్రశ్న నెం . 165(3819) పోస్టుపోన్డు యట్‌ద రిక్వెస్టు ఆఫ్ ద మెంబరు.

## పత్తి రైతుల ఇక్కట్లు

ప్రశ్న నెం . 164 (3941)

సర్వశ్రీ డి. ఉమామ హేశ్వరరావు(నందిగాం), ఎన్.వరదరాజులరెడ్డి (ప్రొద్దుటూరు)– గౌరవనీయులైన వ్యవసాయ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ. అనేక మయిన ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నప్పటికి, పత్తి రైతులు ప్రతి సంవత్సరం తీవ్రమైన గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటున్న విషయం వాస్తవమేనా?
ఆ. అజిద్, మోతీ, బయాసిడ్ వంటి వివిధ రకాల విత్తనాలను వాడిన రైతులు తమపంటలు క్రిమి కీటకాల బారినపడి నాశనమైపోయాయని వాపోతున్న విషయం వాస్తవమేనా ?
ఇ. జిల్లాల వారీగా దెబ్బతిన్న పత్తి పంటల వివరము లెవ్వి, వారు పొందిన నష్టమెంత?
ఈ. అయినచో, పత్తి రైతుల ఇక్కట్ల నివారణకై ప్రభుత్వం తీసుకున్న చర్యలేవి?

**వ్యవసాయశాఖ మాత్యులు ( వడ్డే శోభనాదీశ్వరరావు)**

అ. లేదండీ.
ఆ. అవునండి. బయోసీడ్స్, అజీత్ వంటి హైబ్రీడ్ రకాలకు చీడలు, తెగుళ్లు ఆశించాయి.
ఇ. వరంగల్ జిల్లాలో, బయోసీడ్ హైబ్రీడ్ 6567,6569 రకాలను వరుసగా 674, 548 హెక్టార్ల విస్తీర్ణంలో వేయడం జరిగింది.
ఈ. పంటలకు పాలీయోథీవ్ (అమెరికన్ బోల్) అనే తెగులు భారీగా సోకింది బోల్ ఫార్మేషన్ ఏమాత్రం జరగలేదు.
అదిలాబాదు జిల్లాలో 352 హెక్టార్ల విస్తీర్ణంలో విత్తిన అజీత్11 రకానికి బో వరమ్స్ ఆశించింది. అయితే, తగిన నియంత్రణా చర్యలను చేపట్టిన కారణంగా, పరిస్థితి అదుపులోకి వచ్చింది.

మేడమ్ స్పీకర్:ప్రశ్న నెం . 164 (3941) ఈ ప్రశ్నను పోస్టుపోన్డు చేస్తున్నాను.

ఉ.9.40

## రాష్ట్రంలో ఫోర్‌లేన్ జాతీయ రహదారులు

ప్రశ్న నంబరు.166 (4324)

శ్రీ దాడి వీరభద్రరావు(అనకాపల్లి) - గౌరవనీయులైన రోడ్లు, భవనాలశాఖామంత్రిగారూ, దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

అ. రాష్ట్రంలోని జాతీయ రహదార్లను ఫోర్ వే లేన్స్‌గా మారుస్తున్న విషయం వాస్తవమేనా?
ఆ. అయితే, ఆ రోడ్ల పొడవు ఎంత? వాటి నిర్వహణ ఏ దశలో ఉన్నది?

**రోడ్లు, భవనాలశాఖామంత్రి (శ్రీ తుమ్మల నాగేశ్వరరావు):**

అ. ఎన్.హెచ్.5 పూర్తిగా, ఎన్.హెచ్.7, ఎన్.హెచ్.9లోని కొన్ని స్ట్రెచ్‌లను మాత్రమే ఫోర్ లేన్స్ రోడ్లుగా మార్చడం జరుగుతున్నది.
ఆ. రాష్ట్రంలో ఎన్.హెచ్.5లోని మొత్తం రీచ్‌లు ఎన్.హెచ్.7, ఎన్.హెచ్.9లో కొన్ని స్ట్రెచ్‌లు ఇప్పుడు తదుపరి అభివృద్ధి కోసం ఎన్.హెచ్.ఎ.ఐ. నియంత్రణ క్రింద ఉన్నాయి. జాతీయ రహదార్ల క్రింద మొత్తం 1073 కిలోమీటర్ల పొడవుగల రోడ్డు ఫోర్‌లేన్డ్‌గా మార్చటం అవుతున్నది. వీటిలో 18 కిలోమీటర్ల పొడవుగల రోడ్డు పూర్తి అయినది. 978 కిలోమీటర్ల రోడ్డు పనుల నిర్మాణాలు వివిధ దశలలో ఉన్నాయి. మిగిలిన 195 కిలోమీటర్ల పనిని ప్రారంభించవలసి ఉన్నది.

## అనంతపురం జిల్లాలో చీనీ తోటలను ధ్వంసంచేయుట

స్వల్పవ్యవధి ప్రశ్న నెం.166 ఎ(4552-హెచ్)

శ్రీ జె.సి. దివాకరరెడ్డి(తాడిపత్రి)- గౌరవనీయులైన హోంశాఖా మంత్రిగారూ, దయచేసి ఈక్రింది సమాచారం తెలియచేస్తారా?

అ. అనంతపూర్ జిల్లాలో చీనీ తోటల (బత్తాయిచెట్లు)ను ఫ్యాక్షనిస్టులు ధ్వంసం చేసిన విషయం వాస్తవమేనా?
ఆ. అయితే, ఆ తోటల రైతులకు ఏదైనా నష్టపరిహారం చెల్లించరా?

ఇ. ఈ నేరస్తులతో వ్యవహరించేందుకు ఆంధ్రప్రదేశ్ స్టేట్ వాటర్ ల్యాండ్ అండ్ ట్రీస్ అథారిటీ యాక్ట్ క్రింద మరిన్ని అధికారాలు కావాలని జిల్లా పోలీసు అధికారులు కోరిన మాట కూడా వాస్తవమేనా?

**శ్రీ టి. దేవేందర్‌గౌడ్:**

అ. అవునండీ. బత్తాయి తోటలు, పండ్లతోటలకు ఫ్యాక్షనిస్టులు అక్రమ నష్టాలను కలిగించినట్లుగా కొన్ని కేసులు తెలియవచ్చాయి.
ఆ. లేదండీ. ప్రస్తుత నియమావళిని అనుసరించి ప్రకృతి వైపరీత్యాలవలన నష్టపోయిన తోటలకు మాత్రమే నష్టపరిహారం చెల్లించడానికి వీలవుతుంది.
ఇ. అవునండీ. అనంతపురం పోలీస్ సూపరింటెండెంట్ పంపిన ప్రతిపాదన పరిశీలనలో ఉన్నది.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి: అధ్యక్షా, ఇది అనంతపురం జిల్లాలో మొదలై ఒక అంటువ్యాధి మాదిరిగా ఈరోజు గుంటూరు జిల్లావరకు వ్యాపించింది. ఒకవైపు ప్రభుత్వం ప్రజలను కరువుకాటకాలనుండి రక్షించేందుకు చెట్లు పెంచాలని, హార్టికల్చర్ అభివృద్ధి చేయాలని పదేపదే చెబుతుంటే మరొకవైపు వ్యక్తిగత ద్వేషాలకు పండ్లతోటలు బలవుతున్నాయి. ఇది మర్డర్‌కంటే హీనాతిహీనమైన చర్య. దీనిని నివారించేందుకు ప్రభుత్వం ముందుకురావలసిన అవసరం ఉన్నది. అందుకు అవసరమైన కఠిన చర్యలు తీసుకోవాలి. ఇది హత్యచేయటంకంటే నీచమైన చర్య. దీనిని నివారించేందుకు అన్ని పవర్స్ ఇవ్వాలి. ఈ నేరం క్రింద అరెస్ట్ చేసేవారిని మర్డర్ చేసిన వారితో సమానంగా ట్రీట్‌చేసి కనీసం మూడు, నాలుగు నెలలు బెయిల్ కూడా రాకుండా నాన్‌బెయిలబుల్ సెక్షన్ విధించేట్లు చూడాలి. రూ.15 లక్షలు పెనాల్టీగా, కనీసం 10 సంవత్సరాలైనా శిక్షపడేట్లుగా యాక్ట్‌ను అమెండ్ చేయవలసిన అవసరం ఉన్నది. అనంతపురం ఎస్.పి.గారు ఏమి కోరారు? వారు ఏమి అడిగారో అవి సభ దృష్టికి తీసుకువస్తే మంచివైతే మేమందరం సపోర్ట్‌చేయటానికి సిద్ధంగా ఉన్నాము. వెంటనే యాక్ట్ తీసుకువస్తారా? ఈ అసెంబ్లీ సమావేశాల్లోనే యాక్ట్ తీసుకువస్తారా, లేదా చెప్పండి.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్: గౌరవసభ్యులు చెప్పినట్లు ముఠానాయకులు మనుషులను చంపటమేకాకుండా ఈ మధ్య కాలంలో తోటలన్నింటినీ నరికివేయటం చేస్తున్నారు. అవతలివారిని ఆర్థికంగా క్రుంగదీయాలనే ఉద్దేశ్యంతో ఈవిధంగా తోటలను నరకటం ఒక పద్ధతి ప్రకారం చేపడుతున్నారు. వీటిని అరికట్టటానికి ఇప్పుడు ఉన్న చట్టాలలో సరైన ప్రొవిజన్స్ లేవు. అనంతపురం ఎస్.పి.గారు కొన్ని రికమండేషన్స్ చేస్తూ గవర్నమెంట్‌కు లెటర్ వ్రాశారు. ఇప్పుడు ఉన్నటువంటి ల్యాండ్, ట్రీస్, వాటర్ ఆర్డినెన్స్‌లో ప్రాపర్ ప్రొవిజన్స్ లేవు కాబట్టి ఇటువంటి క్రిమినల్ చర్యల విషయంలో పోలీసులకు అధికారాలు కలుగచేయాలని చెప్పారు. అది గవర్నమెంట్ పరిశీలనలో ఉన్నది. ఇదే హౌస్‌లో రేపు యాక్ట్ రాబోతోంది. యాక్ట్‌లో ప్రొవిజన్స్ మార్చి కొన్ని పవర్స్ ఇవ్వటం జరుగుతుంది. ఇది చాలా నీచమైన కార్యక్రమం. మనం తోటల పెంపకాన్ని పెద్దయెత్తున ప్రోత్సహిస్తున్నాము. అనంతపురంవంటి జిల్లాలో, కరువుకాటకాలతో బాధపడుతున్న ఇటువంటి జిల్లాల్లో కష్టపడి పండించుకుంటున్న తోటలను నరికివేయటం అనేది చాలా తీవ్రమైన చర్య. దానికి కావలసిన ప్రొవిజన్స్ ఈ యాక్ట్‌లో పెడతామని గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి: సంవత్సరం లేక రెండు సంవత్సరాలు శిక్ష వేసే విధంగా, వెయ్యి లేక రెండు వేల రూపాయలు పెనాల్టీ వేసే విధంగా ప్రొవిజన్స్ పెట్టటంవలన లాభంలేదు. దీనిని మర్డర్ కేసుతో సమానంగా ట్రీట్‌చేసే విధంగా రూల్స్, రెగ్యులేషన్స్

ఫ్రేమ్ చేస్తే, సి.ఆర్.పి.సి.లో అమెండ్‌మెంట్ తెస్తేనే లాభం చేకూరుతుంది. ఆవిధంగా చేస్తారా? ఆవిధంగా దీన్ని మర్డర్ కేసుతో సమానంగా ట్రీట్ చేయటానికిగల అవకాశాలు చూడాలి.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్: నార్మల్‌గా ట్రీ కటింగ్‌కు సంబంధించి యాక్ట్‌లో సరైన ప్రొవిజన్స్ లేవు. దానికి కావలసిన ప్రొవిజన్స్ సెపరేట్‌గా ఇన్‌కార్పొరేట్ చేస్తాము. క్రిమినల్ ఇంటెన్షన్‌తో పెద్దయెత్తున ఈవిధంగా చేసినట్లయితే మీరు చెప్పినటువంటి ప్రొవిజన్స్ పెట్టటానికి అవకాశం ఉన్నదేమో లా డిపార్ట్‌మెంట్‌నుండి ఒపీనియన్ తీసుకుంటాము. ఎప్పుడైతే దీనికి సివియర్ పనిష్‌మెంట్ పెట్టామో అప్పుడు ఇటువంటి నేరాలు తగ్గటానికి అవకాశం ఉన్నది. ఐ.పి.సి.ని అమెండ్ చేయాలంటే గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు పంపాలి. ఆల్‌రెడీ ఇప్పుడు, ఈ హౌస్‌లో, ఇదే సమావేశంలో ఒక యాక్ట్‌ను తీసుకురావటానికి ప్రయత్నం చేస్తున్నాము. లా డిపార్ట్‌మెంట్ ఒపీనియన్ కూడా తీసుకుని మీరు కోరిన కఠిన శిక్షను ఇందులో ఇన్‌కార్పొరేట్ చేస్తాము. సెలెక్ట్ కమిటీనుండి రిపోర్ట్ వచ్చింది. ఇదే సభలో పెట్టాలని ప్రయత్నిస్తున్నాము. రెండు, మూడు రోజుల్లో సభలో పెడతామని అంటున్నారు. సెలెక్ట్ కమిటి రిపోర్ట్‌లో ఈ ప్రొవిజన్స్ ఖచ్చితంగా పెడతాము.

## కరీంనగర్ జిల్లాలోని మేడిపల్లి మండలానికి ఎత్తిపోతల పథకం

స్వల్పవ్యవధి ప్రశ్న నెం.166-బి (4548-ఎస్)

సర్వశ్రీ టి. వెంకట రమణారెడ్డి(మదనపల్లి), ఎం.ఎస్. పార్థసారథి(కదిరి), అయ్యాజీ వేమ, మానేపల్లి - గౌరవనీయులైన చిన్నతరహా సాగునీటిశాఖామంత్రిగారూ, దయచేసి ఈక్రింది సమాచారం తెలియచేస్తారా?

అ. మేడిపల్లి మండలంలో త్రాగునీరు, సాగునీరు కోసం నీటిని సరఫరా చేస్తున్న మేడిపల్లిలోని ఊరిచెరువునుండి పెద్ద చెరువుకు లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా నీటిని సరఫరా చేయాలనే ప్రతిపాదన ఏదైనా ఉన్నదా?
ఆ. అయితే ఆ ప్రతిపాదనను ఎప్పటిలోగా పూర్తిచేస్తారు?

**చిన్నతరహా సాగునీటి శాఖామంత్రి (శ్రీ కె.ఇ. ప్రభాకర్):**

అ. లేదండీ. అయినప్పటికీ పెద్దచెరువునుండి ఊరిచెరువు వరకు మిగులు ప్రవాహంనుండి ఎత్తిపోతల పథకపు ప్రతిపాదన ఒకటి ఉన్నది.
ఆ. ఈ ప్రతిపాదన ఇన్‌వెస్టిగేషన్‌లో ఉన్నది.

శ్రీ టి. వెంకటరమణారెడ్డి: అధ్యక్షా, మంత్రిగారికి ఈ సమస్యను గతంలో నివేదించటం జరిగింది, అధికారులకు కూడా చెప్పటం జరిగింది. మేడిపల్లి మండల హెడ్‌క్వార్టర్స్‌లో త్రాగునీటి సమస్య, సాగునీటి సమస్యలతో ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. గతంలో ముఖ్యమంత్రిగారు 1998లో బై-ఎలక్షన్స్ సమయంలో ఇక్కడకు వచ్చినప్పుడు ఈ ఊరిచెరువు లిఫ్ట్ ఇరిగేషన్ టేకప్ చేస్తామని చెప్పారు. ఇది మూడు సంవత్సరాలనుండి పెండింగ్‌లో ఉన్నది. ఇది డార్క్ ఏరియా. మంత్రివర్యులు బొమ్మన ప్రాజెక్ట్ ప్రారంభోత్సవం అప్పుడు వచ్చినప్పుడు మేడిపల్లి రైతులందరూ వచ్చి లిఫ్ట్ ఇరిగేషన్ టేకప్ చేయాలని చెప్పటం జరిగింది. ఎప్పుడు చేయబోతున్నారు? ఎన్ని రోజుల్లో పూర్తిచేస్తారు?

శ్రీ కె.ఇ. ప్రభాకర్: ఈ ప్రతిపాదనలు నవంబర్, 2001 సంవత్సరంలో వచ్చింది. నీటి లభ్యత విషయంలో ప్రత్యేక పరిశీలన చేయాలి. హైడ్రొలాజికల్ క్లియరెన్స్ వచ్చిన తరువాత నాబార్డ్‌కు పంపిస్తాము.

శ్రీ టి. వెంకట రమణారెడ్డి: రూ.30 లక్షల ప్రాజెక్ట్ ఇది. దీనివల్ల మండల హెడ్‌క్వార్టర్స్‌లో వాటర్ సమస్య తీరుతుంది. మంత్రిగారి దృష్టికి తీసుకువచ్చేదేమంటే మేడిపల్లి మండలం డార్క్ ఏరియా. గతంలో విద్యాసాగర్‌రావుగారి అభ్యర్థన మేరకు వెంకట్రావుపేట ప్రాజెక్ట్, రంగాపూర్ ప్రాజెక్ట్‌లవంటి చిన్నచిన్న ప్రాజెక్ట్‌లు చేపట్టారు. చిన్నచిన్న ప్రాజెక్ట్‌లు చేపట్టారు కాబట్టే వారికి నీటి సమస్య లేదు. ఆవిధంగానే ఈ ప్రాజెక్ట్‌ను ఎన్ని రోజుల్లో పూర్తిచేస్తారు? మూడు సంవత్సరాల క్రితం వాగ్దానం చేశారు. కేవలం రూ.30 లక్షల ప్రాజెక్ట్‌కే ఎంత సమయం తీసుకుంటారు?

ఉ.9.50

శ్రీ కె.ఇ.ప్రభాకర్: మేడమ్ స్పీకర్, హైడ్రాలిక్ క్లియరెన్స్ వచ్చిన తరువాత అది నీటి వినియోగానికి సరిపోతుందా లేదా అనేది పరిశీలించిన పిమ్మట నబార్డుకు పంపించడం జరుగుతుంది.

## జీరో అవర్

శ్రీ జె.సి.దివాకర రెడ్డి: అధ్యక్షా, ఇది మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ మంత్రి గారికి సంబంధించిన విషయం. గతంలో హుడా ఎన్‌క్లేవ్స్ మరియు హుడా హైట్స్‌కు సంబంధించి కొంతమంది ఎన్నారైలు మరియు ఎమ్మెల్యేలం కలసి ముఖ్యమంత్రి గారికి ఒక రెప్రజెంటేషన్ ఇవ్వడం జరిగింది. చాలా రోజులు గడచినప్పటికి ఆ విషయమై తగిన ఉత్తర్వులు రాలేదు. దానికి సంబంధించి కటాఫ్ డేట్, రేటాఫ్ ఇంట్రెస్ట్ ఎంత ఫిక్స్ చేశారో చెప్పాలని మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ ఎన్.ఎండి. ఫరూక్: మేడమ్ స్పీకర్, హుడా ఎన్‌క్లేవ్స్ మరియు హుడా హైట్స్‌కు సంబంధించి కటాఫ్ డేట్‌ను 1998 నుండి మరియు రేటాఫ్ ఇంట్రెస్ట్‌ను 13.5 శాతంగాను ఫిక్స్ చేయడం జరిగిందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

డా.కె.లక్ష్మణ్(ముషీరాబాద్): మేడమ్ స్పీకర్, ఇది హోమ్ శాఖ మంత్రి గారికి సంబంధించిన అంశం. మొన్న 13వ తేదీన రాత్రి పాత బస్తీలోని కుల్సుంపురా పోలీసు స్టేషన్ పరిధిలోని గంగాబౌలి వద్ద సంతోషి అనే 13 సంవత్సరాల అమ్మాయి మరియు 6 సంవత్సరాల శంకర్ అనబడే ఆమె తమ్ముడు ఇద్దరూ అతి దారుణంగా, కిరాతకంగా హత్య చేయబడ్డారు. ఆ అమ్మాయిపై అత్యాచారం చేయబడినట్లు కూడా అనుమానాలున్నాయి. ఈ సంఘటన పాత బస్తీలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులకు దారి తీయడంతో పాటు ప్రజల్లో తీవ్ర భయాందోళనలు రేకెత్తించింది. ఒక వర్గానికి చెందిన వారి యొక్క మృత దేహాలు మరో వర్గానికి చెందిన గ్రేవ్‌యార్డ్‌లో దొరకడంతో ప్రజల్లో తీవ్ర భయాందోళనలు నెలకొన్నాయి.ఈ సంఘటనను పోలీసులు తేలికగా తీసుకొని నామమాత్రంగా కేసును బుక్ చేసుకోవడం జరిగింది తప్పితే ఇంతవరకు ఎటువంటి చర్యా తీసుకోలేదు.అనాథలైన వారిరువురి శవాలు ఇంకా మార్చ్యురీలోనే ఉన్నాయి. కాబట్టి ఆ అనాథ బాలల దారుణ హత్య వెనుక ఎవరున్నారన్న విషయాన్ని వెలికి తీసి దోషులను కఠినంగా శిక్షించవలసిందిగా కోరుతున్నాను. హత్యకు గురైన ఈ అనాథ బాలలు మహారాష్ట్ర నుండి ఇక్కడకు వచ్చి కట్టెలు ఏరుకొని జీవనోపాధి పొందుతున్న అతి నిరుపేదలు. వీరికి ఒక సోదరి ఉన్నట్లు తెలుస్తున్నది. కాబట్టి అనాథలైన ఈ బాలలు హత్యకు గురైనందున లక్షరూపాయల ఎక్స్‌గ్రేషియాను వాళ్ల సోదరికి చెల్లించాలని నేను ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ టి.దేవేందర్ గౌడ్: మేడమ్‌స్పీకర్, గౌరవ సభ్యులు చెప్పిన విషయం మా దృష్టికి కూడా వచ్చింది. దీనపై ఇన్వెస్టిగేషన్ కూడా జరుగుతోంది. దోషులపై ప్రాపర్ యాక్షన్ తీసుకోవడం జరుగుతుంది.

డా.కె.లక్ష్మణ్: మేడమ్ స్పీకర్, మంత్రి గారిని ఈ సంఘటనపై ఒక స్టేట్‌మెంట్ ఇవ్వమని చెప్పండి.... దీనిపైన పాతబస్తీలో అనేక పుకార్లు బయలుదేరాయి. కాబట్టి మంత్రి గారు ఒక స్టేట్‌మెంట్ ఇచ్చినట్లయితే ఆ పుకార్లు తగ్గిపోయే అవకాశముంది.

**SRI ASADUDDIN OWAISI (Charminar):** Madam Speaker, this particular issue was raised during the course of L.A.Q. and the Hon'ble Minister for School Education had promised that within ten days the roster system of SGBT Urdu Medium Teacher post will be taken off. More than ten days have elapsed and nearly 238 posts in Hyderabad City itself are under roster system. In Andhra Pradesh about 701 SGBT Urdu Teacher posts have been reserved. In Guntur out of 26 SGBT Urdu Medium Teacher posts 25 posts were reserved. I request the Hon'ble Minister for School Education to please expedite this process because there is lot of concern and anxiety among the candidates who have sat for District Service Commission examination. They are all very much worried. Every day we are receiving numerous representations in this respect.

I request the Hon'ble Minister to please take off the roster system so that Urdu medium education will be benefitted. More than 700 nos. of SGBT Urdu Medium Teacher posts and nearly 100 nos. of School Assistants are lying vacant in the State. I once again request the Hon'ble Minister to expedite the process because this has been done previously also.

శ్రీ మండవ వెంకటేశ్వర రావు: అధ్యక్షా, గౌరవ సభ్యులు పది రోజుల లోపల చర్య తీసుకుంటామని ప్రామిస్ చేసినట్లు చెబుతున్నారు. దయచేసి ఒకసారి రీకాల్ చేసుకోవలసిందిగా కోరుతున్నాను. ఎన్ని రోజుల్లో చేస్తారని గట్టిగా అడిగితే టైమ్ గురించి చెప్పలేదు. ఫైల్ సర్క్యులేషన్‌లో జి.ఎ.డి.లో ఉందని టైమ్ గురించి చెప్పడం కష్టమని చెప్పడం జరిగింది. ఫైల్ జి.ఎ.డి. నుండి రాగానే వెంటనే చర్య తీసుకోవడం జరుగుతుందని చెప్పడం జరిగింది. The Government has decided to move it.

శ్రీ సున్నం రాజయ్య: అధ్యక్షా, ఇది పంచాయతి రాజ్ మినిస్టర్ గారికి సంబంధించిన విషయం. రాష్ట్రవ్యాప్తంగా గ్రామ పంచాయతీల్లో కారోబార్లు, బిల్ కలెక్టర్లు పదివేల మంది పని చేస్తున్నారు. వీరంతా అట్టడుగు, బడుగు బలహీన వర్గాలకు చెందిన వారు వీరు పన్నులు వసూలు చేసే వారుగా పారిశుద్ధ్యం పనులు చేసేవారుగా ఉన్నారు. వీరు జన్మ భూమి కార్యక్రమాల్లో కూడా చురుకుగా పాల్గొంటున్నారు. అటువంటి వీరిలో అర్హులైన వారిని గ్రామ కార్యదర్శులుగా నియమించాలని ఎ.పి.ఎ.టి. జనవరి 4వ తేదీన తీర్పు చెప్పింది. అయితే ప్రభుత్వం ఆ తీర్పుపై అపీల్ చేయడంతో వారు ఎంతో ఆందోళనకు గురికావడం జరిగింది. ఎందుకంటే వారు పంచాయతి వ్యవస్థ ప్రారంభం నుండి అందులో చురుకుగా పనిచేస్తూ వారి సర్వీసులు రెగ్యులరైజ్ కాకుండా ఎటువంటి ప్రమోషన్లు లేక చాలీచాలని జీతాలతో తమ బ్రతులకులను వెళ్లదీసుకుంటున్నారు. కాబట్టి వారి దయనీయ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని వారిలో అన్ని అర్హతలున్న వారికి ప్రమోషన్లు ఇచ్చి ఇంకా ఖాళీగా ఉన్న ఎనిమిది వేల గ్రామ కార్యదర్శుల పోస్టుల్లో నియమించాలని కోరుతున్నాను.

శ్రీ పోచారం శ్రీనివాస రెడ్డి: అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. పరిశీలించి తగు చర్య తీసుకోవడం జరుగుతుంది.

శ్రీమతి పి.బాపనమ్మ (ప్రత్తిపాడు): అధ్యక్షా, నా నియోజకవర్గంలోని శంఖవరం మండల కేంద్రంలో 30 పడకల ఆసుపత్రి ఉంది. అందులో ఎక్స్‌రే ప్లాంట్ కూడా ఉన్నప్పటికీ దానికి సంబంధించిన రేడియాలజిస్టు లేడు. అదేవిధంగా రౌతులపూడి ఆసుపత్రిలో రేడియాలజిస్టు ఉన్నప్పటికీ ఎక్స్‌రే ప్లాంట్ లేదు. కాబట్టి ఈ రెండు ఆసుపత్రులకు సంబంధించిన సమస్యలను వెంటనే తీర్చవలసిందిగా మంత్రివర్యులను కోరుతున్నాను.

డా.ఎన్.జనార్ధన రెడ్డిః మేడమ్ స్పీకర్, గౌరవ సభ్యురాలు చెప్పిన విషయం నోట్ చేసుకోవడం జరిగింది. దానిపై తగు చర్య తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ పి.పుల్లారావు(చిలుకలూరిపేట)ః మేడమ్ స్పీకర్, ఇది అగ్రికల్చర్ మరియు మార్కెటింగ్ శాఖామాత్యులకు సంబంధించిన అంశం. ఈ రోజు రాష్ట్రవ్యాప్తంగా పత్తి పండించిన రైతులకు సరియైన మార్కెటింగ్ సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులకు లోనవుతున్నాడు. ఎకరానికి పది క్వింటాళ్లు పండిస్తే అందులో మొదటి ఏడు క్వింటాళ్లు నాణ్యతతోనూ మిగిలిన మూడు క్వింటాళ్లు నాణ్యతా లోపంతోను ఉండడం వల్ల కాటన్ కార్పోరేషన్ఆఫ్ ఇండియా వారు చివరి మూడు క్వింటాళ్ల పత్తిని కొనుగోలు చేయడానికి నిరాకరిస్తున్నారు. అయితే అదే పత్తిని రైతులు బయట అమ్ముకుంటే క్వింటాల్కు రు.11 లేదా 12 వందలు వచ్చే పరిస్థితి ఉంది. కాబట్టి ఆ మూడు క్వింటాళ్ల పత్తిని కూడా కాటన్ కార్పోరేషన్ఆఫ్ ఇండియా వారు రిజెక్ట్ చేయకుండా కావాలంటే వందో రెండొందలో తగ్గించి సెపరేట్ రేట్ నిర్ణయించి కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ వడ్డే శోభనాద్రీశ్వర రావుః మేడమ్ స్పీకర్, గౌరవ సభ్యులు ప్రస్తావించిన అంశం నోట్ చేసుకోవడం జరిగింది. దానిపై తగు చర్య తీసుకోవడం జరుగుతుంది.

ఉ 10.00

## అర్జీల సమర్పణ

శ్రీ టి. సన్యాసి అప్పలనాయుడు(గజపతినగరం)ః అధ్యక్షా, ఎం . ముకుందరావు అనే వ్యక్తికి హౌసింగ్ బోర్డులో ఒక హౌస్ ఎలాట్ చేయబడింది. ఇప్పటి వరకు పధ్నాలుగు సంవత్సరాలు గడిచినా ఇంతవరకు దాన్ని అతనికి హ్యాండోవర్ చేయలేదు. దానికి సంబంధించి పిటిషన్ను పంపిస్తున్నాను.

( గౌరవ సభాపతికి అర్జీని సమర్పించారు.)

శ్రీ ఎం . మారెప్ప(ఆలూరు)ః అధ్యక్షా, రాష్ట్రంలోని 66 పాలిటెక్నిక్ కాలేజీల్లో పని చేస్తున్న రెండువేల మందికి రివైజ్డ్ స్కేల్స్ ఇవ్వాలని కోరుతున్నారు. ఆ విషయమై వారు పెట్టుకున్న పిటిషన్ను పంపిస్తున్నాను.

( గౌరవ సభాపతికి అర్జీని సమర్పించారు.)

డా. జి. చిన్నారెడ్డిః అధ్యక్షా, ఇది సర్సిల్క్ ఫ్యాక్టరీకి సంబంధించినది. ఈ ఫ్యాక్టరీని మూసివేయడం వల్ల అందులో పని చేసే ఉద్యోగస్తులు ఈనాడు రోడ్డున పడ్డారు. వారికి కావలసిన కాంపెన్సేషన్ను ఇవ్వాలని కోరుతున్నాం .

( గౌరవ సభాపతికి అర్జీని సమర్పించారు.)

శ్రీమతి . జి. కుతూహలమ్మ(వేపంజేరి)ః అధ్యక్షా, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మెమోరియల్ సొసైటీ, విశాఖపట్నం వారు బ్యాక్లాగ్ పోస్టుల గురించి పిటిషన్ను ఇచ్చారు. దీన్ని పిటిషన్ కమిటీకి పంపించి చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

( గౌరవ సభాపతికి అర్జీని సమర్పించారు.)

శ్రీమతి కొండా సురేఖ(శాయంపేట)ః అధ్యక్షా, ఇది రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ సలహా మండలి చైర్‌పర్సన్ త్రిపురాన వెంకటరత్నం గారు చేసిన అవకతవకలకు సంబంధించింది.

( గౌరవ సభాపతికి అర్జీని సమర్పించారు.)

శ్రీ పి. వీరయ్య (ములుగు)ః అధ్యక్షా, ఏటూరి నాగారం మండలం, రొయ్యూరు గ్రామానికి చెందిన మాజీ సర్పంచు గజ్జెల ఎల్లయ్యను నక్సల్స్ చంపారు. .-------------

( గౌరవ సభాపతికి అర్జీని సమర్పించారు.)

శ్రీ టి. జీవన్ రెడ్డి(జగిత్యాల)ః అధ్యక్షా, ఇది గౌరవ పంచాయితీరాజ్ శాఖా మంత్రిగారికి సంబంధించిన విషయం. ఇప్పుడే మిత్రులు సున్నం రాజయ్యగారు కూడా ఈ సమస్య గురించి ప్రస్తావించడం జరిగింది. ఇది స్పెషల్ మెన్షన్ కాబట్టి గౌరవ మంత్రివర్యులు నోట్ చేసుకున్నామని చెప్పకుండా దయచేసి స్పందించాలని కోరుతున్నాను. ఇప్పుడు ప్రభుత్వం రాష్ట్రంలో ఏర్పాటు చేసిన 21 వేల గ్రామ సచివాలయాలలో దాదాపు 8వేల కార్యదర్శుల పోస్టులు ఖాళీగా వున్నాయి. గ్రామ పంచాయితీలలో పని చేస్తున్న పార్ట్‌టైమ్ క్లర్క్స్, కారోబార్లు, తాత్కాలిక ఉద్యోగులు ఎవరైతే వున్నారో వారిని గ్రామ కార్యదర్శులుగా నియామకం చేయాలని అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ ప్రభుత్వానికి ఉత్తర్వులు ఇచ్చింది. తాత్కాలికంగా పని చేసిన ఉద్యోగులు, ఎన్ఎంఆర్ లను రెగ్యులరైజ్ చేయడానికి జీ.ఓ. నెం . 212 లో స్పష్టంగా మనకు ఆదేశాలున్నాయి. మీరు వాళ్లను రెగ్యులరైజ్ చేయకుండా అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ ఇచ్చిన ఉత్తర్వులకు విరుద్ధంగా మీరు హైకోర్టు పోవడమన్నది పేద కార్మికుల పట్ల ప్రభుత్వం యొక్క వ్యతిరేక చర్య అని చెప్పక తప్పదు. దయచేసి మీరు హైకోర్టులో వేసిన పిటిషన్‌ను విత్‌డ్రా చేసుకోండి. 8వేల గ్రామ పంచాయితీలలో ఖాళీగా వున్న పోస్టులను భర్తీ చేయడానికి ఇది ఉపయోగపడుతుంది. పంపు మెకానిక్స్‌ను, లస్కర్లను పెడుతున్నారు. గ్రామపంచాయితీ వ్యవస్థ పట్ల అవగాహన లేని వారికి అవకాశం కల్పిస్తున్నారు. ఈ పార్ట్‌టైమ్, తాత్కాలిక ఉద్యోగులు గడిచిన రెండు దశాబ్దాల నుంచి అదే గ్రామ పంచాయితీ వ్యవస్థలో పని చేస్తున్న సిబ్బంది కాబట్టి వీళ్లకు సమస్యల పట్ల అవగాహన వుంది, వీరు అర్హులు, పదవ తరగతి పాస్ అయి క్వాలిఫై అయ్యారు. ఈ వ్యవస్థలో వీళ్లను నియామకం చేయడం ప్రభుత్వ బాధ్యత. ట్రిబ్యునల్ ఇచ్చిన ఉత్తర్వులను అమలు చేయడానికి దయచేసి హైకోర్టులో వేసిన పిటిషన్‌ను విత్‌డ్రా చేసుకోవాలి. ఈరోజు రాష్ట్ర నలుమూలల నుంచి గ్రామ పంచాయితీలలో పని చేస్తున్న తాత్కాలిక ఉద్యోగులు వేలాది మంది పెద్ద సంఖ్యలో హైదరాబాదుకు తరలి వచ్చారు. పాజిటివ్‌గా ఒక నిర్ణయం తీసుకుని హైకోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌ను విత్‌డ్రా చేసుకుంటే ఇటు గ్రామ సచివాలయ వ్యవస్థను పటిష్టపరచడానికి అవకాశం వుంటుంది. అటు తాత్కాలిక ఉద్యోగులకు ఉద్యోగ భద్రత ఏర్పడుతుందని మనవి చేస్తున్నాను.

శ్రీ పోచారం శ్రీనివాసరెడ్డిః అధ్యక్షా, గ్రామ పంచాయితీలలో తాత్కాలికంగా, పార్ట్‌టైమ్‌లో పని చేస్తున్న ఉద్యోగస్తుల గురించి ప్రభుత్వం కూడా పరిశీలిస్తోంది. తప్పని సరిగా తగు సమయంలో తగు ఆదేశాలు ఇస్తామని తెలియజేస్తున్నాను.

శ్రీమతి హైమావతీ దేవి, శోభాః అధ్యక్షా, స్పెషల్ మెన్షన్ క్రింద నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను. రాష్ట్రంలో అక్షరాస్యతను పెంచడానికి ప్రభుత్వం కార్యక్రమాలు చేపడుతున్న నేపథ్యంలో, నిన్న

కర్నూలు జిల్లా, నందికొట్కూరులో జరిగిన సంఘటన కొంత మనస్తాపం కలిగిస్తోంది. ఈవిషయం హైయర్ ఎడ్యుకేషన్ మినిష్టర్‌గారికి సంబంధించింది. నిన్న నందికొట్కూరులో ఇంటర్మీడియేట్ పరీక్షలు వ్రాయడానికి 37 మంది గిరిజన విద్యార్థులు సుమారు 50, 70 కిలోమీటర్ల దూరం నుంచి అక్కడికి రావడం జరిగింది. అయితే కొంత ఆలస్యం కావడం వల్ల సిబ్బంది వారిని పరీక్షలు వ్రాయడానికి అనుమతించలేదు. అందులో కొంతమంది ఆందోళనకు దిగినప్పటికీ అధ్యాపకులు వారిని అడ్డుకోవడం జరిగింది. అయితే విషయాన్ని అక్కడ వున్న ప్రిన్సిపల్‌గారు జిల్లా కలెక్టర్‌కు, కన్వీనర్‌కు తెలియజేసిన తర్వాత, పరీక్షలు వ్రాయడానికి అడిషనల్ టైము ఇవ్వడానికి జిల్లా కలెక్టర్‌గారు అనుమతించడం జరిగింది. అప్పటికే 24మంది గిరిజన విద్యార్థులు వెనక్కి తిరిగి వెళ్లిపోవడం జరిగింది. ఈ 24 మంది గిరిజన విద్యార్థులను కూడా తిరిగి ఆ పరీక్ష వ్రాయడానికి అనుమతించ వలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను. గడివేముల మండల కేంద్రంలో పరీక్షలు వ్రాయడానికి సెంటర్ లేకపోవడం వల్ల ఇంతవరకు వాళ్లు రావలసి వచ్చింది. కాబట్టి వెంటనే అక్కడ కూడా ఒక ఎగ్జామ్ సెంటర్‌ను ఏర్పాటు చేయవలసిందిగా కోరుతున్నాను. అక్కడ వున్న అధ్యాపకులు కొంత దురుసుగా ప్రవర్తించడం వల్ల ఆ విద్యార్థులు తిరిగి వెళ్లిపోవడం జరిగిందని పేపర్లలో కూడా రావడం జరిగింది. కాబట్టి ఆ అధ్యాపకుల మీద కూడా చర్యలు తీసుకోవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కరణం రామచంద్రరావుః అధ్యక్షా, ఒక అరగంట ఆలస్యం అయినా వెంటనే కమీషనర్‌గారు, కలెక్టర్‌గారు చీఫ్ సూపరింటెండెంట్ గారి విజ్ఞప్తి మేరకు ఆ విద్యార్థులను పరీక్షలు వ్రాయడానికి అనుమతించడం జరిగింది. లోపల వున్న ఒక ఇన్విజిలేటర్ వ్రాస్తున్న పదమూడు మంది పిల్లలను అవతలికి తీసుకపోయిన మాట వాస్తవం . అతని మీద పోలీసు కంప్లెయింట్ లాడ్జ్ చేయడం జరిగింది. చర్యలు తీసుకోడానికి ఏర్పాటు చేస్తున్నాం, మొత్తం వివరాలు సేకరించి గౌరవసభ్యురాలికి పంపిస్తాను.

## 2002 – 2003వ సం. నకు ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్ ) గ్రాంట్ల కొరకు అభ్యర్థన

**అభ్యర్థన నెం.XXXIII (33) – అల్ప సంఖ్యాక వరాల సంక్షేమం**

**అభ్యర్థన నెం.XXX (30) – సాంఘిక సంక్షేమం**

**అభ్యర్థన నెం. XXXI (31) – గిరిజన సంక్షేమం**

**అభ్యర్థన నెం..XXXIV (34) – వికలాంగుల సంక్షేమం**

**అభ్యర్థన నెం. XXXII (32) – వెనుకబడిన తరగతుల సంక్షేమం**

**అభ్యర్థన నెం.XXXV (35) – మహిళా సంక్షేమం**

**SRI N. MD. FAROOQ:** Madam Speaker, I beg to move:

" That the Government be granted a sum not exceeding Rs.36, 61,35,000/- under Demand No.XXXIII (33) – Minorities Welfare. "

**SRI J.R. PUSHPA RAJ:** Madam Speaker, I beg to move:

" That the Government be granted a sum not exceeding Rs.642, 75, 37,000/- under Demand No.XXX (30) – Social Welfare. "

**SMT. M. MANIKUMARI:** Madam Speaker, I beg to move:

" That the Government be granted a sum not exceeding Rs.412, 51,96,000/- under Demand No.XXXI (31) – Tribal Welfare. "

“ That the Government be granted a sum not exceeding Rs.21, 68,35,000/- under Demand No.XXXIV (34) – Disabled Welfare. “

**SRI N. NARASIMHA RAO:** Madam Speaker, I beg to move:

“ That the Government be granted a sum not exceeding Rs.256, 86,32,000/- under Demand No.XXXII (32) – Backward Classes Welfare. “

**SMT. S. SARASWATHI:** Madam Speaker, I beg to move:

“ That the Government be granted a sum not exceeding Rs.394, 73,37,000/- under Demand No.XXXV (35) – Women and Child Welfare. “

**MADAM SPEAKER:** Demands moved. The cut motions from 368 to 459 are deemed to have been moved.

**MADAM SPEAKER:** The House is adjourned for ten minutes Tea break.

**(Then the House adjourned at 10.08 a.m., for ten minutes Tea break)**

టీ విరామానంతరం తిరిగ సభ ఉదయం గం. 10.20 ని.లకు సమావేశమయింది.

(గౌ. ఉప సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

MR.DEPUTY SPEAKER; Short Discussion on hike in property tax in the municipalities in the state.

## లఘు చర్చ

## రాష్ట్రంలోని అన్ని పురపాలక సంఘాలలోనూ ఆస్థిపన్నును హెచ్చించుటపై

శ్రీ ఆనం వివేకానంద రెడ్డిః అధ్యక్షా, మన రాష్ట్రంలోని దాదాపు 109 మునిసిపాలిటీలలో, వివిధ కార్పొరేషన్స్‌లో విచక్షణారహితంగా పెంచిన పన్నులను తగ్గించవలసిందిగా మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ముఖ్యంగా అసెంబ్లీ సమావేశాలు జరిగే సమయంలో ఈ విధంగా పన్నులు పెంచి, ఏప్రెల్ 1వ తేదీ నుంచి అమలు చేయడం అన్నది కనీసం కౌన్సిల్స్‌కు తెలియకుండా, వారి పర్మిషన్ లేకుండా చెయ్యడం నిరంకుశ, ప్రజాస్వామ్యరహితమైన చర్య అని మనవి చేస్తున్నాను. ప్రతి విషయంలోను సంస్కరణలు అమలు చేస్తామంటారు. సంస్కరణలు అమలు చెయ్యడం అంటే పన్నులు పెంచడమేనా అని నేను ప్రశ్నిస్తున్నాను. మేధావుల అభిప్రాయం ప్రకారం కూడా రిఫార్మ్స్ అంటే పన్నులు పెంచడం కాదు. పన్నులు కట్టే వారి సంఖ్యను పెంచాలి. ట్యాక్స్ కలెక్షన్స్ రేషనలైజ్ చెయ్యాలి అని మాత్రమే ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. అయితే ఈ రోజు ప్రభుత్వం చేసిన పని వల్ల పన్నుల శాతం బాగా పెంచారు. పన్నులు పెంచుతారు అంటే బాడుగకు ఉండే వారికి వారి యజమానులు బాడుగ పెంచే కార్యక్రమం ముందే చేస్తారు. ప్రభుత్వానికి అదనపు పన్నులు రాకుండానే అక్కడ పెంచేస్తారు. సంస్కరణలు తేవడం అనే విషయంలో మేము వ్యతిరేకం కాదు. సంస్కరణలు వచ్చి తీరాలి. కానీ సంస్కరణల విధానం ఏ రకంగా ఉండాలనేది ప్రభుత్వం ఖచ్చితంగా తెలుసుకోవలసిన అవసరం ఉంది. పన్నులు ఎగవేసే వారిని రెగ్యులరైజ్ చెయ్యాలి. మునిసిపాలిటీలలో ఉండే స్థలాలను ఆక్రమించుకున్న వారి మీద చర్య తీసుకోవాలి. వారి మీద పన్నులు వెయ్యడం, ఆ స్థలాలకు మార్కెట్ రేటు కట్టించడం వంటి చర్యలు తీసుకోవాలి. దాని వల్ల మునిసిపాలిటీలకు కొన్ని కోట్ల రూపాయల ఆదాయం వస్తుంది. అసెస్‌మెంట్ కానివి అసెస్ చేయించాలి. ఆ రకంగా ఆదాయ వనరులు పెంచుకోవాలి కానీ ప్రజలు దొరికారని వారి మీదనే భారం వెయ్యడం సమంజసమైన విషయం కాదు. ఉదాహరణకు హైదరాబాదులో కమీషనర్ మహంతిగారు సెల్ఫ్ అసెస్‌మెంట్ విధానం ప్రవేశపెట్టారు. దాని వల్ల ఎంత ఆదాయం వచ్చిందో ప్రభుత్వానికి తెలుసు. ఏప్రెల్ 1వ తేదీ నుండి ప్రజల మీద మరింత భారం మోపుతున్నారు. దీని వల్ల కట్టే వారి సంఖ్య తగ్గుతుంది. కరప్షన్ పెరుగుతుంది. పన్నులు కట్టేవారి సంఖ్యను పెంచుకోవాలి. ఎగవేసే వారిని ప్రోత్సహించరాదు. పన్నులు కడుతున్న వారికి సరైన సదుపాయాలు మనం కల్పిస్తున్నామా, లేదా అనేది కూడా ఒక్కసారి ప్రశ్నించుకోవాలి.

ఉ 10.30

వీధి దీపాలు ఎక్కడా లేవు. కొళాయిలలో నీళ్లు లేవు. శానిటేషన్ సరిగా లేదు. అథవా రోడ్లు వేస్తే దానికి 30 శాతం మనం కలక్టు చేస్తున్నాము. కాలువలు ఏమైనా కట్టిస్తే దానికి కూడా ప్రజల భాగస్వామ్యం అని చెప్పి 30 శాతం మనం కలక్టు చేస్తున్నాము. అందుకని వారే రోడ్లు వేసుకుని, వారే కొళాయిలు వేసుకునేట్లయితే మునిసిపాలిటీలకు ఎందుకు పన్ను కట్టాలి అని ప్రశ్నిస్తున్నాను. ఇదే కాకుండా రేపు రాబోయే రోజులలో ప్రొఫెషనల్ టాక్స్, డ్రైనేజ్ టాక్స్, వాటర్ టాక్స్ కూడా పెంచబోతున్నారు. ఈ పన్నులు అన్నీ కట్టేది ఒక్కడే.. అదే విధంగా పెరిగితే దాదాపు 400 శాతం ప్రజల మీద భారం పడబోతోంది. 1990 లో పన్ను నిర్ధారణ చేసి రూలు 7 5 డి ప్రకారం చూస్తే "మున్సిపల్ కౌన్సిల్‌లో మారుతున్న రేట్లకు గల అంశాల విషయంలో స్థానిక పరిస్థితులను దాని వల్ల లెక్కలోకి తీసుకున్న ఆ మునిసిపల్ ప్రాంతాలలో అనుభవం కమిషనర్ అట్లు మునిసిపల్ కౌన్సిల్‌ను అనుసరించి రేట్లను కూడా నిర్మాణానికి వినియోగించిన మంచి నాణ్యత కలిగిన కలప, పని తనం వ్యయం దృష్టిలో ఉంచుకుని మంచి ఫ్లోరింగ్‌ను బట్టి కేవలం 10 శాతం మాత్రమే పెంచవచ్చు " అని ఈ రూలులో ఉంది. 1990 లో7 5 డి ప్రకారం పృతి పన్ను వసూలులో కూడా అసమగ్రతలను ఇక నుంచి మునిసిపల్ సిబ్బంది నిర్వహించిన వాటిని అన్నిటిని రెగ్యులరైజ్

చేయమన్నారు. నిర్వహించకూడదు అన్న దానిలో డైరెక్టర్ గారు దాదాపు 3-1-2002 లో ఉత్తరువులు జారీ చేశారు. ప్రొఫెషనల్ టాక్స్ కట్టే దానికి వివిధ వృత్తులలో పన్ను కట్టేవారిని రెగ్యులరైజ్ చేసి వారి యొక్క లిస్టు కమర్షియల్ టాక్స్ వారికి సమర్పించమని చెప్పడం జరిగింది. కానీ అది ఈ రోజు వరకు అమలు జరగలేదు. ఇటువంటివి ఎన్నో రిఫామ్స్ ఉంటే, రెగ్యులరైజేషన్ ఉంటే వాటిని విస్మరించి కేవలం ప్రజల మీద పన్నుల భారం మోపే పద్ధతి మానుకోవాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. దాదాపు 5.2.2002 లోపల ఈ కార్యక్రమం పూర్తి చేయమన్నారు. కానీ అది ఈరోజుకు కూడా చేయలేదు. ఈ రూల్సు అనుసరించి ఎటువంటి పరిస్థితిలో పన్నులు పెంచడానికి వీలు లేదు. అలా పెంచడం అన్నది మాత్రం చాలా అమానుషమైన చర్య. ఆదాయం పెంచుకోవడానికి ఎన్నో మార్గాలు ఉన్నాయి. వాటిని కూడా సూచిస్తాను. మీరు ఆదాయం పెంచుకోవద్దు అనడం లేదు. మేము కోరేది అమానుషంగా ప్రజలను హింసించవద్దు. వారి యొక్క ఆస్థులను సరయిన విధానంలో చూపించకపోవడం తప్పు అని తెలియజేస్తున్నాను. డిఓటి ట్రేడర్స్‌ను పెంచుకోవడానికి అవకాశం ఉంది. షాప్ రూమ్స్‌ను పెంచుకోవడానికి అవకాశం ఉంది. అడ్వర్టయిజ్‌మెంట్ టాక్స్ ఈ రోజుకూ సరిగా కలక్షన్ లేదు. దానిని పెంచుకునే దానికి అవకాశం ఉంది. లే ఔట్ ఫీజు ఈరోజుకూ సరిగా కలక్టు చేయడం లేదు. అదే విధంగా అసెస్ చేయని ఇళ్లు ఎన్నో ఉన్నాయి. దాదాపు లక్ష రేషన్ కార్డులు ఉంటే కేవలం 40 వేల ఇళ్లకు మాత్రమే పన్ను వేసే పద్ధతి ఉంది. వాటిని రెగ్యులరైజ్ చేయాలి. కాని ఆ విధంగా పాలకులు కాని, పురపాలక సంఘంలో ఉండే పాలకులు కాని, అధికారులు కాని అవినీతి కార్యక్రమాలకు లోనయ్యి వీటిని అన్నిటినీ సరిగా అసెస్ చేయకపోవడం వల్ల ఈ రోజు ఈ పరిస్థితి ఏర్పడిందని తెలియజేస్తున్నాను.

ప్రభుత్వం వారు ఒక జీఓ ఇస్యూ చేశారు. జనరల్ రివిజన్ అంటే పన్నులు పెంచడం కోసం అని అన్వయించుకోకూడదు. అది సరి కాదు. అసెస్‌మెంట్ పుస్తకాలు ఉంటే మార్పులు చేర్పులు వగైరా చేయడం అని జీఓ ఆర్‌టి నెంబర్ 509, ఎమ్ఏ, డేటెడ్ 2.9.1961 లో రిలీజ్ చేశారు. వీటిని అన్నిటినీ కూడా పరిగణనలోకి తీసుకుని చేయవలసింది పోయి, ప్రభుత్వం ఏక పక్షంగా ప్రజల మీద భారం మోపారు. అలాగే పురపాలక సంఘాలలో అవినీతి అధికంగా పెరిగింది. అధికారులలో కాని, పాలకులలో కాని ఎవరి మీద చర్య ఎప్పుడూ ప్రాపర్‌గా తీసుకోవడం లేదు. ఏదైనా అడిగితే ఎటువంటి వారి పైన అయినా సరే మేము చర్య తీసుకుంటాము, ఎవరినైనా సరే మేము శిక్షిస్తాము, మా పార్టీ వారైనా సరే శిక్షిస్తాము అంటున్నారు కాని ఏ ఒక్కరి మీదా ఈరోజు వరకు కూడా ఎటువంటి కఠిన చర్య తీసుకున్న దాఖలాలు ఈ రాష్ట్ర ప్రభుత్వం చేయలేదు. 74 ఎమెడ్‌మెంట్ ప్రకారం ఫైనాన్స్ కమీషన్ రికమెండేషన్స్ పురపాలక సంఘాలలో అమలు కావడం లేదు. రాజ్యాంగ పరంగా ఇచ్చిన అధికారాలు, పాలనా వ్యవహారాలు కౌన్సిల్‌కు ప్రధమ స్థానం ఉండాలి. ఈ రోజు రాష్ట్ర ప్రభుత్వం సెక్షన్ 81 క్రింద పన్ను విధింపు కౌన్సిల్ తీర్మానం ద్వారా నిర్ధారించబడవలెను అని పేర్కొనబడింది. మునిసిపల్ యాక్ట్‌లో మరియు సెక్షన్ 4 క్రింద అధికారాల వర్గంలో ప్రధమ స్థానం కౌన్సిల్, ద్వితీయ స్థానం మునిసిపల్ ఛైర్మన్, మూడవ స్థానం కమీషనర్, నాల్గవ స్థానం డివిజన్ ఛైర్మన్ ఈ విధంగా నిర్ధేశించబడింది. ఆ విధంగా నిర్దేశించబడిన వారిని పక్కన పెట్టి మూడవ స్థానంలో ఉన్న క మీషనర్‌ని తీసుకు వచ్చి ఈ కార్యక్రమాన్ని చేయమని చెప్పడం మాత్రం అసమంజసం. ఈనాడు పరిస్థితిని చూస్తే 10.1.2002 న ఒక మెమోరాండం పురపాలక కార్యాలయం నుంచి వ చ్చింది. గత 5 సంవత్సరాల కాలంలో రివిజన్ చేయని మునిసిపాలిటీలు మాత్రం రివిజన్ చేయమని డైరెక్షన్ ఇవ్వడం అయింది. ప్రతి కమిషనర్ ఈ విషయం కౌన్సిల్ వారి ముందు ఉంచి వారి నిర్ణయం తీసుకుని చేయాలని ప్రభుత్వం యొక్క మెమోరాండంలో సారాంశం. దాని తరువాత 16.1.2002 న 918/2002 లో డిఎమ్ఏ గారి యొక్క సర్క్యులర్‌లో కౌన్సిల్ వారి అత్యవసర సమావేశం ఏర్పాటు చేసి రివైజ్ చేసిన రేట్లను వారి ముందు ఉంచవలసిందిగా కోరడం అయింది. తదుపరి 7.2.2002 న సర్క్యులర్‌లో ప్రతిపాదించిన రేట్లను కాని, ఖాయపరచిన రేట్లను గాని, కౌన్సిల్ వారి ముందు ఉంచవలసిన అవసరం లేదని తెలియచెప్పడమైనది. ఒక నెలలో దాదాపు మూడు రకాల ఆదేశాలను ప్రభుత్వం వారు పురపాలక సంఘాలకు పంపించడమైనది. అదే విధంగా స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ యొక్క రిపోర్టు ఉంది. దాదాపు 1994లో వచ్చిన రిపోర్టు మటుకు ఈ రోజువరకు కూడ రాష్ట్ర ప్రభుత్వం తొక్కి పట్టడం జరిగింది. స్థానిక సంస్థల యొక్క అస్తిత్వాన్ని అణగదొక్కాలనే అభిప్రాయంతో స్టేట్ ఫైనాన్స్ కమీషన్ రిపోర్టును ఈ రోజు వరకు అమలు చేయకుండా చేయడం జరిగింది. రాష్ట్ర

రెవిన్యూలో 139.224 శాతం స్థానిక సంస్థలకు కేటాయించిన సొమ్ము మాత్రం పెరుగుతన్నది. ఫర్ ఎక్జాంపుల్ 1992-93 లో రు.221.88 కోట్ల నుంచి ఈ రోజు 2001-2002 లో రు.933.3 కోట్లకు పెరిగింది. అంతే కాదు ఆనాడు ఎక్కడైతే రు.221.88 కోట్లు వస్తున్న దాని ప్రకారం ఈరోజు 58.37 లక్షలు కాంపెన్సేషన్ మునిసిపాలిటీలకు ఇస్తున్నారు. కాని ఫైనాన్స్ కమీషన్ రు.27.20 కోట్లు రికమెండ్ చేసింది. కాని అది ఈ రోజు వరకు కూడా అమలు కాలేదు. మలేరియా గ్రాంట్స్, మాతా, శిశు సంక్షేమం గ్రాంట్, కరవు భత్యం పెన్షన్స్‌కు సంబంధించిన గ్రాంట్స్ కూడా ఈ రోజు పురపాలక సంఘానికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావడం లేదు.

ఉ. 10-40

అదే విధంగా కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే నిధులు ఎస్. జి.ఎస్.ఆర్.వై. మరియు ఎన్.ఎస్.డి.పి. నిధులు దాదాపు రెండు సంవత్సరాలు, మూడు సంవత్సరాలు ఆలస్యంగా పంపిస్తున్న గ్రాంట్లు మనం పురపాలక సంఘాలకు విడుదల చేస్తున్నాము. కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వానికి ఇచ్చినప్పటికి కూడా అవి మన ప్రభుత్వం దగ్గర మాత్రమే వుంచుకోవలసిన అవసరం ఎందుకు వచ్చింది? ఈ రోజుకు కూడా విడుదల కాని పరిస్థితులు వున్నాయి. రోడ్ ట్యాక్స్ ఎన్ని సంవత్సరాల నుంచి ప్రభుత్వం దగ్గర పెండింగ్‌లో వున్నది? ఎన్ని సంవత్సరాల నుంచి ప్రభుత్వం ఇవ్వవలసిన బకాయిలు వున్నాయి?

అదే విధంగా ఎంటర్‌టైన్‌మెంట్ ట్యాక్స్‌లో ఇచ్చే రాయితీలు – ఎన్నికల సమయంలో మన ప్రచారం కోసం సినిమా యాక్టర్లను, సినిమా దర్శకులను ఉపయోగించుకుని వాళ్లకు, ఆ కోటీశ్వరులకు లేనిపోని రాయితీలను ఈ ప్రభుత్వం ఇచ్చింది. ఆ రాయితీలను కూడా పురపాలక సంఘాలు భరించాలని చెప్పడం చాలా అన్యాయమైన విషయం. పర్ క్యాపిటా గ్రాంట్ కొన్ని సంవత్సరాల నుంచీ ఎందుకు పెండింగ్‌లో వున్నది? అదే విధంగా టెన్త్ ఫైనాన్స్ కమీషన్ కాలం ఈ రోజుకు అయిపోయింది. ఎన్ని సంవత్సరాల నుంచో టెన్త్ ఫైనాన్స్ కమీషన్ ద్వారా రావలసిన డబ్బులు ఇంకా పురపాలక సంఘాలకు చేరలేదు. దీనిని ఒక్కసారి ఆలోచించాలని కోరుతున్నాను. ఈ రోజు లెవెన్త్ ఫైనాన్స్ కమీషన్ వచ్చింది. టెన్త్ ఫైనాన్స్ కమీషన్‌కే దిక్కు లేనప్పుడు ఇక లెవెన్త్ ఫైనాన్స్ కమీషన్ ఏ విధంగా ప్రారంభమవుతుందని నేను మనవిచేస్తున్నాను. ఎన్నో రకాల గ్రాంట్లు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయవలసి వుంటే అది సంవత్సరాలు, సంవత్సరాలు బాకీ వుంటూ వుంటే ఏ విధంగా పురపాలక సంఘాలు ఆర్థికంగా పరిపుష్టి చెందుతాయో ఒక్కసారి ఆలోచించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఈ గ్రాంట్లు రిలీజ్ చేసి వుంటే ఇవాళ పురపాలక సంఘాలు ఆర్థికమైన ఇబ్బందులకు ఖచ్చితంగా లోను కావు. రాష్ట్ర ప్రభుత్వం గ్రాంట్లు రిలీజ్ చేయకుండా కేవలం హౌస్ ట్యాక్స్, ప్రజలుకట్టే పన్నుల మీదనే ప్రభుత్వం ఆధారపడాలని చెప్పడం అసమంజసమైన విషయం. పురపాలక సంఘాలు ఎవరు కావలసినది వాళ్లు మీరే చేసుకోండి, మీ సౌకర్యాలు మీరే ఏర్పాటు చేసుకోండని చెప్పడం, పురపాలక సంఘాలలో వుండే ఉద్యోగస్తులను మీ జీతాలను మీరే సంపాదించుకొమ్మని చెప్పడంతో ప్రజల పొట్టలు కొడుతున్నారని మనవిచేసుకుంటున్నాను.

ఈ రోజు అతి ముఖ్యమైన విషయం ఎ.పి. ట్రాన్స్‌కో వాళ్లు చేసేది వ్యాపారం. వాళ్లకు ఎగ్జంప్షన్ ఎందుకు ఇచ్చారు? పురపాలక సంఘాలు ప్రజల సంక్షేమం కోసం వీధి దీపాలు వేయడం జరిగింది. త్రాగు నీటిని అందించడానికి విద్యుచ్ఛక్తిని ఇవ్వడం జరుగుతున్నది. వాటికి కూడా కమర్షియల్ రేట్లు పెట్టడం అనేది ఎంతవరకు సమంజసం అనేది ఒక్కసారి ఆలోచించండి. ఎ.పి. ట్రాన్స్‌కో వాళ్లు పురపాలక సంఘాల రోడ్లలో వేసే పోల్స్‌కు ఏ రోజైనా ట్యాక్స్ కట్టారా? వాటికి ప్రభుత్వం ఎందుకు ఎగ్జంప్షన్ ఇచ్చిందని అడుగుతున్నాను. అదే విధంగా వారు పెట్టే ట్రాన్స్‌ఫార్మర్స్ ఏ విధంగా వున్నాయి? ట్రాన్స్‌ఫార్మర్స్ ఎందుకు ఆ విదంగా హరికి సంబంధం లేకుండా మున్సిపాలిటీ స్థలాల్లో పెట్టడం జరిగింది. సబ్ స్టేషన్స్ అన్నీ కూడా పురపాలక సంఘాల స్థలాల్లో వుంటాయి. వాటికి ట్యాక్స్ లేదా? వాటికి ఎందుకు ట్యాక్స్ వేయడం లేదు? ట్రాన్స్‌కో వాళ్లు ఇచ్చే కరెంట్‌కు పురపాలక సంఘాలేమో మోయలేని భారంగా ఈ రోజు తయారయ్యాయని మనవిచేస్తున్నాను. ఉచితంగా ఇచ్చే త్రాగు నీటికి, ఉచితంగా వీధి దీపాలకు ఏ విధంగా మీరు కమర్షియల్ రేట్లు పెట్టారో ఒకసారి ఆలోచించవలసిందిగా కోరుకుంటున్నాను. ఈ రోజు ఈ

పన్నులు తగ్గించడనే మాట కేవలం ప్రతిపక్షాలది మాత్రము కాదు. పురపాలక సంఘంలో వున్న మీ పార్టీ మున్సిపల్ ఛైర్ పర్సన్స్, కౌన్సిలర్స్, మీ పార్టీ కార్యకర్తలు అందరు కూడా రెజల్యూషన్ పాస్ చేసి మీకు పంపించడం జరిగింది. ఒకసారి పరీక్షించుకోవలసిందిగా నేను కోరుతున్నాను. ఇది మా అవేదన మాత్రమే కాదు. ప్రజల యొక్క ఆవేదన ప్లస్ ముఖ్యంగా మీ మున్సిపల్ ఛైర్ పర్సన్స్ ఈ రోజు ఉద్యమాలు చేస్తున్నారు. నిరాహార దీక్షలు చేస్తున్నారు. బందులు చేయడానికి సిద్ధ పడుతున్నారు. ఇలాంటి పరిస్థితులలో ఈ రోజు మనందరం కూడా వున్నామని మనవిచేస్తున్నాను. ఇదే విధంగా మీరు పిన్నుల పెంచడం అనేది మాత్రం జరిగితే ప్రజలు ఖచ్చితంగా ఉద్యమిస్తారని మనవిచేస్తున్నాను. గతంలో ఆంధ్రుల యొక్క భోజుడు గుగ్గిల గోపాలకృష్ణయ్యగారు చేసిన చీరాల- పేరాల మున్సిపాలిటీలో చేసిన పన్నుల నిరాకరణోద్యమరలాంటి ఉద్యమాలు ఈ రోజు ఆంధ్ర రాష్ట్రంలో రాబోతున్నాయని మీకు మనవిచేస్తున్నాను. పన్నుల భారం రద్దు చేయాలని మాత్రం అందరు కోరడం జరుగుతుంది. అదే విధంగా పన్నులు కట్టవద్దనే మాట పంపించే అవసరం వస్తుందని మనవిచేస్తున్నాను. ఈ పన్నులు పెంచకుండా వుండే దానికి 5 సంవత్సరాల కాల వ్యవధి పెట్టడం జరిగింది. 5 సంవత్సరాల కాల వ్యవధిలో ఆల్‌రడీ ఒక్కసారి పెంచినాము. జి.ఓ.ఎం.ఎస్.నెం. 159, తేదీ 1-4-2000 నుంచి వీటన్నిటిని రెగ్యులరైజ్ చేసినాము. ఈ పన్నులన్నిటిని కూడా వివరంగా సర్వే చేసి జనరల్ రివిజన్‌లాగా చేయమని ఆ రోజు మౌఖికమైన ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఆ రోజు దాదాపు 90 శాతం మున్సిపాలిటీలలో ఈ ఎసెస్‌మెంట్ అన్నీ కూడా రీ రెగ్యులరైజ్ చేయడం జరిగింది. వీటన్నిటిని దృష్టిలో పెట్టుకుని ఇలాంటి పరిస్థితులలో రాష్ట్ర ప్రభుత్వం ప్రజల మీద భారం పెట్టకుండా వుండే దానికి ప్రయత్నం చేయమని ప్రభుత్వాన్ని కోరుతూ ఖచ్చితంగా పన్నులు కట్టే వారి సంఖ్యను పంచుకోండి కానీ పన్నులు వేసే మొత్తాన్ని మాత్రం ప్రజల మీద వేయవద్దని మాత్రం మనవిచేసుకుంటున్నాను. అదే విదంగా రిఫార్మ్స్ అంటే పన్నులు పెంచడమనే మైండ్‌సెట్ మీలో పోవాలని నేను ఆకాంక్షిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

డా. ఎం.ఎస్. పార్థసారథి (కదిరి):- అధ్యక్షా, ఈ రోజు మున్సిపాలిటీ గురించి ఒకసారి ఆలోచన చేస్తే ఎవ్వరైనా చాలా మురికిగా వుండే వారిని తిట్టవలసి వస్తే ఒరే మున్సిపాలిటీ అని పిలిచే పరిస్థితి దాదాపుగా రాష్ట్ర వ్యాప్తంగా వున్నదని విజ్ఞప్తి చేస్తున్నాను. పన్నుల పెంపు పేరుతో ఈరోజు జరుగుతున్న కార్యక్రమాలు మాత్రం యావత్ ప్రజానీకం నుంచి కూడా వ్యతిరేకత వస్తున్న విషయాన్ని గుర్తించవలసిన అవసరం వున్నది. దీనికి ముఖ్యమైన కారణం ఇంతవరకు కడుతున్న పన్నులకు సరైన ప్రతిఫలాన్ని ప్రజలు అందుకోవడం లేదు కాబట్టి మేము ఎంత పన్నులు కట్టినా సరైన సౌకర్యాలు వుండబోవనే ఆలోచనా విధాం ప్రజలలో వున్నది కాబట్టి పన్నుల పెంపుదల మీద పూర్తి వ్యతిరేకత వున్నది కాబట్టి ఈ పన్నులలో హేతుబద్ధత వుండాలి. అలాగే పన్నుల యొక్క అమలులో నాణ్యత వుండాలి. అది జరిగినప్పుడు మాత్రమే ఈ సమస్యకు పరిష్కారం వస్తుంది. పన్నుల పెంపుదల అధికారులకు పెద్ద వరంలాగా వున్నది. మొన్న ధర్మవరం మున్సిపాలిటీకి సంబంధించి రూ. 5,000 వున్న ట్యాక్స్‌ను రూ.28,000 పెంచి, రూ. 20,000 లంచం తీసుకుని కేవలం రూ. 5,600 కే ట్యాక్స్ వేశారు. ఏ ప్రకారం మీరు రూ. 28,000 పెంచారనే దానికి సంబందించి మాత్రం అడిగే ప్రశ్న లేదు. అక్కడ వుండే ఛైర్మన్‌ను దాని గురించి అడిగితే కమీషనర్ ఇష్టం వచ్చినది చేయవచ్చు. దానిలో హేతుబద్ధత లేదు. పరిషారం లేదనే ఆలోచన చే విధానం అధికార యంత్రాంగంలో వున్నది. ఇష్యూ ఒకటి, రెండు కాదు. ధర్మవరం మున్సిపాలిటీ ఒక్క ఉదాహరణ తీసుకుని వస్తే ఆ యొక్క దానిలో రూ. 600 ట్యాక్స్ వుంటే రూ. 4,000 ట్యాక్స్ వేశారు. మరి మధ్యలో ఏమి మతలబ్ జరిగిందో తెలియదు. రూ. 670 వేశారు. ఇలాంటి అధికారులకు శిక్ష వేసినప్పుడు, కఠినమైన చర్య తీసుకున్నప్పుడు మాత్రమే పిన్ను నేరుగా ప్రభుత్వానికి వస్తుంది తప్ప ఈ రోజు పన్ను పెంపుదల పేరుతో పన్నులు పెరగడం లేదు. అధికారుల యొక్క అవినీతి పెరుగుతోంది.

ఉ. 10. 50

అధికారులలో లంచగొండితనం పెరుగుతోంది తప్ప , ప్రభుత్వానికి అదనపు ఆదాయం రాలేదనే విషయం గుర్తు వుంచుకోవాలి. జోనల్ వ్యవస్థను ఎవరు తయారు చేస్తారో అర్థంకావడం లేదు. కదిరి ప్రాంతంలో బస్‌స్టాండ్ నుండి కోర్టు వరకు ఒకటే జోన్ అన్నారు. కోర్టు ముందు ఆటోలు కూడా సరిగా తిరగవు. కానీ అక్కడ కూడా కమర్షియల్ రేట్ అప్లయ్ అవుతుంది.

బస్‌స్టాండ్ ప్రాంతంలో రోజుల లక్షల రూపాయల వ్యాపారం జరుగుతుంది. లక్షల రూపాయల వ్యాపారం జరిగే చోట ఒకటే ట్యాక్స్, మనుషులు కూడా సరిగా తిరగని చోట ఒకటే ట్యాక్స్ వసూలు చేస్తున్నారు. జోనల్ సిస్టమ్ అసంబద్ధంగా వుంది. యావత్ ప్రజానీకం ప్రభుత్వాన్ని నిలదీసే పరిస్థితి వస్తుంది. పన్నులను రెంట్ ఆధారంగా వేయవలసి వుంటుంది. వేల రూపాయల అద్దె వచ్చే చోట ఒకే పన్ను, వందల రూపాయల అద్దె వచ్చే చోట వొకే పన్ను జోనల్ సిస్టంవల్ల వేస్తున్నారు. ఆ విధానాన్ని సరిదిద్దుకోవాలి. వ్యాపార సముదాయాలలో ఒక నెల అద్దె పన్ను అనే పరిస్థితి వుంది. అందులో కూడా అవినీతి జరుగుతోంది. రు. 4000 అద్దె తీసుకుంటున్నా రు. 500 మాత్రమే తీసుకుంటున్నట్లుగా చూపించే విధానం వుంది. ఎవరయినా సరే త్రూ బ్యాంక్ రెంట్ తీసుకోవాలని ఒక చట్టం తీసుకువస్తే బాగుంటుంది. ఇంట్లో రెంట్‌కు వున్న వ్యక్తి రెంట్‌ను ఒక ఖాతాలో జమచేస్తే , అందులో నుంచే మునిసిపల్ ట్యాక్స్ వసూలు చేసే విధానం వుంటే, అవినీతికి అవకాశం వుండదు. వివేకానందరెడ్డి గారు చెప్పిన అనేక విషయాలు వాస్తవాలు అధ్యక్షా. మునిసిపాలిటీకి రావలసిన పన్నులు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల గ్రాంట్‌లు సక్రమంగా వస్తే మునిసిపాలిటీలు ఖచ్చితంగా అభివృద్ధిచెందుతాయి. అందుకోసం దీనికి సంబంధించి ప్రభుత్వం ఖచ్చితమైన చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను. మొన్న ఈ మధ్య కదిరి మున్సిపాలిటీలో ఒక స్వచ్ఛంద సంస్థ ద్వారా వీధులలోని మురికిని తీసివేసే కార్యక్రమాన్ని చేపట్టారు. ఒక్కొక్క ఇంటినుండి కేవలం రు. 5 మాత్రమే వసూలు చేస్తున్నారు. ఒక వీధిలో 200 ఇళ్లు వుంటే, కేవలం రు. 1000 చెల్లించడం ద్వారా వీధిమొత్తం పరిశుభ్రపడే పరిస్థితి వుంది. ఆ స్వచ్ఛంద సంస్థకు అనేక ప్రశంసలు కూడా వచ్చాయి. రోడ్డుకు నలుగురు మునిసిపాలిటీ వర్కర్స్ వుంటున్నారు. వారి జీతభత్యాలు నెలకు రు. 12 వేలవరకు వుంటుంది. రు. 12000 తో జరిగేపని స్వచ్ఛంద సంస్థ ద్వారా కేవలం రు. 1000కే జరుగుతోంది. దీన్ని బట్టి అధికార యంత్రాంగం యొక్క నిర్లక్ష్యం, అవినీతి ఎంతగా పాదుకుపోయి వుందో అర్థం అవుతుంది. నాకు తెలిసినంతవరకు మునిసిపాలిటీలలో రు. 7000 నుండి రు. 8000 వరకు జీతం తీసుకుంటున్న స్వీపర్స్ , వారు పని చేయడం లేదు. వారి తరఫున నెలకు రు. 500 చెల్లిస్తే ప్రాక్సీ మెంబర్స్ పనిచేస్తున్నారు. ఈ పరిస్థితులను ఆలోచించి రాబోయే రోజుల్లో స్వచ్ఛంద సేవా సంస్థలను, యువక సంస్థలను ప్రోత్సహించడం ద్వారా , ఆయొక్క పరిసర ప్రాంతాలను శుభ్రపరచుకోవలసిన అవసరం వుంది.

ఈనాడు ప్లింత్ ఏరియాకు సంబంధించి కూడా అనేక అపోహలు వున్నాయి. ఒక బిల్డింగ్‌కు గతంలో సర్వే చేస్తే 100 అడుగుల ప్లింత్ ఏరియా వుంటే, ఐదు సంవత్సరాల తరువాత 150 అడుగుల ప్లింత్ ఏరియా ఉన్నట్లుగా చూపుతున్నారు. నాకు తెలిసి చెట్లు పెరుగుతాయి తప్ప బిల్డింగ్‌లు పెరగవు. ఆ బిల్డింగ్‌కు అటువైపు ఇటువైపు బిల్డింగ్స్ వుండి, ముందువైపు రోడ్డు వుంది. వెనకాల ఈయొక్క ఇల్లు వుంది. అటువంటి పరిస్థితిలో గతంలో ఎసెస్ చేసినప్పుడు 100 అడుగుల ప్లింత్ ఏరియా వుండి, తరువాతి ఎసెస్‌మెంట్‌లో 150 అడుగులు ఎక్కడినుండి వస్తుంది? ట్యాక్స్ ఎక్కువ చేసి, మరలా తగ్గించడానికి బేరాలు సాగిస్తారు. ఈ ప్రాసెస్‌లో మధ్య దళారీలు వస్తారు. అటువంటి అధికారులపైన కఠినచర్య తీసుకుంటే తప్ప మధ్యదళారీ వ్యవస్థ పోదు, ప్రభుత్వానికి మంచి పేరు రాదు అని చెబుతున్నాను. పన్నుల ఎసెస్‌మెంట్‌కు సంబంధించి మున్సిపాలిటీ మాత్రమే కాకుండా , స్వచ్ఛందసంస్థలు కూడా పాలుపంచుకున్నప్పుడు మాత్రమే అవినీతి అంతమవుతుంది. ఉచిత సేవలు అందించే అనేక ఆర్థిక సంస్థలు , దేవాలయాలు, పాఠశాలలు, సేవాసంస్థలు, విద్యాసంస్థలు వున్నాయి. వాటికి కూడా వాణిజ్య సముదాయానికి వేసే విధంగా ట్యాక్సులు వేయడం భావ్యం కాదు. వాటికి ఎగ్జమ్షన్ యివ్వవలసిన అవసరం వుంది. స్వచ్ఛంద సంస్థలు సేవాతత్పరతతో ముందుకువస్తే వాటిపై కమర్షియల్ సముదాయాలకు వేసే విధంగా పన్ను వేయడం మంచిది కాదని తెలియజేస్తున్నాను. పన్నులు హేతుబద్ధంగా వుండడమే కాకుండా, వచ్చిన పన్నులు కూడా సద్వినియోగం అవుతాయనే నమ్మకం ప్రజలకు కలగడానికి మునిసిపాలిటీలు తగు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, మంత్రిగారు యిచ్చిన వివరణను ఒకసారి పరిశీలిస్తే, అది చాలా సత్యదూరంగా వున్నట్లుగా అర్థం అవుతుంది. అధ్యక్షా, పేరా 5లో '' గత 9 సంవత్సరాలలో ఈ సర్వీసులను సమకూర్చే ఖర్చు, జీతాలు, విద్యుత్ టారిఫ్‌లో పెరుగుదల, పనిముట్ల ధరలు, ఇతర నిర్వహణ ఛార్జీలలో పెరుగుదల మూలంగా, గణనీయంగా ( రెట్టింపుకంటే

ఎక్కువగా) పెరిగింది. కనీస వ్యయానికి, లభిస్తున్న రాబడికి మధ్య తేడా పెరగడానికి యిది కారణమయింది'' అని అంటున్నారు. '' దేశమంటే మట్టికాదోయ్, దేశమంటే మనుషులోయ్'' అన్నారు గురజాడ గారు. ప్రజలకు సంబంధించిన ఆదాయం పెరిగిందా? వారికి లభిస్తున్న కనీస సౌకర్యాలు పెరిగాయా? మీరు యిస్తున్నటువంటి రాయితీలు పెరిగాయా? వినియోగఛార్జెస్, పన్నులు వసూలు చేస్తున్నారు. మునిసిపాలిటీ వారు ఎక్కడ వాహనం పెడితే అక్కడ పన్ను వసూలుచేసే పరిస్థితికి వచ్చారు. ప్రభుత్వ వ్యయం పెరిగినందున పెంచినట్లుగా చెబుతున్నారు. ఇది ప్రభుత్వం చెబుతున్న మాట కాదు. ఇది ప్రజల కోసం వున్న ప్రభుత్వం . దాని ఆదాయమార్గాలు పెరగడం కోసం తీసుకున్న చర్యలను పరిశీలిస్తే దయనీయంగా వున్నాయి. రు. 250 కోట్ల నుండి రు. 350 కోట్లవరకు మీరు వేసే భారం పడుతుంది. మీరు యిచ్చిన లెక్కల ప్రకారం పరిశీలిస్తే ఒక అంశం విశదం అవుతుంది. 103 మునిసిపాలిటీలలో 57 మునిసిపాలిటీలను ఒక పబ్లిక్ సంస్థవారు సర్వే చేయడం జరిగింది. ఆసర్వేను బట్టి ఇంతకుముందు వసూలు చేస్తున్నది, యిప్పుడు వసూలు చేస్తున్నది స్పష్టంగా అర్థం అవుతుంది. ఇది చాలా యిర్రేషనల్‌గా వుంది. తూర్పుగోదావరి జిల్లాలోని ఒక మున్సిపాలిటీలో గతంలో రు. 8 కోట్ల 25 లక్షల 31 వేలు పన్నుల వసూలు కాగా, ఇప్పుడది రు. 33 కోట్ల 1 లక్షా 14 వేలు. అంటే 300 రెట్లు పెరిగింది. మనలో ఎక్కువమందిమి వ్యవసాయ కుటుంబాల నుండి వచ్చాము. పది రూపాయల మేత మేసిన ఆవు ఐదు రూపాయల పాలు యిస్తే దాన్ని వుంచుకుంటామా అధ్యక్షా? మనకు యిష్టం లేకపోయినా కసాయివాడికి కట్టబెడతాము. ఈ ప్రభుత్వం ఈ పరిస్థితుల్లో 300 రెట్లు పెంచిందంటే ఏమి చేయాలో ఆలోచించవలసిందిగా తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఆదాయ వనరులు తగ్గాయి. విద్యుత్‌కు సంబంధించి రు. 480 కోట్లకు తయారుచేసి పెట్టారు. పోయినసారి కూడా విద్యుత్ ఛార్జెస్ అడ్డగోలుగా పెరిగాయి. '' మూలిగే నక్కపై తాటిపండు పడినట్లుగా'' యింకా పెంచారు. ఒక వైపేమో స్వర్ణ మునిసిపాలిటీ చేస్తున్నామని చెప్పారు మంత్రులు, ముఖ్యమంత్రిగారు మునిసిపల్ ఎన్నికల సందర్భంగా . స్వర్ణ మునిసిపాలిటీ ఏమోగాని మురికి మునిసిపాలిటీలను శుభ్రం చేయడానికి కేంద్ర ప్రభుత్వం యిచ్చిన గ్రాంట్స్‌ను వాటికి యివ్వలేదు. మునిసిపాలిటీల మీద భారం పెరుగుతోంది. వీరు యివ్వవలసిన గ్రాంట్స్ యివ్వడం లేదు, వీరికే ఖర్చవుతున్నాయి. వీరు స్థానిక సంస్థలను గౌరవించే విధానం యిది. వీరికి కేంద్రం యిచ్చే గ్రాంట్స్ కూడా యివ్వకపోతే ఆందోళన పెరుగుతుంది. వీరు స్థానిక సంస్థలకు యివ్వవలసిన డబ్బు యివ్వరు. 7.3. 74 రాజ్యాంగసవరణను గౌరవిద్దాము, స్థానికసంస్థలను పరిపుష్టం చేద్దామనే ఆలోచన ప్రభుత్వానికి ఏనాడు లేదు.

ఉ.11.00

ఒకవేళ ఉంటే, ఇప్పటి దాకా ఎందుకు? ఈ సవతి తల్లి ప్రేమ ఎందుకు ఒలకబోస్తున్నారు? వాటిని పరిపుష్టం చేయడానికి మీరు ఇవ్వవలసిన డబ్బులు ఎందుకు ఇవ్వడం లేదు? అందుకనే మీరు పెంచేటటువంటి విధానాన్ని తప్పు పడుతున్నాం . ఎందుకంటే మాది అంతా పారదర్శకత అంటారు, ప్రజాస్వామ్యం అంటారు. ఒకవైపు శాసనసభ నడుస్తున్నది. శాసనసభ నడుస్తుంటే, ఎవరికి తెలియకుండా, ఒకేసారి ఈ మేరకు పెరుగుతాయని అంటూ పత్రికల్లో రావడం ఏ విధంగా న్యాయం? శాసనసభ మీద మీకు గౌరవం ఉన్నట్లా? పార్లమెంటరీ సాంప్రదాయాల గురించి పెద్ద పెద్ద ఉద్గ్రంథాలు బోధిస్తూ ఉంటారు. మరి ఇది ఎట్లా కరెక్టు? అంటే ఏ పన్నులు లేని బడ్జెట్ తెచ్చామంటూనే , మరొక వైపు ప్రజల మీద భారం వేయాలని చెపుతున్నారు. ఇవన్నీ ఏమిటి అధ్యక్షా? ప్రజల్ని మోసం చేయడం కోసం, మసిపూసి మారేడుకాయలు అమ్మడం కోసం చేసే ప్రయత్నం తప్ప మరొకటి కాదు. మీరు శాసనసభను పరిగణనలోకి తీసుకోండి. ప్రజల్ని పరిగణనలోకి తీసుకోండి. మీరు వాస్తవమైనటువంటి పద్ధతుల్లో , ప్రజలు మోయగలిగేటటువంటి పద్ధతుల్లో రేషనల్‌గా అంటే మీరు వాళ్లకు కల్పిస్తున్న సౌకర్యాలకు అనుగుణంగా పన్నులు వేయడంలో న్యాయం ఉంది. అది జరగడం లేదు. ఒక్క విషయం తమరి ద్వారా ప్రభుత్వానికి తెలియచేస్తున్నాను ఈ విషయంలో ప్రభుత్వం పునరాలోచించమని చెపుతున్నాను.

విజయవాడ మున్సిపల్ కార్పోరేషన్‌కు ఈ కొత్త పన్నుల వల్ల సంవత్సరానికి రు. 50 కోట్ల ఆదాయం పెరుగుతుంది. విజయవాడ నగరంలో స్లాబ్ ఉన్న ఒక్కొక్క ఇంటికి సంవత్సారానికి రు. 2217 పన్ను కట్టాలి. అదే కనుక అద్దెకు ఇచ్చినట్లయితే

2930 రూ.లు కట్టాలి. అదే విధంగా పూరి గుడిసె అయితే రు. 846 కట్టవలసిందే. స్లాబ్ గల ఇంటికి సగటున నెలకు ఒక్కొంటికి రూ. 369.50 కట్టాలి. తాటాకుల ఇంటిని కూడ మీరు వదలపెట్టలేదు. తాటాకుల గుడిసె వేసుకున్న వాళ్లు కూడ రు.108 కట్టే పరిస్థితికి తీసుకొని వచ్చారు. మరి మీరు ఎవర్ని వదలిపెట్టారండీ? ఎవరినైనా వదిలిపెట్టారా అని చూస్తే ఏ ఒక్కర్ని కూడ వదలిపెట్టే పరిస్థితి లేదు. అందుకనే తమరి ద్వారా మనవి చేసేది ఈ రోజు ఉన్నటువంటి పరిస్థితుల్లో ప్రజలందరూ ఒప్పుకున్నారని మీరు చెపుతున్నారు. ప్రత్యేకించి మున్సిపల్ ఛైర్‌పర్సన్‌లందర్ని సమావేశపరిస్తే, ఒప్పుకున్నారని చెపుతున్నారు. తిరుపతిలో ఊరేగింపు జరిగింది. పత్రికల్లో వచ్చింది మంత్రిగారు చూడలేదా? అందులో ప్రత్యేకించి టి.డి.పి. వారే. మరి వారు ఎందుకు ఊరేగింపు తీశారండీ మీరు పిలిచిన తరువాత. ప్రజలు మోయలేని ఈ భారాన్ని గమనించకుండా ఈ రకమైన పద్ధతుల్లో పెంచడం న్యాయం కాదు. పన్నులు పెంచడం వల్ల లాభం ఉండదు. దానికి ఉదాహరణ చెపుతాను. భూముల రిజిస్ట్రేషన్ ఛార్జీలను మీరు 6 నుండి 11 శాతానికి పెంచారు. ఎంత వచ్చిందండీ? ఆ పెంచిన ఛార్జీల నుండి ఎలా తప్పించుకోవాలో, ఎలా అడ్జస్ట్ చేసుకోవాలో ప్రజలు చేస్తూనే ఉన్నారు. కంప్యూటర్లు పెట్టారు. అయినా కూడ కరప్షన్ తగ్గలేదు. దాంట్లో కూడ అడ్జస్ట్ చేసుకుంటూనే ఉన్నారు. మీరు పన్ను పెంచడం వల్ల సౌకర్యం పెరగదు. అదే రకంగా మీకు ఆదాయం రాకుండా ఏ విధంగా చూడాలో ఆ విధంగా చూడటానికి వీలుంది. తప్పించుకోవడానికే ప్రయత్నం చేస్తాడు. ఇప్పటికే బకాయిలు పడిన ఆదాయాన్ని రాబట్టుకోవడానికి మీరు ప్రయత్నం చేయండి. ఇచ్చే సౌకర్యాలు ఇవ్వండి. అది లేకుండా, మేము ఏదో పెంచాస్తామంటే ప్రయోజనం ఉండదు. నేను ఒకటే చెపుతున్నాను మీరు పెంచిన విధానం సరైనదిగా లేదు. మీరు ఈ రకంగా పెంచడం వల్ల ప్రభుత్వం ప్రజా వ్యతిరేక ప్రభుత్వం అవుతుంది. స్థానిక సంస్థలకు వ్యతిరేకంగా తయారవుతుంది. కేంద్రం ఇచ్చే నిధుల్ని మీ దగ్గరే పెట్టుకుంటారు. మీరు స్థానిక సంస్థలకు ఇవ్వవలసిన నిధుల్ని మీ దగ్గరే పెట్టుకుంటారు. మేము మాత్రం ప్రజల మీద భారం వేస్తాం అంటున్నారు. స్థానిక సంస్థలకు ఇవ్వవలసిన గ్రాంట్సు మీ దగ్గరే ఉంచుకోవడం వల్ల వారి పొట్టలను కొట్టి మీరు భోజనం చేసే పరిస్థితి కనపడుతున్నది. అది సరైనది కాదు. అందుకని మీరు ప్రవేశపెట్టబోతున్న విధానాన్ని మరొక్కసారి పరిశీలించండి. వాస్తవ పద్ధతుల్లో పేద వాడు, మధ్య తరగతి వాడు మోయగలిగే పద్దతుల్లో చేయమని కోరుతూ, ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియచేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ కె. చంద్రశేఖర్ రావు (సిద్ధిపేట) :- అధ్యక్షా, రాష్ట్రంలో అవలంభిస్తున్న సంస్కరణల నేపథ్యంలో ఇప్పటి వరకు పన్నులు వేయకుండా మిగిలింది ఏదైనా ఉందంటే అది గాలి ఒక్కటి మాత్రమే. గాలికి కూడ జంటనగరాల్లో ఆక్సిజన్ సెంటర్లు వచ్చేసాయి. చాల మంది ప్రజలు దానిని కొనుక్కొంటున్నారు. ఆక్సిజన్ సెంటర్లు విస్తరిస్తున్నాయి. తెలుగుదేశం పరిపాలన అంటే పెంచిన పన్నులు కట్టడమో, లేకపోతే దానికి ఎదురు తిరిగితే తన్నులు తినడమో అనే అభిప్రాయం ప్రజల్లో స్థిరపడుతున్నది. మంత్రిగారు ఇచ్చిన వివరణ పత్రంలోనే చెప్పారు. 5 సంవత్సరాలకు ఒకసారి పన్నులను రివైజ్ చేయవలసి ఉన్నప్పటికీ, గత 10 సంవత్సరాలుగా చేయకపోవడం వల్ల పన్నులు పెంచవలసి వచ్చిందన్నారు. దీనిపై అన్ని మున్సిపాలిటీల్లోనూ ప్రజల నిరసన వ్యక్తమవుతున్నది. మీరు ఫిక్స్ చేసిన స్లాబ్ చాల ఎక్కువగా ఉంది. ఇంతగా పెంచడం కరెక్టు కాదు.

అయితే మనమందరం కూడ అంగీకరించవలసిందే-- తప్పకుండా, పౌర సదుపాయాల కల్పనలో స్థానిక సంస్థలు పకడ్బందీగా పన్నులు వసూలు చేయవలసిందే. అయితే మరీ ఇంత సడన్‌గా ఇంత పెద్ద మొత్తంలో పెంచడం మాత్రం మంచి పద్ధతి కాదు. పేద ప్రజల బ్రతుకు సంక్షోభం వైపు నెట్టివేయబడుతున్నది. పేద ప్రజల విషయంలో కొన్ని రాయితీలు ఇవ్వవలసిన అవసరం ఉంది. ఇందాకే మిత్రులు నరసింహయ్యగారు చెప్పారు ఆఖరికి తాటాకుల గుడిసెలను కూడ వదిలిపెట్టలేదని. తాటాకుల గుడిసెల్లో ఎవరుంటారండీ--ఆర్థికంగా చాల బలహీనంగా ఉన్న వాళ్లుంటారు. వారిగురించి ప్రభుత్వం కేర్ తీసుకోవడం లేదు. సంస్కరణల వల్ల, సంస్కరణల ద్వారా వచ్చే ఫలితాల వల్ల ప్రజలు ఎంతో కొంత రిలీఫ్ ఎక్స్‌పెక్ట్ చేస్తారు. అయితే ఈ పన్నుల విధానం వల్ల వారు ఓవర్ బర్డన్‌కు గురవుతున్నారు. యూజర్స్ ఛార్జీల పేరిట ఇప్పటికే ధర్మాసుపత్రులను ప్రయివేట్ ఆసుపత్రులు మాదిరిగా డబ్బులు వసూలు చేసే విధంగా పరిస్థితి ఏర్పడింది. ప్రతి చోట అడుగడుగున డబ్బులు

పెడితే గాని జీవనం సాగే పరిస్థితి లేదు. ఎక్కడయితే, ఏ దేశాల్లో అయితే హై క్వాలిటీ సర్వీసెస్ ఎక్స్‌పెక్ట్ చేస్తున్నారో, ఆ దేశాల మాదిరిగా మనం చేయడానికి సాధ్యం కాదు. మనది మిక్స్‌డ్ ఎకానమి కంట్రీ . వివిధ రకాల ప్రజలు, వివధ వర్గాల ప్రజలు ఉన్న దేశం కాబట్టి పేద ప్రజల యొక్క బ్రతుకు సంక్షోభం వైపు నెట్టివేయబడే ఈ పన్నుల సవరణ ఏదయితే ఉందో దానిని గవర్నమెంట్, మంత్రిగారు పునరాలోచించి అల్పాదాయ వర్గాల ప్రజల కోసం , బలహీన వర్గాల ప్రజల కోసం కొన్ని రాయితీలు ఇస్తూ పన్నుల సవరణ చేపడితే బాగుంటుంది. అంతేకాని ఒకేసారి ఇంత పెద్ద మొత్తంలో పన్నులు పెంచడం సమంజసం కాదని తెలియచేస్తూ సెలవు తసుకొంటున్నాను.

శ్రీ జి. బుచ్చయ్య చౌధరి(రాజమండ్రి) :- అధ్యక్షా, పట్టణ ప్రాంతాల పరిస్థితులను మెరుగుపరచడం కోసం అక్కడ ఇప్పటికే అమలు కాకుండా ఉన్న ప్రణాళికలు, పెరుగుతున్న జనాభా, అరకొర సౌకర్యాలతో చిన్నాభిన్నం అయిన పరిస్థితిని ఒకసారి దృష్టిలో ఉంచుకొని స్థానిక సంస్థలకు ఆదాయం సమకూర్చవలసిన విధానం గురించి మనం ఆలోచించవలసిన అవసరం ఉంది. ఎందుకంటే, స్థానిక సంస్థలకు వచ్చేటప్పటికి అక్కడ ఓట్ల రాజకీయమే ప్రధానంగా జరుగుతున్నది. ప్రణాళికను అమలు చేయడం, ఆదాయాలు పెంచడం, నగరాల్ని తీర్చేదిద్దేదానికి భిన్నంగా కేవలం ఎన్నికల్లో ప్రజాధరణ పొందడం కోసం మనం ఏమి చేయకుండా ఉండాలనే భావంతో అనేక సంవత్సరాలుగా పట్టణ ప్రాంతాలు నెగ్లెక్ట్ చేయబడ్డాయి. అయితే అక్కడ కూడ ఆదాయాల్ని సక్రమంగా రాబట్టుకోవడం కోసం అనేక మార్గాలున్నాయి. ఈవేళ హైదరాబాద్ నగరం చూస్తే, గతంలో ఉన్న దానికి భిన్నంగా ఆదాయాన్ని పెంచుకోగలిగారు. ఇక్కడ పనులు సక్రమమైన పద్ధతుల్లో అమలుజరుగుతున్నాయి. ఇక్కడ అభివృ ద్ధి కార్యక్రమాలు వేగవంతంగా జరగడం మనం చూస్తూనే ఉన్నాం . జంటనగరాల్ని చూసిన తరువాత, పట్టణ ప్రాంత వాసులు కూడ తమ పట్టణాలు కూడ అదే విధంగా అభివృద్ధి జరగాలనే ఆలోచనలో ఉన్నారు.

ప్రాపర్టీ ట్యాక్స్ పెంచే విధానాన్ని మనం ఒకసారి ఆలోచించినపుడు, ప్రతి అయిదు సంవత్సరాలకు ఒకసారి పన్నుల రివిజన్ జరగవలసిన అవసరం ఉంది. కాని గత 30 సంవత్సరాల పరిస్థితులను మనం గమనంలోకి తీసుకున్నప్పుడు సకాలంలో పన్నులు పెంచి, పెరుగుతున్న జీతభత్యాలు గాని, అవసరాలకు సరిపడ నిధుల్ని సమకూర్చుకోవడంలో గాని స్థానిక సంస్థలు విఫలం చెందుతున్న విషయాన్ని కూడ మనం గమనంలోకి తీసుకోవలసిన అవసరం ఉంది.
ఉ.11.10

అదే సమయంలో సామాన్యుడి నడ్డి విరిగేలా కాకుండా అధిక ఆదాయ వర్గాల నుంచి సక్రమంగా పన్ను వసూలు చేసేలా చేసి, భవిష్యత్తులో వారి మీద భారం పడకుండా చూడాల్సిన అవసరం ఉంది.

ఇది 1993లో మాత్రమే రివిజన్ అయింది. ఆనాటికీ ఈనాటికీ సిబ్బంది జీత భత్యాలు గానీ, కరెంటు ఛార్జీలు గానీ దృష్టిలో ఉంచుకుని చూడాలి. మా రాజమండ్రీలో 1992-93 లో పేజ్ బిల్లు సాలీనా రూ.2 లక్షల 90 వేలుంటే అది 2001-2002 నాటికి రూ.7 కోట్ల 22 లక్షలకు పెరిగింది. అంటే రూ.4 కోట్ల 32 లక్షలు కేవలం జీతభత్యాలకు పెరిగింది. పవర్ బిల్లు 1992-93లో రూ. ఒక కోటి 44 లక్షలు ఉంటే, 2001-2002కు రూ.3 కోట్ల, 94 లక్షలుకు పెరిగింది. దాదాపు రూ.4 కోట్లు పవర్ బిల్లు అయింది. రెండున్నర సంవత్సరాలలో రెండున్నర కోట్లు పెరిగింది. మొత్తం మీద రూ.7 కోట్లు ఈ రెండింటి మీదా అనగా జీతభత్యాలు, కరెంటు మీద పెరిగింది. ఆదాయం చూస్తే, ప్రాపర్టీ టాక్సు రూ.5 కోట్ల 90 లక్షలు 1993లో ఉంటే, ఈనాడు రూ.60 లక్షలకు పెరిగింది. ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న పరిస్థితి.

ఈ పార్టీ ఆ పార్టీ అని కాదు, తెలుగుదేశం అయినా, కాంగ్రెస్ అయినా, ఏదైనా కావచ్చు, ప్రజల అనుగ్రహం కోసం, మెప్పు కోసం నాయకులు చూస్తున్నారు గానీ, బాధ్యతల గురించి ఆలోచించని పరిస్థితి వస్తోంది.

అడ్వర్‌టైజ్‌మెంటు రంగం విపరీతంగా పెరిగింది. ఎక్కడ చూసినా గోడల మీద, ప్రభుత్వ కార్యాలయాల మీద బోర్డులు వస్తున్నాయి. మరి అన్ని మునిసిపల్ ప్రాంతాలలో అడ్వర్‌టైజ్‌మెంట్సు టాక్సు వసూలు చేస్తున్నారా? ఒక చిన్న ఎగ్జాంపుల్. ఎమ్మెల్యేలు ఉండే ఎమ్మెల్యేల క్వార్టర్సులో కేబుల్ నెట్‌వర్కు ఉంది. నెలకు రూ.225 ముక్కుపిండి వసూలు చేస్తున్నారు. ఎన్ని లక్షల కేబుల్ కనెక్షన్సున్నాయి నగరంలో? వసూలు చేస్తున్నది ఎంత? లక్షల కనెక్షన్సు నుంచి కనీసం రూ.50 వేలు, 60 వేలు కూడా వసూలు చేసుకోలేని పరిస్థితి ఉంది. కాబట్టి ఆర్థిక పరిపుష్టి సాధించడానికి తగు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది.

బిల్డింగ్ రెగ్యులరైజేషన్ విషయంలో వసూలు కావలసింది కావడం లేదు. ప్రభుత్వం చట్టం తెచ్చి, స్థానిక సంస్థల బాధ్యతను గుర్తెరిగేలా చేయాలి. ఆర్థిక పరిపుష్టి చేకూర్చడానికి ప్రభుత్వం తన బాధ్యతను నిర్వహించాలని కోరుతున్నాను. చట్టబద్ధంగా గ్రాంట్సును రిలీజు చేయాల్సింది చేయడం లేదు. ఇది వాస్తవం. అనేక సంవత్సరాలుగా పట్టణ ప్రాంత శాసనసభ్యునిగా చెబుతున్నాను. బడ్జెటు కేటాయింపులు ఎప్పటి కప్పుడు క్వార్టర్ క్వార్టరుకు రిలీజు కావడం లేదు. ప్రతిసారీ రెండు క్వార్టర్సువి మాఫీ చేయబడుతున్నాయి. మరి బాధ్యతలున్నాయి. జీతభత్యాలకు డబ్బు లేని పరిస్థితి.

అధ్యక్షా, మీద్వారా ప్రభుత్వానికి చేసే విజ్ఞప్తి ఏమిటంటే, పట్టణ ప్రాంతాలకు ఇవ్వవలసిన నిధుల విషయంలో కోత పెట్టవద్దని కోరుతున్నాను. కేవలం రిజిస్ట్రేషను, సర్‌ఛార్జి క్వార్టరుకు ఎడ్జస్టు అవుతుంది. ప్రొఫెషనల్ టాక్సు పెట్టారు. కేటాయింపులు గాని, స్టేట్ ఫైనాన్స్ గ్రాంట్సు గానీ సకాలంలో రావడం లేదు. పెద్ద ఎత్తున వాటిల్లో కోత పెట్టడం జరుగుతోంది. ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసేది, దయచేసి వారి మీద బాధ్యతలున్నాయి. జీతభత్యాలు చెల్లించలేని పరిస్థితి. కరెంటు ఛార్జీలు చెల్లించలేని పరిస్థితి. కరెంటు వారికి బకాయిలు మీరే పే చేస్తున్నారు కోత పెట్టి. ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటు వారు స్థానిక సంస్థలకు ఇవ్వవలసిన డబ్బు ఇవ్వడం లేదు. దానికి సరైన చర్యలు మీరు తీసుకోవడం లేదు. పట్టణ ప్రాంతాలలో కోట్లాది రూపాయల విలువైన అనేక స్థలాలు ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటు వారు సేకరిస్తే, దానికి చేయాల్సిన చెల్లింపులు, బకాయిలు చెల్లించడం లేదు. కోత పెట్టి మీరు చెల్లిస్తున్నారు. ఇది ఎలాంటి విధానం?

జనాభాకు సౌకర్యాలు కల్పించాల్సిన అవసరం ఉంది. రోడ్సు, డ్రెయిన్సు నిర్మించాల్సిన అవసరం, మంచి నీటి సౌకర్యం, పైపు లైన్సు భారీ ఎత్తున చేపడుతూ, హడ్కో నుంచి లోన్సు తెస్తూ వడ్డీలు చెల్లించాల్సివస్తోంది. ఆదాయాన్ని పెంచుకోవలసిన అవసరం ఉంది.

ఈ సందర్భంగా ప్రజలలో ఒక అపోహ ఉంది. 200 శాతం నుంచి 300 శాతం వరకూ టాక్సు పెరుగుతుందని, ప్రభుత్వం తప్పనిసరిగా వసూలు చేయబోతోందని. స్థానిక సంస్థలకు సంబంధించి వీటిని హేతుబద్ధంగా పెంచాల్సిన అవసరం ఉంది. మా నగరంలో దీని మీద ఒక ఎక్సర్‌సైజ్ చేశారు. టిడిపి, కాంగ్రెసు అందరితో మాట్లాడేరు. 200 శాతం నుంచి 300 శాతం పెంచడం సరైనది కాదని అందరూ చెప్పారు. ఒక చిన్న ప్యాకేజీని ఆలోచన చేశారు. వారు చెప్పింది, పెంకుటిళ్లకు 40 శాతం, ఆర్‌సిసి ఆర్డినరీ వారికి 50 శాతం, ఆర్‌సిసి పెద్ద ఎత్తున ఉన్నవారికి 70 శాతం, కమర్షియల్సు వారికి 100 శాతం పెంచండి. దీని ద్వారా రూ. 4 లేక 5 కోట్లు వచ్చే అవకాశం ఉంటుందని, అన్ని పార్టీల వారూ సూచనలు చేశారు. కాబటి కనీసం హేతుబద్ధంగా పన్నులు పెంచడానికి ఆలోచన చేయండి.

నేను విజ్ఞప్తి చేసేది, గ్రాంట్సు రిలీజు చేయండి. కొన్ని డిపార్టుమెంట్సు నిధులు సక్రమంగా ఖర్చు చేయడం లేదు. అందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవలసిందిగాను, హేతుబద్ధంగా పన్నులు పెంచి ఆర్థిక పరిపుష్టి కలిగించి, ప్రజలకు సదుపాయాలు కల్పించాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి (మలక్‌పేట):- అధ్యక్షా, మనం ఈ అధికారాలు, నిధులు ఆర్టికల్ 74 ప్రకారం కింది వరకూ ఇవ్వాలనుకుంటూనే, తిరిగి ఇచ్చినవి రిటరన్ తీసుకుంటున్నాము.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి (పులివెందుల):- అధ్యక్షా, వారి పార్టీ తరపున ఒక సభ్యుడు మాట్లాడేరు.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :- నేను రెండు నిముషాల కోసం రిక్వెస్టు చేశాను. నేను అడిగేది, గవర్నమెంటు నుంచి పెంచాలనే ఆలోచన కాకుండా స్థానిక కమిటీలకు ఆ అధికారం ఇస్తే వాళ్లే ఆలోచించుకుని నిర్ణయిస్తారు.

రెండవది, కలెక్టు చేసే టాక్సుల కింద, ఉన్న అధికారాలను పైన ఉన్న వాళ్ల కోసం చేస్తున్నారు. కలెక్టు చేయాలన్నది కలెక్టవబుల్ టాక్సెస్, నాన్ కలెక్టవబుల్ టాక్సెస్ అని రెండు విభాగాలుగా విడగొట్టి, కలెక్టవబుల్ 80 నుంచి 90 శాతం అంటున్నారు. 90 శాతం సగానికి ఎక్కువ నాన్‌కలెక్టవబుల్‌గా ఉంటుంది. కాబట్టి దానిని రెక్టిఫై చేస్తే బాగుంటుంది.

మా గడ్డిఅన్నారం మునిసిపాలిటీలో ఇంతకు ముందున్న దానిని రెసిడెన్షియల్ ఏరియాస్‌లో వారిని కూర్చోబెట్టి మాట్లాడి, తగ్గించాము. మేము టాక్సెస్ తగ్గించాము. తగ్గించాక కమర్షియల్‌గా కొంచెం ఎక్కువ పెరిగింది. కాబట్టి రేషనల్‌గా వాళ్లను కూర్చోబెట్టి మాట్లాడితే ఖచ్చితంగా అవకాశం ఉంటుంది. మునిసిపాలిటీలలో బలవంతంగా అధిక సిబ్బందిని వేసి, మమ్మల్ని, మా మునిసిపాలిటీలను ముంచవద్దు. దీనివల్ల భారం పెరుగుతుంది. తక్కువ ఇన్‌కం. దాని మీద అధిక సిబ్బందిని వేయవద్దు. గవర్నమెంటు నుంచి గ్రాంటులు, ప్రొఫెషనల్ టాక్సు, 10వ ఫైనాన్సు నిధులు ఎప్పుడిస్తారు? స్పష్టంగా ఒక డేట్ చెప్పండి. స్పష్టత ఉంటే ప్లాన్ చేసుకోడానికి అవకాశం ఉంటుంది. దీనిని ఎక్కువ పెంచవద్దని కోరుతున్నాను.

శ్రీ జె. రామమోహనరావు (కడియం):- అధ్యక్షా, ఈ మునిసిపల్ ఆస్తి పన్ను గురించి రాష్ట్రవ్యాప్తంగా అన్ని పార్టీల వారూ ధర్నాలు, ఆందోళనలు చేస్తున్నారు. రాజమండ్రిలో కూడా కూడా ఆస్తులు అమ్ముకుని వెళ్లిపోయే పరిస్థితి వస్తుందని, కొత్తగా డెప్యూటీ మేయర్ గారు చేసిన ప్రకటన కూడా ఉంది.
ఉ 11 . 20

బుచ్చయ్యచౌదరి గారు ఇంత కాలానికి కొన్ని మంచి విషయాలు ఒప్పుకున్నారు . ఏది ఏమైనా, దయచేసి దూరదృష్టితో చూడాలి . గవర్నమెంట్ ఇచ్చిన ఆన్సర్‌లో చాలా పచ్చి అబద్ధం ఒకటి ఉంది . ఏమిటంటే, మునిసిపాలిటీ చేయబోయే ఏదేని హెచ్చింపు నిర్దిష్ట శాతానికి లేదా మొత్తాన్ని ప్రభుత్వం పేర్కొనలేదని గమనించవలసి ఉంటుంది . మరి చర్చ ఎందుకు అధ్యక్షా, 300 శాతం పెంచినందుకు ఈరోజు ఎడ్జర్నమెంట్ మోషన్ ఇచ్చాము . నిర్దిష్టంగా చెప్పలేదని చెబుతూ, రెండవ అబద్ధం ఏమిటంటే, ప్రతి మునిసిపాలిటీ ఈ విషయంలో తన స్వంత నిర్ణయాలు తీసుకోవాలి . గవర్నమెంట్ దీని మీద ఒక జీవో ఇష్యూచేసి వారికి వారే నిర్ణయం తీసుకోవచ్చని ఒక అబద్ధపు సమాధానం చెప్పింది . సమాధానం ఇది సత్యదూరమయిన విషయం ..... సవరించుకున్నాను . ఇది కమీషనర్‌గారు ఇచ్చారు . కమీషనర్ అంటే ఆల్ మోస్ట్ ఆల్ గవర్నమెంట్ క్రింద లెక్కే . బుచ్చయ్యచౌదరి గారు చెప్పినట్లు అన్ని ఒక నిర్ణయానికి వచ్చిన తరువాత ఖచ్చితంగా అమలుజరిగే అవకాశం లేదని నాకు అనుమానంగా ఉంది . కారణం ఏమిటంటే, గవర్నమెంట్ ఇక్కడనుండి పంపాల్సిన నిధులు ఎగగొట్టడం కోసం , గ్రాంటు ఎగగొట్టడం కోసం లోకల్‌గా మీ చావు మీరు చావండి, మీ బ్రతుకు మీరు బ్రతకండి అంటే, ప్రజలమీద ఇంత భారం వేస్తే వారు భయంతో, బెంగతో చాలా ఇబ్బంది పడుతున్నారు . సుప్రీంకోర్టు ఇచ్చిన సూచన, చట్టబద్ధంగా జోనల్ విధానం మీద క్రిటిసైజ్ చేసింది . గతంలో పెంచినప్పుడు కోర్టుకు వెళ్లి,

చివరకు సుప్రీంకోర్టు వరకు వెళితే, జోనల్ విధానంలో ఎట్లా విడదీస్తారు ? పోష్ ఏరియాస్, మిడిల్ క్లాస్ ఏరియాస్, పూర్ ఏరియాస్ అని విభజన చేస్తున్నారు . రిచెస్ట్ ఏరియాలలో మధ్య మధ్య మిడిల్ ఫ్యామిలీలు, పాకలు ఉంటాయి . వాటికి ఇక్కడ ఎగ్జంప్షన్ ఇచ్చే పద్ధతి ఉండడంలేదు . రెండవది మెయిన్ స్ట్రీట్స్‌లో ఉండే ఇండ్లను, పక్క గల్లీలలో ఉండే ఇండ్లను ఒకే జోన్ క్రింద పెడుతున్నారు . మెయిన్ స్ట్రీట్స్‌లో ఉండే రెంట్‌కు, లోపల వీధులోని రెంట్‌కు తేడా ఉంటుంది . చిత్రమయిన విషయం ఏమిటంటే రెండు సంవత్సరాల క్రితం ఒకసారి 90 శాతం రాష్ట్రం అంతా రివిజన్ చేశారు . ఇంతవరకు చేయలేదు అని ప్రకటన ఇవ్వడం విచిత్రం . ప్రధానమయిన అం శం ఏమిటంటే, ఎక్కడ కూడా గవర్నమెంట్ అనేక ఆఫీసులు అద్దెకు తీసుకుంటుంది . గవర్నమెంట్ ఆఫీసులు ప్రైవేటుకు ఇచ్చి ఉండవచ్చు . ఎక్కడయినా 300 శాతం అద్దె పెరగడం జరిగిందా ? ఒక్కసారి 300 శాతం అద్దెను బట్టి పెంచుతున్నాము అంటే ఎంతవరకు సమంజసం ? దీనిని బట్టి నేను రిక్వెస్ట్ చేసేది ఏమిటంటే, వెసులుబాటు చేయడానికి, చక్కటి నమ్మకం కలిగే ప్రకటన ప్రభుత్వం దీనిపై చేయాలి . ప్రజలు చాలా ఆందోళనతో భయంతో ఉన్నారు . బ్యాంకులు, ఫైనాన్షియల్ ఆర్గనైజేషన్లు ఇండ్లు కట్టుకోడానికి ముందుకు వచ్చి సహకరిస్తున్నారు . అకాశం ఉందని ప్రజలు ఇండ్లు ఏర్పాటుచేసుకునే ఉద్దేశ్యంతో అనేక ప్రభుత్వ పథకాల ద్వారా ఇండ్లు నిర్మించుకుంటుంటే, వారిమీద భరించలేని భారం వేయడం వలన ఎట్లా వస్తుందంటే, గుంటూరు మునిసిపాలిటీలో వాటర్ ట్యాక్స్ పెంచినందుకు కన్‌జ్యూమర్ కౌన్సిల్‌కు వెళితే, కన్‌జ్యూమర్ కౌన్సిల్ రు 20 కట్టాలని తీర్పు ఇచ్చింది . ప్రభుత్వం అలాంటి ఇబ్బంది ఎదుర్కోవాలి . ఉన్న నాలుకకు మందు వేస్తే కొండ నాలుక వూడిందని చెబుతారు . ఆ మాదిరిగా మీరు భరించలేని భారం ప్రజల మీద వేయాలని చూస్తే , రాష్ట్రప్రభుత్వం ఇబ్బందిలో ఉండి, మునిసిపాలిటీలను ఆదుకోలేని పరిస్థితి ఉంటే, మొత్తం ఇబ్బందిపెట్టే పరిస్థితి అవుతుంది . దీనికి రూల్, రైమ్ ఉండడంలేదు . మొన్న ముఖ్య మంత్రిగారు మునిసిపల్ ఎన్నికలకు రాజమండ్రి వచ్చి హైదరాబాదులాగా రాజమండ్రికి వందల కోట్లు ఖర్చు చేస్తామని చెప్పారు . ఏలూరులో ఏలూరుకు 30 కోట్లు ఖర్చుచేస్తామని చెప్పారు . ఎక్కడ చూస్తే అక్కడ వందల కోట్ల రూపాయలు రిలీజ్ చేయడం ఎక్కడ కుదురుతుంది ? ప్రభుత్వానికి ఒక రూల్, రైమ్ లేదు . ఎన్నికలు ఉంటే ఒక పద్ధతి, లేకపోతే ఒక పద్ధతి . దయచేసి ఈ విధానం కాకుండా అందరికీ నమ్మకం కలిగించేవిధంగా అమలుపంచండి . ప్రత్యేకమైన పరిస్థితి ఉంటే ప్రత్యేక గ్రాంటు ఇవ్వవచ్చు . కాదని అనము . ఎన్నికల సందర్భంగా చెప్పడం వలన దానికి విలువ లేకుండా పోయింది అనిపిస్తున్నది . ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికయిన కౌన్సిలర్లకు విలువ ఇవ్వండి . స్థానిక పరిస్థితులను బట్టి, అవసరాలు బట్టి వారు రిజల్యూషన్ చేసుకుంటారు . ఇన్‌ఫార్మల్ మీటింగ్ కండక్ట్ చేసుకోవచ్చు . వాళ్లు రిజల్యూషన్‌కు విలువ లేదని జీవో మునిసిపల్ ఎడ్మినిస్ట్రేషన్ వారు ఇచ్చిన సర్క్యులర్ ఉంది . ఇక మీటింగ్ కండక్ట్ చేసుకోవడం ఎందుకు ? వారికి విలువ లేకపోతే స్థానికసంస్థల విలువ ఏమిటి ? దయచేసి స్థానిక కౌన్సిలర్లు ఇన్‌ఫార్మల్ మీటింగ్ కాకుండా ఫార్మల్ మీటింగ్ కండక్ట్ చేసుకునే విధంగా రిజల్యూషన్‌కు విలువ ఉండేట్లుగా నిర్ణయం తీసుకునే ప్రయత్నం ప్రభుత్వం చేస్తుందని ఆశిస్తూ, సెలవు తీసుకుంటున్నాను .

శ్రీ వనమా వెంకటేశ్వర రావు (కొత్తగూడెం) : అధ్యక్షా, ఈ రాష్ట్రప్రభుత్వం పెంచిన పన్నులు చూస్తుంటే, సామాన్య మానవుడు బ్రతికే పరిస్థితి లేదు . నా నియోజకవర్గంలో కొత్తగూడెం, పాల్వంచ మునిసిపాలిటీలు ఉన్నాయి . ఆ రెండు మునిసిపాలిటీలలోని పన్నుల విధానం చూస్తే, కొత్తగూడెంలో లోగడ రు 1222 లు ఉన్న పన్ను ఈరోజు రు 3690 లకు పెంచారు . అంటే 300 శాతం పెంచారు . పాల్వంచ విషయం చూస్తే రు 1132 లు లోగడ ఉంటే పన్ను ఇప్పుడు రు 3690 లుగా అంటే 300 శాతం పెంచిన పరిస్థితిలో సామాన్యవ్యక్తి పన్ను కట్టే పరిస్థితి ఉందా అధ్యక్షా ? ఇంటిరేటు కంటే, ఇంటిపన్ను రేటు ఎక్కువ కనిపిస్తున్నది . మంత్రిగారు పన్నులు పెంచమని చెప్పలేదని చెప్పారు . ఇది చాలా సత్యదూరమైన ప్రకటన . ఖచ్చితంగా మునిసిపల్ కమీషనర్‌కు ఆదేశాలు జారీచేసి పన్నుపెంచి, మునిసిపల్ కౌన్సిల్ ఫార్మల్ మీటింగ్ పెట్టడం తప్ప రిజల్యూషన్‌తో పనిలేదనీ, కౌన్సిలర్లతో పనిలేదని అన్నారు . ప్రజాస్వామ్యంగా ఎన్నికయిన ఛైర్‌పవర్సన్, కౌన్సిలర్లుకు సంబంధం లేకుండా సమాచారం ఇవ్వండి అని చెప్పడం జరిగింది . ఆటువంటి పరిస్థితిలో

మునిసిపల్ ఛైర్మన్ ఎందుకు, కౌన్సిలర్స్ ఎందుకు, కౌన్సిల్ ఎందుకు ? వారికి అధికారం లేనప్పుడు, రిజల్యుషన్‌తో సంబంధం లేనప్పుడు ఈ మునిసిపాలిటి వ్యవస్థ, ప్రజాస్వామ్యం ఏ విధంగా అపహాస్యం అవుతుందనే విషయం ప్రభుత్వం ఆలోచించాల్సిన అవసరం ఉంది . 110 మునిసిపాలిటీలు ఉన్నాయి . ఈ విధంగా సంవత్సరానికి ప్రజలమీద 300 శాతం అదనపు భారం పడుతుంది . ఇప్పటికే కరంటు చార్జీలు పెంచాము . గ్యాస్ ధర పెరిగింది . కిరోసిన్ ధర పెరిగింది . యూజర్‌చార్జీలు ఉన్నాయి . ఈవిధంగా పన్నులు భరించే పరిస్థితిలో ప్రజలు లేరు . మళ్లీ రు 420 కోట్లు కరంటు చార్జీలు పెంచబోతున్నారు . నిత్యావసర వస్తువుల ధరలు పెరిగిపోతున్నాయి . ప్రాపర్టీ ట్యాక్స్‌తోపాటు, వాటర్‌చార్జీలు కూడా పెంచుతామని అంటున్నారు . డ్రైనేజి ట్యాక్సు, వృత్తిపన్ను పెంచబోతున్నారు . ప్రభుత్వ చర్యల వలన, నియంతృత్వ ధోరణి వలన ప్రజలకు భద్రత లేదు . మీరు ఆలోచన చేయండి . ప్రజా ప్రతినిధులతో సంబంధం లేకుండా కమీషనర్‌తో వసూలు చేయాలన ఆలోచన ఉన్నప్పుడు మునిసిపాలిటీలు ఎందుకు ? ఇది చాలా అన్యాయం ? అందుకే నేను కోరుతున్నాను . కేంద్రప్రభుత్వం రాష్ట్రప్రభుత్వాల ద్వారా మునిసిపాలిటీలకు నిధులు ఇస్తుంది . ఇక్కడకు వచ్చిన తరువాత రాష్ట్రప్రభుత్వం తీసుకుంటుంది తప్ప మునిసిపాలిటికి చెల్లించడంలేదు . దాదాపు రు 300 కోట్లు మునిసిపాలిటీలకు చెల్లించాలి అధ్యక్షా .
ఉ.11.30

కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే డబ్బులలో ఒక్క పైసా కూడా చెల్లించడం లేదు మన ప్రభుత్వం. అంతే కాకుండా మునిసిపాలిటీల పరిధిలో వుండే రోడ్ టాక్స్ కాని, ఎంటర్‌టైన్‌మెంట్ టాక్స్ కాని, ప్రాపర్టీ టాక్స్ కాని, ఇలా అన్ని రకాలైన టాక్సులను, ప్రభుత్వం వసూలు చేస్తోంది కాని మునిసిపాలిటీలకు వాటిలో వచ్చే వాటాను మాత్రం ఇవ్వడం లేదు, బకాయిలు పెడుతోంది. ఈ విధంగా బకాయిలు పడి, మీ ఛార్జీలు మీరే చెల్లించుకోండని ప్రజలపై భారం వేయడం చాలా అన్యాయం.

అందుచేత మీరు దయచేసి ఆలోచించండి. మీకు ప్రజలపై ఏ మాత్రం అభిమానం వున్నా, ఏ మాత్రం ప్రేమ వున్నా పెంచిన పన్నులను విత్‌డ్రా చేసుకోండి, కేంద్ర ప్రభుత్వం నుంచి మీకు వస్తున్న నిధులలో మునిసిపాలిటీలకు రావలసిన వాటా నిధులను వెంటనే చెల్లించండి. అలాగే మునిసిపాలిటీల పరిధిలో వసూలవుతున్న ఎంటర్‌టెయిన్‌మెంట్ టాక్సులు కాని, రోడ్డు టాక్సులు కాని, ఇంకా ఇతరత్రా టాక్సులలో కాని, మునిసిపాలిటీలకు చెల్లించవలసిన వాటా నిధులను రాష్ట్ర ప్రభుత్వం సత్వరమే ఇచ్చి మునిసిపాలిటీలను ఆదుకోవాలని, ప్రజలకు ఇబ్బంది లేకుండా కార్యక్రమాలను తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్.ఇంద్రసేనా రెడ్డి : అధ్యక్షా, ప్రైవేట్ మెంబర్స్ బిజినెస్‌ను ఇప్పుడు తీసుకుంటారా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : ఇది అయిన తరువాత తీసుకుందాం.

శ్రీ డి.శ్రీనివాస్ (నిజామాబాద్): అధ్యక్షా, ఒక ఇంపార్టెంట్ ఇస్యూ ఈ రోజు చర్చకు వచ్చింది. ప్రప్రథమంగా మేము కూడా ఒక విషయాన్ని తెలియజేయదలచుకున్నాను. టాక్సెస్ పెంచడం తప్పని మేము అనడం లేదు. ప్రభుత్వం కాని, లోకల్ బాడీస్ కాని, టాక్సెస్ పెంచవలసిన అవసరం ఎంతైనా వుంది. అయితే దానికి ఒక 'రేషనేల్' వుండాలి. రేషనెల్ ప్రకారం ఈ రోజు రెంట్స్ పెరుగుతున్నాయి. రెంట్స్ కనీసం సంవత్సరానికి – మీరు కమర్షియల్ ఏరియా చూడండి, ఆఫీస్ కాంప్లెక్సులు చూడండి, హౌస్ రెంట్స్ చూడండి, వీటన్నిటినీ కంపేర్ చేసుకుంటే 5 నుంచి 10 శాతం కంటే ఎక్కువగా సంవత్సరానికి పెరగడం లేదు. కాని మునిసిపల్ టాక్సెస్ 100 నుంచి 200, 300 శాతం వరకూ పెంచాలనే ఆలోచన రావడం, ఆ రకమైన ఆదేశాలు ఇన్‌డైరక్ట్‌గా కాని, డైరక్ట్‌గా కాని, టెలిఫోన్స్ ద్వారా కాని ఇవ్వడం మంచి పద్ధతి కాదు.

అయితే ఈ రోజు మునిసిపాలిటీల పరిస్థితి ఎట్లా వుందంటే, చాలా దయనీయంగా వుంది. మునిసిపాలిటీలు వున్న నియోజక వర్గాలను రిప్రెజెంట్ చేస్తున్న శాసన సభ్యులకు ఈ విషయం బాగా తెలుసు. వారు ఆందోళన పడుతున్నారు, కంట తడి పెడుతున్నారు. ఇది ఎంత ఇబ్బందికరంగా వుందంటే ఆఖరికి గృహ నిర్మాణం పథకం క్రింద రూరల్ డవలవప్‌మెంట్‌కు వున్న ట్రస్ట్ అర్బన్ డవలప్‌మెంట్‌కు లేదనే నగ్న సత్యాన్ని అందరూ గ్రహించాలి. ఈ పరిస్థితులలలో ప్రజల మీద భారమంతా పెడతామనడం కరెక్ట్ కాదు. మీరు మునిసిపల్ టాక్సెస్ పెంచండి, మునిసిపాలిటీల ఆదాయాన్ని పెంచండి. అయితే ఏ రకంగా పెంచాలి అనే మార్గాలను అన్వేషించాలి, కొత్త విధానాలను కనిపెట్టాలి కాని, ప్రజల నడ్డి విరగ కొట్ట కూడదు.

ఇందాక బుచ్చయ్య చౌదరి గారు ఎంటర్‌టైన్‌మెంట్ టాక్స్ గురించి కాని, కేబుల్ నెట్ వర్క్ గురించి కాని మాట్లాడారు. అయ్యా ఆ సంఖ్య ఎక్కడ వుంది? ఎన్ని కేబుల్ నెట్‌వర్క్స్ వున్నాయో, ఆ సంఖ్య మునిసిపాలిటీల దగ్గర వుందా? సినిమా థియేటర్స్‌లో ఎన్ని ఎక్స్‌ట్రా చెయిర్స్ వేస్తున్నారో, డూప్లికేట్ లెక్కలు వేస్తున్నారో ఈ విషయాలలో మునిసిపల్ అధికారుల చేతులు లేవా? ఇది ఎవరికి తెలియని విషయం? అదే విధంగా ఎలక్ట్రిసిటీ ఛార్జెస్ వున్నాయి. నేను ఎంతో బాధాకరంగా చెబుతున్నాను. 3 రోజుల క్రితం 11 రోజుల పాటు కంటిన్యువస్‌గా నిజామాబాదు పట్టణం అంధకారంలో వుంది. ఈ విషయం తెలిసిన తరువాత నేను హుటాహుటిన అక్కడకు వెళ్లి, మునిసిపల్, ఎలక్ట్రిసిటీ అధికారులను కాంప్రమైజ్ చేసిన తరువాత లైట్లు తీసుకురావడం జరిగింది.

ఈ రోజున ట్రాన్స్‌కో వారు ఎన్నో సబ్ స్టేషన్లు అర్బన్ ఏరియాలలో కడుతున్నారు. వారు ఆ ల్యాండ్ కాస్ట్ కడుతున్నారా? ఏదో ఒక రకంగా మునిసిపాలిటీలను ఇబ్బంది పెడుతూ పోవడం మంచి పద్ధతి కాదు. మీకు ఒక విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. టాక్స్ కలెక్షన్స్ గురించి మీరు ఆలోచించండి. హుడా రూల్స్ ప్రకారం మునిసిపాలిటీ లిమిట్స్‌కు 5 కి.మీ. దూరంలో వుండే పెరిఫరల్ ఏరియాలలో రియల్ ఎస్టేట్ బిజినెస్‌లు చేసే వారు విపరీతమైన డబ్బు సంపాదిస్తున్నారు. మీరు యాక్ట్‌లో అమెండ్‌మెంట్ తీసుకొచ్చి వాటిని మునిసిపాలిటీల పరిధిలోకి ఎందుకు తీసుకు రారు? ఆ విధానంలో మీరు ఆదాయాన్ని పెంచుకోండి. క్యాటగిరీపైజ్ చేయండి. స్లమ్స్‌లో వీకర్ సెక్షన్స్ హౌజింగ్ కాలనీస్‌కు ఒక విధంగా, మిడిల్ క్లాస్ హౌజింగ్ కాలనీస్‌కు ఒక విధంగా, క్లాస్-1 లో ఎ అండ్ బి లకు ఒక విధంగా ఫిక్స్ చేయండి.

అలాగే టెనెంట్స్ వుంటే ఒక రకంగా, కమర్షియల్, రెసిడెన్షియల్ వాటికి ఒక విధంగా, ఒక పద్ధతి ప్రకారం చేస్తే బాగుంటుంది. హౌజ్ ఓనర్స్ అఫిషియల్‌గా బ్యాంకులకు కాని, గవర్నమెంట్ ఆఫీసులకు కాని, లేకపోతే మంచి సంస్థలకు కాని ఇచ్చే చోట్ల చెక్కుల ద్వారా వస్తున్నాయి. ప్రైవేటు వారికి ఇచ్చుకునే చోట్ల తక్కువ రెంట్స్ వ్రాసుకుంటూండం వల్ల ఇబ్బంది ఏర్పడుతోంది. ఎన్ని స్క్వేర్ మీటర్స్ వున్నాయో చూసుకుని, వాటికి ఇంత పే చేయాలని మీరు స్ట్రింజెంట్ రూల్స్ తయారు చేయండి. టాక్సెస్ కట్టని వారిని మీరు శిక్షించండి. మీ సిబ్బంది టాక్స్ పేయర్స్‌తో కొల్యూడ్ అవుతున్నారు. వారిని శిక్షించండి.

మీరు ఆ రకమైన చర్యలు తీసుకోండి. నాది ఇంకొక సూచన ఏమిటంటే, దయచేసి తప్పనిసరి పరిస్థితులలో ప్రభుత్వం పాజిటివ్‌గా స్పందించాలి. మునిసిపాలిటీలలో వుండే స్ట్రీట్ లైట్స్‌కు, వాటర్ పంపింగ్‌కు అయ్యే ఎలక్ట్రిసిటీ కన్‌జంప్షన్. యు ఎగ్జెంప్ట్ ఇట్ ఫ్రం ది ఎలక్ట్రిసిటీ ఛార్జెస్. ఇది ప్రజల అవసరం కనుక, బేసిక్ రిక్వైర్‌మెంట్ కనుక, దానికి ఎగ్జెంప్షన్ ఇవ్వాలని కోరుతున్నాను. పవర్ మినిస్టర్ గారు హౌజ్‌లోనే వున్నారు, దీనిని నోట్ చేసుకోవాలని కోరుతున్నాను.

అదే విధంగా శాంక్షన్స్, గ్రాంట్స్ అంటున్నాము, రెస్ట్రిక్షన్స్ పెడుతున్నాము. జి.ఒ.లలో చాలా క్లియర్‌గా వుంది. మీరు సంప్రతించండి కాని, మీరు తీసుకున్న నిర్ణయం, కౌన్సిల్‌కు కాని, చెయిర్ పర్సన్స్‌కు కాని తెలుపవలసిన అవసరం లేదు. అసెంబ్లీని కాని, క్యాబినెట్‌ను కాని కాన్ఫిడెన్స్‌లోకి తీసుకోకుండా టాక్సెస్‌ను పెంచడం కుదురుతుందా? మీరు ఈ రోజు చీఫ్ సెక్రటరీకి ఆ

అధికారాలు ఇచ్చేసారా? ఒక పొలిటికల్ సిస్టమ్‌ను డవలప్ చేయవలసిన అవసరం వుంది. అట్లా చేసి, ముఖ్యమంత్రికి, కౌన్సిల్ ఆఫ్ మినిస్టర్స్‌కూ రెస్పాన్సిబిలిటీ ఏ విధంగా వుందో, మునిసిపాలిటీలలో ఎలక్టెడ్ పర్సన్స్‌కూ, చెయిర్ పర్సన్స్‌కూ అదే రకంగా రెస్పాన్సిబిలిటీ వుంది. టాక్సులు పెంచాలి, మునిసిపాలిటీలను ఒక పద్ధతిగా నడిపించాలి అన్నపుడు అది వారి ద్వారానే జరగాలి. మీ దగ్గర డబ్బులు లేవని గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు రిప్రజెంట్ చేస్తూ, లోకల్ బాడీస్‌ను మాత్రం ఇబ్బందిలో పెట్టడం అనేది పద్ధతిగా లేదు. దయచేసి మీరు మార్గాలను అన్వేషించండి. ఏ విధంగా రెంట్స్ పెరుగుతున్నాయో, ఆ దామాషాలో టాక్సులు పెంచాలనే వాస్తవాన్ని మీరు గుర్తించండి. దాంట్లో రేషనెల్ వుండాలి, ఒక పద్ధతి ప్రకారం టాక్సులు పెంచాలి. టాక్సులు పెంచవద్దని అనడం లేదు. దీనిని దృష్టిలో పెట్టుకుని చేస్తే బాగుంటుంది. తప్పకుండా నేను ఇచ్చిన సూచనలను పరిగణనలోకి తీసుకోవాలని కోరుతున్నాను. స్ట్రీట్ లైట్స్, డ్రింకింగ్ వాటర్ కోసం కన్‌జూమ్ చేసే కరెంట్‌ను ఎగ్జెంప్ట్ చేయాలి, మునిసిపాలిటీకి 5 కి.మీ. దూరంలో వున్న పెరిఫరల్ ఏరియాలో రియల్ ఎస్టేట్ బిజినెస్ చేసే వ్యక్తుల దగ్గర డబ్బులు తీసుకోండి, తద్వారా మునిసిపాలిటీలలో ఆదాయం పెంచమని కోరుతున్నాను.

మ.11.40

డా.యం.వి. మైసూరారెడ్డి(కమలాపురం): పాయింట్ ఆఫ్ ఆర్డర్. తమరు ప్రైవేట్ మెంబర్ బిజినెస్ తీసుకుంటామన అన్నారు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: డిస్‌కషన్ అయిన తరువాత

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి: డిస్‌కషన్ అంటే 1.30 వరకూ అవుతుంది. ఒక నెల రోజులయింది. ఒక్క రెజల్యూషన్ కూడా మూవ్ కాలేదు. తమరు ఏదయినా టైమ్ ఫిక్స్ చేయండి. ఫలానా టైమ్‌కి తీసుకుంటామని చెప్పండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: డిస్‌కషన్ అయిన తరువాత రెజల్యూషన్ మూవ్ చేసిన తరువాత డిమాండ్స్‌కి పోదాము.

( అంతరాయం )

మూవ్ చేయడానికి పర్మిషన్ ఇస్తానని చెప్పానుకదా, షార్ట్ డిస్‌కషన్ అవుతోంది.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి: పాయింట్ ఆఫ్ ఆర్డర్‌కి కూడా మైక్ ఇవ్వరా? రూల్ 27 ప్రకారంగా ఏ సబ్జెక్ట్ నడుస్తున్నాసరే శుక్రవారము చివర రెండు గంటలూ ప్రైవేట్ మెంబర్ బిజినెస్ ఉంటుంది. అంతకుముందున్న అర్జెన్సీ ప్రకారంగా మూడు శుక్రవారాల్లో నెక్స్ట్ టైమ్ తీసుకుంటామని చెప్పడం జరిగింది. ఈనాడు వస్తుందని ఆశించాము. చివరి రెండు గంటలంటే 11.30 నుండి 1.30 వరకూ. ఇప్పుడు 11.30 అయింది.చివరి అరగంటో, గంటోఅని చెప్పండి. అప్పుడు ఈ చర్చతో సంబంధం లేకుండా ఆ టైమ్‌కే ప్రారంభిద్దాము.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: ఈడిస్‌కషన్ పూర్తయిన తరువాత మూవ్ చేద్దాము.

శ్రీ జలీల్‌ఖాన్(విజయవాడ-1): తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత స్థానికసంస్థలను పూర్తిగా నిర్లక్ష్యం చేయడం జరుగుతోంది. స్థానిక సంస్థల్లో ట్యాక్సులు పెంచాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడం జరిగింది.స్థానిక సంస్థలను ఆదుకోవలసింది రాష్ట్ర ప్రభుత్వమే. ఆదుకోకుండా, ప్రతీ ఆర్గనైజేషన్ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం

జోక్యం చేసుకొంటోంది. మా విజయవాడ నగరానికి దాదాపు రు.16 కోట్లు ట్యాక్స్ రావలసినది. గత సంవత్సర కాలం నుండి పెండింగ్‌లో ఉంది. దానిలో రోడ్డు స్పెషల్ గ్రాంట్ రు.5.76 కోట్లు రావాలి.ప్రొఫెషనల్ ట్యాక్స్ రు.4 కోట్ల చిల్లర రావాలి. ఎంటర్‌టైన్‌మెంట్ ట్యాక్స్ రు.110 లక్షలు రావాలి. ఇతర ట్యాక్స్‌లతో రు.16 కోట్లు రావలసి ఉంది. ఈ ట్యాక్స్‌లు ఇవ్వకుండా , మేము ప్రజల మీద, స్థానిక సంస్థలు,కార్పొరేషన్ తరఫున పెంచితే ప్రజలు ఎదురుతిరిగే ప్రమాదం ఉంది. గౌరవ ముఖ్యమంత్రిగారు కార్పొరేషన్ ఎన్నికల్లో వచ్చి గత రెండు సంవత్సరాల ముందు ఈ విజయవాడ నగరాన్ని హైదరాబాదుగా తీర్చిదిద్దుతామన్నారు. అలా చేసిన ఉదాహరణఎక్కడా లేదు. కానీ మాకు రావలసిన నిధులు ఇవ్వలేదు. ఒక ప్రక్క ప్రభుత్వపరంగా రేట్లు పెంచుతున్నారు. ఈ స్థానిక సంస్థలను కూడా, మీ ఆదాయం పెంచుకోండని అంటున్నారు.

గతంలో వీరు విధించిన విద్యుత్ ఛార్జీలవల్ల విజయవాడ కార్పొరేషన్‌కి రు.3 కోట్ల భారం పెరిగింది. కృష్ణానది ప్రక్కనే ఉన్న మాకు నీటి వసతి సరిగ్గా లేదు. నిధుల కొరత వల్ల 8 యంజిడి, 10 యంజిడి ప్లాంట్స్ ఆగిపోయాయి. అండర్‌గ్రౌండ్ డ్రైనేజ్ లేదు. రోడ్డు వసతి లేదు. గౌరవ వ్యవసాయ మంత్రిగారు, విజయవాడ నగరం గురించి దాని నిధులు రాబట్టడం కోసం వారు ఏ రోజూ సెషన్స్‌లో నోరు విప్పి మాట్లాడిన ఉదాహరణ కనబడడం లేదు. ఈనాడు మా సంస్థలోఆదాయాలు పెంచుకోమంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వ పరంగా రోజూ ట్యాక్స్‌లు విధిస్తున్నారు. స్థానిక సంస్థలను ట్యాక్స్‌లు పెంచమంటున్నారు. మా జిల్లాకు సంబంధించినంతవరకూ చిన్న కొట్టు పెట్టుకునే విషయంలో కూడా మంత్రిగారు కార్పొరేషన్‌తో జోక్యం చేసుకుంటున్నారు. వారిని చాలా గౌరవిస్తాము. వారు జోక్యం చేసుకొని కొన్ని నిధులు తీసుకురావడంలో మాట్లాడితే బాగుంటుందని తమ ద్వారా తెలియచేస్తున్నాను. విజయవాడలో ఒక రైతుబజార్‌తప్ప ఏ బజారూ కనిపించదు. ఏ అభివృద్ధి కనిపించదు.

మా విజయవాడ నగరంలో రోడ్ల పరిస్థితి అధ్వాన్నంగా ఉంది. అండర్‌గ్రౌండ్ డ్రైనేజ్ సిస్టం లేదు. దోమలబెడద ఉంది. ప్రభుత్వ ఆసుపత్రి పరిస్థితి చూస్తేనే తెలుస్తుంది. ముఖ్యమంత్రి నేను స్వర్ణాంధ్ర చేస్తానంటారు. ఎంతో చరిత్రకలిగిన విజయవాడ నగరంలో ప్రభుత్వ ఆసుపత్రి పరిస్థితి అధ్వాన్నంగా ఉంది. ఇటువంటి పరిస్థితిలో ప్రజలను ఆదుకోకుండా, ఎటువంటి సౌకర్యాలు కల్పించకుండా కార్పొరేషన్‌కి రు.16 కోట్ల నిధులు బాకీ ఉండి, ట్యాక్స్ పెంచితే ఈ రోజు ప్రజలకు సమాధానం చెప్పే పరిస్థితిలో లేము. గత కార్పొరేషన్ ఎన్నికల్లో గౌరవ ముఖ్యమంత్రి రాత్రి రెండు గంటల వరకూ ఎన్నికల ప్రచారంలోపాల్గొని మా మేయర్ అభ్యర్థిని గెలిపిస్తే హైదరాబాదు నగరంగా తీర్చిదిద్దుతామన్నారు. ఆ పరిస్థితిలో ప్రజలు నమ్మలేదు. నా నియోజకవర్గంలోనూ ముఖ్యమంత్రిని నమ్మలేదు. 14 మంది కార్పొరేటర్స్ కాంగ్రెస్‌పార్టీవారు గెలిచారు. మేయర్ అభ్యర్థికి మెజారిటీ రావడం జరిగింది. దురదృష్టవశాత్తు రెండూ నా నియోజకవర్గాల్లో ఉండడంవల్ల సగం నియోజకవర్గంలో మేయర్ అభ్యర్థికి తక్కువ రావడంవల్ల మా కాంగ్రెస్ పార్టీమేయర్ అభ్యర్థి తక్కువ ఓట్లతో ఓడిపోవడం జరిగింది.ఇటువంటి పరిస్థితిలో వాస్తవంగా చైతన్యం గలిగిన విజయవాడ ప్రజలకు ముఖ్యమంత్రి మాటలు, మంత్రిగారి మాటలు తెలుసు. కాబట్టి వారునమ్మలేదు. కాంగ్రెస్‌పార్టీవారిని 24 మందిని కార్పొరేటర్స్‌గా గెలిపించడం జరిగింది. నా నియోజకవర్గంలో ముగ్గురు తెలుగుదేశం వారు గెలిచారు. 14 మంది కాంగ్రెస్‌వారు కార్పొరేటర్స్‌గా గెలిచారు.

మాకు ఇంతడబ్బు, హంగు, ఆర్భాటము, పోలీసు యంత్రాగం లేదు. నిన్నగాక మొన్న జరిగిన ఎన్నికలలో రు.32 కోట్లు ఖర్చు పెట్టుకొని కే వలం మేయర్ అభ్యర్థులను గెలిపించారు. ఇటువంటి స్థానిక సంస్థలను గౌరవించకుండా ఆ నిధులు రానివ్వకుండా ఆదుకోకుండా ఆదాయాన్ని పెంచుకోమంటున్నారు. కృష్ణానది ఒడ్డున ఉన్న విజయవాడ నగరంలోనే నీటివసతి లేదు. ట్యాక్స్ పెంచడం గొప్పకాదు. చెప్పేది ఒకటి, చేసేది ఒకటి. ఇంత పొలిటికల్ చరిత్ర కలిగిన విజయవాడ నగరాన్ని ఏమి చేస్తున్నారు, ఏ విధంగా అభివృద్ధి చేస్తున్నారు. ప్రజలను ఏ విధంగా ఆదుకుంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కోట్ల

విజయభాస్కరరెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 100 శాతానికి మించి ఒక్క పైసా కూడా పెంచడానికి వీలు లేదనిఆ నాడు ఆర్డినెన్స్‌జారీ చేశారు. ఈ ప్రభుత్వం ప్రజలను ఆదుకుంటున్నామని అంటున్నారు.

మంచి సలహాలను ఇవ్వమంటున్నారు. ఇంతవరకూ ఇచ్చిన ఒక్క సలహాకూడా పాటించలేదు. నా వద్దయితే ఒకటి, రెండు టన్నుల సలహాలు ఇచ్చిన కాగితాలు ఉన్నాయి.ఒక్కటీ ఇవ్వలేదు. ముఖ్యంగా హార్ట్ పేషంట్స్‌కి డబ్బులు రావలసినవి కూడా ఇవ్వడం లేదు. పొద్దాక, ఉదయం వరకూ డిడిఆర్‌సి మీటింగ్‌లోఅడుగుతూనే ఉన్నాము. ముఖ్యమంత్రిగారికి వ్రాస్తున్నాము, చెబుతున్నాము.వినే నాథుడు లేడు. మాటలు చెబుతున్నారు. విజయవాడ నగరంలో ట్యాక్స్ పెంచడానికి, ప్రజలకు అన్యాయం చేయడానికి మాకిష్టం లేదు. వాటర్ ఛార్జెస్ పెంచమని చెప్పారు. దానిలో మేము సుముఖంగా లేము. కొన్ని విషయాలలోమంత్రిగారు జోక్యం చేసుకొని ప్రభుత్వపరంగా చేస్తున్నారు. కౌన్సిలర్స్‌ని గౌరవించకుండా, మేయర్లను గౌరవించకుండా, కార్పొరేటర్స్‌ని గౌరవించకుండా జిల్లా మంత్రిగా మున్సిపల్ శాఖామంత్రిగారికి చెబితే జిల్లా మంత్రిగారిని పెద్దగా గౌరవించి వారి మాట తీసివేయకుండా, విషయాలు తెలుసుకోకుండా, శోభనాదీశ్వరరావుగారు ఫోన్ చేశారంటే, మున్సిపల్ శాఖామంత్రి ఊ అనక తప్పదు. వారికి అసలు అక్కడి విషయాలు ఏమీ తెలియవు. శోభనాదీశ్వరరావుగారు చెప్పారుకదా ఇచ్చానంటున్న అటువంటి పరిస్థితి పరిపాలన ఈ రాష్ట్రంలో ఉంది, జరుగుతోంది.

ఈట్యాక్స్‌లను పెంచే విషయం మానుకోవాలి. ప్రజలను ఆదుకోవాలి. ఏ మాటలయితే చెబుతున్నారో ఆ మాటను నిలబెట్టుకోవాలి. కేవలం మాటలతో పరిపాలన జరుగుతోంది. ఇక ముందు ఎన్ని ప్రయత్నాలు చేసినా రాబోయే జనరల్ ఎన్నికల్లో వారి వాస్తవాలు తెలుస్తాయి. ప్రజలు అన్నీ తెలుసుకున్నారు. గుణపాఠం చెబుతారని తెలుపుతూ, నాకు అవకాశం ఇచ్చినందుకు తమకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.
ఉ.11.50

శ్రీ బండారు సత్యనారాయణ మూర్తి (పరవాడ):- అధ్యక్షా, నేడు కాంగ్రెస్ మిత్రుల ఉపన్యాసం వింటుంటే ఒక సామెత గుర్తుకి వస్తోంది. గాదిలో బియ్యం గాదిలోనే ఉండాలి, అబ్బాయి మాత్రం బీరకాయలాగా ఉండాలన్న చందంగా ఉంది. ఏ స్థానిక సంస్థలైనా సక్రమంగా ఉండాలంటే, వాటికి స్వయం ప్రతిపత్తి కావాలి. అందుకని, మున్సిపాలిటీల యాక్టు వచ్చిన తరువాత స్వయం ప్రతిపత్తి మీద మునిసిపాలిటీలు సర్వైవ్ కావాలని యాక్టులోని ప్రొవిజన్‌లో ఇవ్వడం జరిగింది. ట్యాక్స్ పేయర్స్ నుండి పన్నులు వసూలు చేసుకొని,ఆ పన్నుల ద్వారా వచ్చే ఆదాయముతో ఆయా మునిసిపాలిటీలను అభివృద్ధి చేయాలి. ఈ ఆర్డినెన్స్‌ని 1993వ సంవత్సరంలో కాంగ్రెస్ వారే తెచ్చారు. శ్రీ కోట్ల విజయభాస్కరరెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు, 300శాతం,400శాతం పెంచినప్పుడు మేము ఆందోళన చేశాము. మునిసిపల్ చట్ట ప్రకారం ప్రతి 5 సంవత్సరాలకు ఒక మారు రివిజన్ చేసుకోవాల్సిన బాధ్యత ఆయా లోకల్ బాడీస్ పై ఉందని చెప్పారు. ఈ మునిసిపల్ చట్టాన్ని మేము క్రొత్తగా తేవడం లేదు. 1964వ సంవత్సరంలో కాంగ్రేస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడే, ప్రతి 5 సంవత్సరాలకు ఒక మారు రివిజన్ చేసుకోవాలని ప్రొవిజన్ పెట్టారు. క్వాలిటీ అడ్మినిస్ట్రేషన్ కావాలని, మునిసిపాలిటీలు పరిశుభ్రంగా ఉండాలని ప్రజలు ఆశిస్తున్నారు. చంద్రబాబునాయుడు గారు ముఖ్యమంత్రి కాగానే, మునిసిపాలిటీల అభివృద్ధి కోసం ప్రతేకమైన కార్యక్రమాలు చేపట్టారు. సుమారు 54 మునిసిపాలిటీల్లో మంచినీటి సమస్యను తీర్చారు. హడ్కో ద్వారా రూ.600 కోట్లు లోన్స్ తీసుకువచ్చారు. దీంట్లో 30% ఆయా మునిసిపాలిటీలు పే చేయాల్సి ఉంది. అవి పే చేయలేని పరిస్థితిలో ఉంటే, ఆనాడు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకించి రూ.90 కోట్లను గ్రాంటుగా కాంట్రిబ్యూట్ చేసి ఆయా మునిసిపాలిటీలకు ఇవ్వడం జరిగింది. మునిసిపాలిటీలు క్వాలిటి ఆఫ్ వాటర్ ఇస్తున్నాయి. కోట్లాది రూపాయలు ఖర్చౌతోంది. విజయనగరం లో రూ.25 కోట్లు, మహబూబ్‌నగర్‌లో 34 కోట్లు, అయింది. మా మిత్రులు చంద్రశేఖరరావు గారు మాట్లాడారు. సిద్ధిపేటకు కరీంనగర్‌లోని మానేరు డ్యామ్ నుండి వాటర్ ఇస్తున్నారు. ప్రభుత్వమైతే సౌకర్యాలు కల్పిస్తోంది, కానీ వాటిని కొనసాగించాల్సిన బాధ్యత మునిసిపాలిటీలపై ఉంది. ఆ దృక్పధంతో నేడు ఈ ప్రభుత్వం ఆ

స్కీమ్స్ కంటిన్యూ చేయాలని, ఆయా మునిసిపాలిటీలు పరిపుష్టంగా వుంచడానికే యాక్టులో ఈ ప్రొవిజన్ ఉంది. దాని ప్రకారంగా 1998లో రివిజన్ చేయాల్సిఉన్నప్పటికీ, చంద్రబాబునాయుడు గారు రివిజన్ చేయలేదు. ఇప్పుడు మునిసిపల్ ఛైర్మన్‌లను సంప్రదించి రివిజన్ చేస్తున్నారు. రివిజన్ కూడా ఆయా మునిసిపాలిటీలను సొంతముగా, తమకు తాము ఆలోచించి చేయమని చెప్పిందే తప్ప, రాష్ట్ర ప్రభుత్వం ఏదో రుద్ది, ముక్కుపిండి వసూలు చేయడం లేదని తెలియజేస్తున్నాను. ఈ పన్నులు పెంచే విధానం కొత్తది కాదు. రాష్ట్ర ప్రభుత్వాలు కొన్ని పన్నులను వేస్తుంటాయి. అలాగే మునిసిపాలిటీలు కొన్ని పన్నులు వేసి అభివృద్ధి చేసుకొంటున్నాయి. ఇంతకు ముందు సభ్యులు ఎన్నికల గురించి చెప్పారు. అధ్యక్షా, మొన్న జరిగిన ఎన్నికల్లో 6 కార్పోరేషన్స్‌కి గాను 5 కార్పోరేషన్స్‌ని తెలుగుదేశం గెలుచుకొంది. 109 మునిసిపాలిటీలలో 70 మునిసిపాలిటీలు తెలుగుదేశం గెల్చుకొంది. మునిసిపాలిటిలను అభివృద్ధి చేసి,అనేక కార్యక్రమాలు చేయడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. ప్రభుత్వం ఇస్తున్న నిధులకు మ్యాచింగ్ గ్రాంటుగా వాౕ పన్నులు వేసుకొంటుంటే, పన్నులను తెగ పెంచేస్తున్నారని ప్రజలను రెచ్చగొట్టి ఈ ప్రభుత్వాన్ని అభాసుపాలు చేయడానికి వారు ప్రయత్నిస్తున్నారు. ఇది దురదృష్టకరమని తెలియజేస్తున్నాను. వివేకానందరెడ్డి గారు మునిసిపల్ ఛైర్మన్‌గా పనిచేశారు. వారిహయాంలో మునిసిపాలిటీలకు స్వయం ప్రతిపత్తి కావాలని అన్నారు. అలాగే అధికారాలు ఇవ్వాలని అన్నారు. నేడు మాత్రం ప్రజలను రెచ్చగొడుతున్నారు. ప్రభుత్వానికి సరైన సూచనలు ఇవ్వాలని కోరుతున్నాను. హైదరాబాద్ మునిసిపల్ కార్పోరేషన్‌లో సెల్ఫ్ అసెస్‌మెంట్ నిమిత్తం ఉన్న విధానం చాలా బాగుంది. అదే విధానాన్ని మునిసిపాలిటీలకు కూడా చేయాలని కోరుతున్నాను. మునిసిపాలిటీలను మెరుగుపరిచే విధానాల్ని ప్రవేశపెట్టాలని కోరుతూ, ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

డా.కె.లక్ష్మణ్ :- అధ్యక్షా, రాష్ట్ర వ్యాప్తముగా మునిసిపాల్టీల్లో ఆస్థిపన్ను పెంపుదల దాదాపు 40% పట్టణాల్లో నివసిస్తున్న ప్రజలను కలవరపరుస్తోంది. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు, దాదాపు రూ.300 కోట్ల రూపాయల అదనపు రాబడి కల్పించవచ్చని ఇవ్వడం జరిగింది. వాస్తవానికి మున్సిపాలిటీలన్నీ స్వయం ప్రతిపత్తి సాధించాలంటే, ఈ కేంద్ర ప్రభుత్వం యొక్క గ్రాంటులు కానీయండీ, రాష్ట్ర ప్రభుత్వం సక్రమంగా, సకాలంలో వారికి అందజేసే స్వయం ప్రతిపత్తి కలిగించే అవకాశాలు కానీయండి ఇక్కడ ఎన్నో స్పష్టముగా ఉన్నప్పటికి, సక్రమంగా పన్ను చెల్లించే వారిపై మళ్లీ అదనంగా ఆస్థిపన్ను వేయడం ఏ విధంగానూ సమంజసంగా లేదు. రాష్ట్ర వ్యాప్తంగా ఏ మున్సిపాలిటీ చూసినా, కార్పోరేషన్ చూసిన ఏ మేరకైతే ట్యాక్స్ పేయర్స్ ఉన్నారో వారి పిరిధి పెంచాల్సిందిపోయి, సక్రమంగా ట్యాక్స్ చెల్లించే వారిపైనే ఆర్థిక భారం వేయడమన్నది సమంజసం కాదని తెలియజేస్తున్నాను. నేడు గ్రాంట్ల పేరుతో రాష్ట్ర ప్రభుత్వం వైపు నుండి వంద కోట్ల రూపాయలు రావాల్సి ఉంది. అది సక్రమంగా, సకాలంలో చెల్లిస్తే, ఈనాడు ఆర్థిక పరిపుష్టి పెంచుకొనే అవకాశం మున్సిపాలిటిలకు ఉన్నదనే విషయం ప్రభుత్వం గమనించాల్సిన అవసరం ఉంది. వినోదపు పన్ను పై ఇచ్చే నష్టపరిహారం గానీ, మోటరు వాహనాల పన్ను వాట పెంచడం, గతంలో ఎం.ఎల్.ఏ. లకు అభివృద్ధి పనుల పేరుతో రూ.50 లక్షలు ఇచ్చేవారు. ఆ విధంగా మళ్లీ అమలు చేస్తే మున్సిపాలిటీలపై ఈ అభివృద్ధి పేరుతో వ్యయాన్ని తగ్గించుకొనే అవకాశాన్ని ప్రభుత్వం గమనించాలి. ఈ రోజు అశాస్త్రీయంగా పన్ను విధానం కొనసాగుతోంది. దాన్ని తిరిగి పరిశీలించాల్సిన అనసరం ఉంది. ఎవరైతే ట్యాక్స్ చెల్లించాల్సిన వ్యక్తి, ఏ మేరకు ఎంత వరకు ఆ స్ట్రక్చర్స్‌కి ట్యాక్స్ చెల్లించాలని అనే నిర్ధారణ చేసుకొన్న పద్ధతిలో ఉంది. సోదరుడు వివేకానందరెడ్డి చెప్పినట్లు సెల్ఫ్ అసెస్‌మెంట్ విధానంలో, సెల్ఫ్ డిక్లరేషన్ విధానం ప్రవేశపెట్టడం వల్ల నేడు అదనపు రాబడి పెంచడం జరిగింది. ట్యాక్స్ పేయర్స్‌ని కూడా పెంచడం జరిగింది. ఈ విధానాన్నే మున్సిపాలిటీల్లో ప్రవేశపెడితే మధ్య దళారీల, మధ్యవర్తుల ప్రమేయం తగ్గే అవకాశం ఉంటుంది. నేడు ట్యాక్స్ ఇన్స్‌పెక్టర్, అసిస్టెంట్ మున్సిపల్ కమీషనర్ ఒకసారి ట్యాక్స్ విధించి, మళ్లీ తగ్గించే ప్రయత్నం చేస్తున్నారో, దాని వల్ల ట్యాక్స్ ఇన్స్‌పెక్టర్‌కి ఏదైతే అవకాశం కల్పిస్తున్నారో దానిని తొలగించడానికి సెల్ఫ్ డిక్లరేషన్ ఉపయోగపడుతుంది. అనుమతి పొందేప్పుడు ఏ విధంగానైతే ప్లాన్ సబ్మిట్ చేస్తామో, ఆ విధంగానే ప్రతి స్ట్రక్చర్, ప్లింత్ ఏరియా అంతా ఉంటుంది, అది ఆర్.సి.సి. కానీ, అజ్‌బెస్టస్ కానీ, టైల్స్‌ది కానీ నిర్దిష్టమైన విధానంలో రూపొందించడానికి గాను ఆ మేరకు అమలుచేస్తే బాగుంటుంది. జోనల్ వ్యవస్థ క్రింద ఒక పత్రికలో రాయడం జరిగింది.

కర్నూల్‌లో మన సోదరుడు, పారిశ్రామిక నేత్త అయిన వెంకటేశ్ గారు ఉండే వీధిలో, ప్రక్కన ఉన్న స్లమ్‌లో పూరి గుడిసెలో, ఉండే వానికి కూడా చదరపు గజానికి అదే సొమ్ము వసూలు చేస్తున్నారు. అది సబబుగా లేదు.

మ. 12.00

కాబట్టి జోన్ వర్గీకరించడంలో యాజ్‌బెస్టాస్ ఇల్లు ఉంటుంది. స్లమ్ లో ఆర్‌సిసి ఇల్లు ఉంటుంది. కాబట్టి అలా అయినప్పటికీ కూడా ఎవరో ఒకరు పొరపాటున ఆ ఆ జోన్‌లో పేద వాడు ఇల్లు కట్టుకుని ఉండవచ్చు. అతను ప్రభుత్వం నుంచి గానీ , ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్ నుంచి గానీ అప్పు తీసుకుని ఇల్లు కడితే ఆ అప్పు , అసలు , వడ్డీ ప్లస్ ఆస్తి పన్ను చెల్లించవలసి వచ్చి దానిని చెల్లించ లేక ఆ ఇంటిని అమ్ముకునే పరిస్థితులు కలిగిన ఉదంతాలు పట్టణాలలో చాలా ఉన్నాయి . ఆర్థిక వనరులను పెంచుకోడానికి మనకు అనేక మార్గాలున్నాయి. కనుక పట్టణాలలో ఆ విధంగా సామాన్యుడిపై ఆర్థిక పరమైన భారాన్ని మోపకుండా మునిసిపాలిటీలలో ఆస్తి పెంపు విధానాన్ని పునఃపరిశీలించాలని కోరుతున్నాను.

ఈ నాడు అనేక ప్రైవేట్, ప్రభుత్వ ఆస్తులు ఉన్నాయి. అవి డాటా, రిలయెన్స్, బిఎస్ఎన్ఎల్ ఇతరత్రా, రోడ్ కటింగ్ చార్జీల పేరు మీద పన్నులు వసూలు చేస్తున్నారు. ఆ విధంగా వసూలు చేయవలసిన అవసరం ఎంత ఉందో మునిసిపాలిటీ వారు, మంత్రి గారు ఒకసారి ఆలోచించాలి. ఏ మేరకు ఈ కేబుల్ సిస్టెమ్‌లో కేబుల్ కోసం మునిసిపాలిటీకి ఎంత చెల్లించారు అన్న వాస్తవాలను తెలుసుకోవాలి. అవి తెలియజేస్తే వాటి ద్వారా కోట్లాది రూపాయల రాబడి మునిసిపాలిటీకి రావలసి వుంది . ఆ పేరు మీద ఎగవేతకు అధికారులంతా కుమ్మక్కై ఆ విధంగా రోడ్ కటింగ్ ,రోడ్ లేయింగ్ చార్జెస్ చెల్లించకుండా దాటవేసిన ఉదంతాలు ఎన్నో ఉన్నాయి.

కనుక ప్రైవేటు ఆస్తుల ద్వారా ఆర్థిక వనరులను సమకూర్చుకోవడానికి మునిస్పాలిటీలు ప్రయత్నం చేయాలి. అప్పుడే సామాన్యుడి మీద భారం పడకుండా వుంటుంది. ఆ విధంగా పన్నులు వసూలు చేయాలి .

హైదరాబాదు ప్రక్కన ఉన్న రంగా రెడ్డి జిల్లాలో 12 మునిస్పాలిటీలు వున్నాయి ఈ రోజు రూ. 46.09 కోట్లు ఆస్తి పన్ను పేరిట వసూలు చేస్తూ వుంటే , ఈ ఉత్తర్వులు జారీ చేయబడిన తర్వాత ఆదాపు రూ. 92.19 కోట్ల పన్ను వసూలు చేసే విధానానికిగాను వారు ఆలోచన చేస్తున్నారు. ఇది ఎంత మాత్రం సమంజసం కాదు. అంతేగాకుండా రంగా రెడ్డి లోని 12 మునిసిపాలిటీల మీద భారం పడటంతో అక్కడి వారంతా ఆందోళన చెందుతున్నారు.

మన మంత్రి గారు ప్రాతినిధ్యం వహించిన కూకట్‌పల్లి మునిస్పాలిటీలో రూ. 6.40 కోట్ల పన్ను వసూలు చేస్తూ వుంటే ఇప్పుడు ఈ ఉత్తర్వుల ద్వారా రూ.12.40 కోట్లు వసూలు చేయాలని చెప్పబడింది. స్పష్టంగా ఆదేశాలు జారీచేశారు. అందులో కూడా మాగ్జిమం ఎంతమేరకు అవకాశం వుంటే అంతమేరకు ఆస్తి పన్ను పెంచాలని ఆ ఉత్తర్వులో చెప్పారు. ప్రభుత్వం మంత్రి గారు ఎంతో నిర్దుష్టమైన ఆదేశాలు జారీ చేయనప్పటికీ ఇంత మేరకు పూర్తిగా మునిసిపాలిటీలకు హక్కు కల్పించామని చెప్పినప్పటికీ ఉత్తర్వులలో మాత్రం స్పష్టంగా తెలియ జేస్తున్నారు. ఈ 12 మునిసిపాలిటీలలో ఏ ఒక్క మునిసిపాలిటీలో కూడా వంద శాతం ఆస్తి పన్ను పెంచమని ఎక్కడా లేదని తెలియజేస్తున్నాను. కాప్రాలో ఈ రోజు రూ. 5.14 కోట్లు వసూలు చేస్తూ ఉంటే, ఉత్తర్వుల ద్వారా రూ.10.28 కోట్లు వసూలు చేయమని అక్కడి వారు ప్రతిపాదన చేశారు. మల్కాజ్‌గిరిలో రూ. 3.58 కోట్ల ఆస్తి పన్ను వసూలు అవుతూ వుంటే, ఈ ఉత్తరువు ద్వారా రూ.7.06 కోట్లు వసూలు చేయాలనే ప్రతిపాదన సిద్ధంచేశారు. ఉప్పల్‌లో రూ. 5.45కోట్లు ఇప్పుడు ఆస్తి పన్ను వసూలు చేయబడుతూ వుంటే, దానిని రూ. 10.90 కోట్లు వసూలు చేయడానికి ప్రతిపాదనలు సిద్ధమై ఉన్నాయి. పట్టణాలలో ఉన్న పేదవారంతా ఈ విషయమై ఆందోళన చెందుతున్నారు. కనుక ప్రభుత్వం ఒక శాస్త్రీయ పద్ధతిలో ఏ మేరకు పన్ను చెల్లించాలో ఆ పన్ను చెల్లించే వారే నిర్ణయించే పద్ధతి ప్రవేశపెట్టాలి తప్ప,

మధ్యదళారీలు, మధ్యవర్తులకు ఏమాత్రం  అవకాశం లేకుండా సెల్ఫ్ డిక్లరేషన్, సెల్ఫ్ ఎస్సెస్‌మెంట్  విధానాన్న ప్రవేశపెడితే బాగుంటుంది.  5 సంవత్సరాలకు పెంచవలసిన పన్నును మనం పెంచలేక పోవడం మూలంగా, అప్పటి నుంచి ఇప్పటికి ఎనిమిదో, తొమ్మిదో సంవత్సరాలు  కావడం మూలంగా  వందో, రెండొందలో, మూడొందలో  పెంచడం జరుగుతున్నది.  ఆవిధంగా పెంచాలని అధికారులు చెప్పడం ఏమాత్రం సబబు కాదని , సెల్ఫ్ ఎస్సెస్‌మెంట్ విధానాన్ని మునిసిపాలిటీలలో ప్రవేశపెట్టడానికి చట్టబద్ధతను కల్పించవలసిన అవసరం ఉందని మంత్రి గారిని కోరుతున్నాను.  ఈ సూచనలను ప్రభుత్వ, ప్రైవేట్  సంస్థలు మునిసిపాలిటీలకు చెల్లించవలసిన  ఆర్థిక విధానం ద్వారా దానిని వారు సక్రమంగా వసూలు చేస్తూ ప్రభుత్వానికి రావలసిన గ్రాంట్స్, ఎంటర్‌టైన్‌మెంట్ టాక్స్, మోటర్ వెహికిల్ టాక్స్ ఇవన్నీ  సక్రమంగా  వసూలు చేసినట్లైతే ఈ రూ. 300 కోట్ల అదనపు భారం సామాన్యుడి మీద పడదు.  కనుక దానిని మంత్రి గారు గమనించాలని కోరుతున్నాను.  నాకు అవకాశం  ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ బి.నారాయణ రెడ్డి (అనంతపురం):-  అధ్యక్షా,  మునిసిపాలిటీల చట్ట ప్రకారం టాక్స్ వేయడం గానీ, తగ్గించడం గానీ, పెంచడం గానీ అన్నీ మునిసిపాలిటీ చట్ట ప్రకారం కౌన్సిలుకు ఉంది .  తర్వాత ఛైర్మన్‌కు, ఆ తర్వాత  కమీషనర్‌కు  ఉంది . అలాంటి పరిస్థితులలో ప్రభుత్వం ఈ రోజు కమీషనర్‌కు అవకాశం ఇవ్వడమే కాకుండా  అపీల్ అధికారం కూడా  కమీషనర్‌కు ఇచ్చినపుడు, ఈ  అధికారాన్ని సక్రమంగా వినియోగించుకోడానికి అవకాశం ఉంటుందా? దయచేసి ఆలోచించండి.  అపీల్ అథారిటీ కూడా వారికే  ఉండటం మూలంగా కొంత దుర్వినియోగం కావడం గానీ, లంచాలు తీసుకునేందుకు కానీ అవకాశం వుండే పరిస్థితి ఉంది.

ముఖ్యంగా ప్రభుత్వం నుంచి రావలసిన నిధులను మునిసిపాలిటీలకు ఇవ్వకుండా ఎలక్ట్రిసిటీ బోర్డ్, బకాయిలు వున్నటువంటి వాటికి అడ్జెస్ట్ చేసినపుడు ప్రభుత్వానికి  ఒక సిస్టమ్, ప్రభుత్వానికి నిధులు రావలసినపుడు ఒక పద్ధతిని, ప్రభుత్వం నుంచి నిధులు పోవలసి వచ్చినట్లయితే మరొక పద్ధతిని  పెడితే  మొత్తం సిస్టమ్ కొలాప్స్ అయితే చాలా ఇబ్బంది కరమైన పరిస్థితులు ఏర్పడతాయి.

ముఖ్యంగా ప్రభుత్వానికి రావలసిన నిధులను వసూలు చేసే విధానంలో అవలంభించే  పద్ధతులను గమనించినట్లయితే, మునిసిపాలిటీలకు  ఎంటర్‌టైన్‌మెంట్ టాక్స్  థియేటర్స్ ద్వారా రావలసిన నిధుల మీద చూసినట్లయితే ఈ రోజు పట్టణాలలో ఉండే థియేటర్స్‌లో  కొత్తగా సినిమా రిలీజ్ అయినపుడు ప్రతి టికెట్టుకూ క్లాస్ అన్న విచక్షణ లేకుండా  రూ. 50 లకు , టాక్స్ విషయంలో ఏ మాత్రం మార్పు లేకుండా రూ. 20  టికెట్‌ను రూ. 50 కే అమ్మే పరిస్థితి ఏర్పడుతున్నది.

ఈ పరిస్థితులలో  మునిస్పాలిటీలకు రావలసిన ఆదాయానికి గండి కొట్టడానికి అవకాశం ఉంది.  తర్వాత ఎలక్ట్రిసిటీ బోర్డ్‌లో ఉన్నటువంటి ఏరియాకు  రావలసిన ఎగ్జెంప్షన్  ప్రభుత్వం ఇచ్చినపుడు ఎలక్ట్రిసిటీ కూడా మునిసిపాలిటీకి ఇచ్చే  రీ పేమెంట్‌కి, ముఖ్యంగా  త్రాగు నీటికి  ఇవ్వవలసిన వెహికిల్స్‌కు మోటార్స్‌కు యిచ్చే కరెంట్‌లో గానీ  ఇచ్చే ఎగ్జెంప్షన్  తప్పకుండా ఇవ్వవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది .

ఈ రోజు టాక్స్ వసూలు చేసే పరిస్థితి ముఖ్యంగా రాయలసీమలోని అనంతపురం జిల్లా లోను, అనంతపురం పట్టణంలోనూ చాలా విపరీత ధోరణిలో ఉంది.  ప్రభుత్వం నుంచి సౌకర్యాలు,  ఎలాంటి అభివృద్ధి పనులూ  ఇంతవరకూ జరగడం లేదు.  అక్కడ వారికి నీరు సరైన విధంగా యిచ్చే పరిస్థితి లేదు.  రోడ్ సౌకర్యాలు లేవు .   అలాంటి పరిస్థితులలో  మరల టాక్స్ పెంచాలని ప్రపోజల్స్ వచ్చినపుడు  అక్కడి ప్రజలు దానిని సహించే పరిస్థితి లేదు.

ముఖ్యంగా కొన్ని ప్రాంతాలలోఅక్కడ వున్న పరిస్థితులను గ్రహించుకుని టాక్స్ పెంచడానికి అవకాశాలు లేని పరిస్థితులున్నాయి. అలాంటి చోట్ల ప్రభుత్వం ఇవ్వవలసిన బకాయిలను ఎట్టిపరిస్థితులలోనూ ఆపకుండా, వారికి నిధులు రిలీజ్ చేసి , అక్కడున్న మునిసిపాలిటీలకు రీ పేమెంట్ చేస్తే, అక్కడి అధికారులు ప్లాన్ ప్రకారం చేసుకోవడానికి అవకాశంవుంటుంది.

అలాగే ప్రభుత్వం ఎలక్షన్స్ కంటే ముందుగానే ముఖ్యంగా తిరుపతిలో దేవస్థానం ల్యాండు కొరకు ప్రభుత్వం నుంచి కోర్టుకు వెళ్లి వారు గెలుచుకున్న ఏరియాలను, అంటే కోర్టు గెలిచినట్లు ఇచ్చిన ఆర్డర్స్‌కు ఎలక్షన్స్‌లో ఎగ్జెంప్షన్ యిచ్చి ఎవరు వుంటున్న ఇళ్లు వారివే అని నిర్ణయం తీసుకున్నారు. గ్యాస్ రేట్ పెంచుతున్నామని చెప్పినపుడు ఎలక్షన్స్ ఉన్నాయి కనుక గ్యాస్ ధరను పెంచుతున్నామంటే పరిస్థితులు మారే అవకాశం ఉందని , ధర పెంచడం లేదని చెప్పారు. ఎలక్షన్స్ ముందు ఆ విధంగా చెప్పి, ఎలక్షన్స్ ఐన తర్వాత గ్యాస్ ధరను పెంచారు. ఇప్పుడు దాని గురించి మనం మాట్లాడే పరిస్థితి లేదు. ఇక మునిసిపల్ ఎలక్షన్స్ ఈ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత జరిగాయి. ఎలక్షన్స్‌కు ముందు ఫలానా టాక్స్ పెంచబోతున్నాము, దానిని ఏ మునిస్పాలిటీ నిధులను ఆ మునిస్పాలిటీలే భరించాల్సి ఉంటుందన్నారు. మునిసిపాలిటీకి వచ్చే జీతం అంతా ప్రజలే భరించాలని ఎలక్షన్స్‌కు ముందు చెప్పారు. ఇప్పుడు వారు తీసుకున్న నిర్ణయాన్ని బట్టి టాక్స్‌ను విపరీతంగా పెంచి ప్రజలపై భారాన్ని వేయాలనుకున్నారు. ఇది సమంజసం కాదు.

మ.12.10

పన్ను పెంచవలసిన దాంట్లో మాత్రం ఏకీభవిస్తు న్నాము. చట్ట ప్రకారం ఉన్న కౌన్సిల్సుకు అధికారం ఇవ్వలేదు. ఆ అధికారంలో అపీల్ అథారిటి అనేది వేరే దానికి పెట్టి సరైన నిర్ణయం తీసుకున్నప్పుడు మున్సిపాలిటీస్‌లో ప్రజలకు సౌకర్యాలు చేకూర్చడానికి అవకాశం ఉంటుంది. ప్రభుత్వం నుంచి నిధులు ఇవ్వకుండా కార్యక్రమాలు చేసుకోండి ప్రజలపైన భారం అయినా వేయండి మమ్ములను మాత్రం డబ్బు మాత్రం అడగకుండా వుంటే చాలు,ప్రభుత్వం నిర్ణయం మాత్రం సరైన విధానం కాదు. ప్రభుత్వంకు ప్రజల నుంచి వచ్చే డబ్బులు మున్సిపాలిటీస్‌కు ఇవ్వవలసిన నిధులు తప్పకుండా వాటి షేర్ ప్రకారం ఇవ్వాలి. సెంట్రల్ గవర్నమెంటు నుంచి నిధులు కోసం రాష్ట్ర ప్రభుత్వం పర్సంటేజి పెంచుతున్నది, ఆ పద్దతిలోనే మున్సిపాలిటీస్‌కు రావలసిన షేర్ పెంచాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. మున్సిపాలిటీస్‌కు ఇవ్వవలసిన నిధులను ఆపకుండా ఈ నెల ఆఖరు లోపల ఇవ్వాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. ఎన్నికలు వచ్చినప్పుడు మున్సిపాలిటీస్‌కు రావలసిన నిధులను ఇన్‌క్రీజ్ చేయడం, ఎన్నికలు అయిపోయిన తరువాత చేసిన పనులకు కూడా డబ్బులు ఇవ్వకుండా ఉండడం మంచిది కాదు. ఇంతవరకు అనంతపురం మున్సిపాలిటికి రావలసిన కోట్లాది రూపాయలు ఇవ్వకుండా ఇచ్చినటువంటి నిధులు విద్యుత్‌కు ఎడ్జెస్టు చేసినప్పుడు ముఖ్యంగా జీతాలు కూడా ఇచ్చే పరిస్థితి లేదు. అనంతపురం మున్సిపాలిటీకి బకాయిలు ప్రభుత్వం వెంటనే రిలీజ్ చేయాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె.వెంకటరెడ్డి(నల్గొండ): అధ్యక్షా, ఈ ప్రభుత్వం విచక్షణారహితంగా పెంచబోయే ఆస్థి పన్నులు వెంటనే ఉపసంహరించాలని డిమాండు చేస్తున్నాము. గత రెండున్నర సంవత్సరాల నుంచి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ధరలు పెంచడంలో పోటీపడుతున్నాయి. దీనితో సామాన్య జీవి పూర్తిగా బ్రతకలేని విధంగా తయారు అయినది. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొన్న విద్యుత్ చార్జిలు పట్టణలో నివసించే ప్రజలు వారి సంపాదనలో సగభాగం విద్యుత్ చార్జీలకు పోతున్నది. కేంద్ర ప్రభుత్వం గ్యాస్, కిరోసిన్ ధరలను పెంచితే సామాన్య ప్రజలు బ్రతకలేకుండా ఉన్నారు. ప్రజలు గ్రామాలలో బ్రతకలేక పట్టణాలకు వస్తే పట్టణ ప్రాంతాలలో బ్రతకలేని విధంగా ఉన్నారు. ప్రభుత్వం వారు మున్సిపాలిటీస్‌కు పన్నులు పెంచమని ఆదేశాలు ఇవ్వలేదని చెప్పారు. ఉదాహరణకు నల్గొండ మున్సిపాలిటి తీసుకుంటే 300 శాతం పెంచడం జరిగింది. 1993 తరువాత ఇంతవరకు పన్నులు పెంచలేదని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఎంత పెంచిందో మంత్రిగారు చెప్పవలసి వుంటుంది. అప్పుడు కేవలం నామమాత్రంగా 10 శాతం మాత్రమే పెంచడం జరిగింది. 10 సంవత్సరాల తరువాత ఒకేసారి 300 శాతానికి పెంచడం

మంచిది కాదు. పారిశుద్ధ్యం, త్రాగునీరు, వీధి దీపాలు కొన్ని సౌకర్యాలు కల్పిస్తామని, రాజ్యాంగం 74 సవరణ వచ్చిన తరువాత తప్పనిసరిగా ఇవి అన్నీ చేయడం అయినది అంటున్నారు. ప్రభుత్వం ఇచ్చే గ్రాంట్సు రిలీజ్ చేయకుండా మున్సిపాలిటీస్‌ను ఆదుకోకుండా , వారు చేయవలసిన బాధ్యతను తప్పించుకుంటున్నారు తప్పా వేరే కాదని చెప్పి మీ ద్వారా
ప్రభుత్వానికి తెలియచేస్తున్నాను. ప్రభుత్వం తీసుకొన్న నిర్ణయంతో ఈ రోజు పట్టణ ప్రాంతాలలో బ్రతకడం కష్టంగా వుంది. ఈ ప్రభుత్వం ఎన్నికల ముందు ధరలు పెంచమని చెప్పడం ఎన్నికల తరువాత అన్నీ విధాల ధరలు పెంచుతున్నారు. ఈ ప్రభుత్వానికి ఓటింగ్‌కు వచ్చేటప్పటకి డబ్బు పంచి గెలవడం మాత్రం అలవాటు అయినది. వీరు ఇష్టం వచ్చినట్లు ధరలు పెంచుకుంటున్నారు. పట్టణ ప్రాంతాలలో 3 కోట్ల మంది ప్రజలు నివశిస్తున్నారు. మళ్లీ కరెంటు చార్జీలు ఏప్రియల్ మొదటి తారీఖు నుంచి పెంచబోతున్నారు. ఆస్థి పన్ను పెంచబోతున్నారు. కేంద్ర ప్రభుత్వం గ్యాస్ ధర పెంచింది. ఇప్పుడు బిజెపి సభ్యులు చెప్పింది వినడానికి ఒక విధంగా వున్నది. ప్రభుత్వం వారేమే కేంద్ర ప్రభుత్వాన్ని గ్యాస్ ధర తగ్గించమంటున్నారు. బిజెపి వాళ్లు ఏమో పెంచబోయే ఆస్థి పన్ను తగ్గించమంటున్నారు. వీళ్లు ఇద్దరు కలసి ప్రజలను ఇబ్బంది పెడుతున్నారు. ఈ ఆస్థి పన్నును రేషనలైజేషన్ చేసి కనీస నామ మాత్రంగా పెంచుకొంటే అలాగే పట్టణ ప్రాంతాలలో నివశించే బీద ప్రజలకు మాత్రం ఇది వర్తించకుండా , జోన్‌లుగా చేసి మద్య తరగతి కుటుంబాలకు వర్తించకుండా చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము.

SRI YOUNIS SULTAN: Sir, the recent memo which was isued by the Government is wholly arbitrary. It was late Sri Rajiv Gandhi who was very keen for devolution of powers to the Local Bodies. The Government also talks about devolution of powers. But this type of memo asking the Commissioner clearly shows the high-handedness of the Government.

I would like to raise a few points which the Hon'ble Minister should reply. How much amount is due to all the Municipalities as on 31st March, 2002? The Government talks about enhancing the property tax. There are instances where property tax is not being collectoed properly. Some of the funds from other sources are due to the Municipalities. AP Transco collects money from the electricity supply. They are supposed to provide transformers, lines and polls. But unfortunately, the Municipality has to bear it. So, this type of loopholes have to be plugged. The Hon'ble Minister should clearly reply about the steps the Government is taking for plugging these loope-holes.

Moreover, in Khammam Municipality still the assesment of property tax has to be done in respect of four to five thousand houses. Likewise there are a number of municipalities which have to take up assesment of property tax. There will be no need for enhancing this property tax if asessment is done in respect of all the houses in the Municipality. It should be the will of the Council of the concerned Municipality to enhance the property tax and not imposing through Commissioner this sort of enhancement. Let the Hon'ble Minister reply.

శ్రీ ఎన్.వరదరాజులు రెడ్డి: అధ్యక్షా, మున్సిపాలిటీలలో ప్రభుత్వం ఏక పక్షంగా నిర్ణయం తీసుకొని 300 నుంచి 400 శాతానికి పెంచడం అనేది ప్రజలకు చాలా ఇబ్బందికర పరిస్థితులు, ఎలాంటి పన్నులు కట్టే పరిస్థితి లేదు. ప్రజల నడ్డివిరగకొట్టే విధంగా పన్నులు వేయడం జరుగుతుంది. మున్సిపాలిటీస్‌కు ఎలక్టెడు కౌన్సిల్సు, కౌన్సిలర్సు, చైర్మన్‌లు ఉన్నారు, ఆనవాయితీగా వాళ్లకు పన్నులు పెంచే అధికారాలు ఉండేవి. ఆ అధికారాన్ని త్రోసిరాజని ఈ ప్రభుత్వం డైరక్టుగా కమీషనరుకు
అధికారాలు ఇచ్చి ప్రజాప్రతినిధులను సంప్రదించకుండా సమావేశాలు ఏర్పాటు చేసుకొని ఏప్రియల్ ఒకటవ తారీఖు నుంచి విపరీతంగా పన్నులు భారం వేయడం జరుగుతుంది. ఈ పన్నుల భారాన్ని ప్రజలు కట్టే పరిస్థితి లేదు, రాష్ట్ర ప్రభుత్వం ఒకేసారి 300 నుంచి 400 శాతానికి పెంచితే ప్రజలు ఎక్కడ పన్నులు కట్టే పరిస్థితి లేదు. చాలా మున్సిపాలిటీస్‌లో కొన్ని ఇళ్లు కూడా కనుక్కొనే పరిస్థితి లేదు. అక్కడ విపరీతమైన లంచగొండి తనం ఏర్పాటు అయినది.
మ.12.20

టౌన్‌ప్లానింగ్ సెక్షన్‌లో ప్లాన్స్ వేసేవారే లేరు. మునిసిపాలిటీలో ఎన్ని ఇళ్లు ఉన్నాయో అన్నింటికి టాక్స్ వసూలుచేస్తున్నారా, లేదా? దొంగతనంగా టాక్స్ తీసుకుంటున్నారు. ఈమాదిరిగా ఎన్ని ఇళ్లకు టాక్స్ కట్టటంలేదు? డ్రింకింగ్ వాటర్ దొంగతనంగా ఇస్తున్నారు. అటువంటి అవకతవకలన్నింటినీ ముందు రెక్టిఫై చేయండి. ఆవిధంగా చేస్తే నిధులు సమకూరే పరిస్థితి ఉన్నది. అక్కడ విపరీతమైన లంచగొండితనం జరుగుతోంది. ఈ విషయాన్ని మంత్రిగారికి చెప్పాను. కమీషనర్లు లంచాలను తీసుకుని మునిసిపాలిటీలకు రావలసిన టాక్స్‌లు రానీయకుండా ముంచివేయటం జరుగుతోంది. 1998లో టాక్స్ పెంచారు, 2000 సంవత్సరంలో టాక్స్ పెంచారు. 5 సంవత్సరాలకు ఒకసారి టాక్స్ పెంచాలని ప్రభుత్వ విధానం ఉన్నప్పటికీ ఈమాదిరిగా అక్కడ ఉన్నటువంటి ఎలక్టెడ్ బాడీస్‌ను కాదని టాక్స్ పెంచటం చాలా అన్యాయం. ప్రజలు ఏమాత్రం టాక్స్ కట్టే పరిస్థితుల్లో లేరు. టాక్స్ చాలా ఎక్కువగా పెంచుతున్నారని రాష్ట్రంలో ఉన్నటువంటి మునిసిపాలిటీలన్నీ తీర్మానాలు చేసి ప్రభుత్వానికి పంపటం జరిగింది. స్వచ్ఛందసంస్థలవారు చాలామంది టాక్స్‌లు కట్టలేమని అంటున్నారు. పన్నులు పెంచాలంటే నామినల్‌గా పెంచాలి. ఇంత విపరీతంగా భారం వేస్తూ పన్నులు పెంచటం న్యాయమా? ప్రజలు ఉద్యమించటానికి సమాయత్తమవుతున్నారు. ఇప్పటికే ప్రభుత్వానికి చాలా రిప్రజెంటేషన్స్ ఇచ్చారు. వెంటనే ఈ జి.ఓ.ను ఉపసంహరించాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. లోకల్‌గా మునిసిపాలిటీలకు అధికారాలు ఇవ్వాలి. మునిసిపాలిటీలయొక్క ఆర్థిక పరిస్థితులనుబట్టి పన్నులు పెంచుకోవటానికి వీలుండాలి.

చట్టప్రకారం మునిసిపాలిటీలు తీసుకోవలసిన చర్యలు తీసుకుంటే మునిసిపాలిటీల ఆదాయం పెరుగుతుంది. ఆ విషయాన్ని గురించి ప్రభుత్వం పట్టించుకోవటంలేదు. మంత్రిగారికి చాలాసార్లు చెప్పాను, రెక్టిఫై చేస్తామని అంటారుగాని చేయలేదు. మునిసిపాలిటీలలోని ప్రజలు ఎక్కువ పన్నుల భారాన్ని భరాయించే స్థితిలో లేరు. ఏదో ఒక రకంగా టాక్స్‌లు తగ్గించకపోతే మేము కూడా మునిసిపాలిటీలకు, ఊర్లకు వెళ్లే పరిస్థితి లేదు. ప్రజలు ఉద్యమాలు చేస్తామంటున్నారు, అసెంబ్లీ ముందు ఉద్యమాలు, ధర్నాలు చేస్తామంటున్నారు. 1-4-2002 నుండి పెంచతలపెట్టిన పన్నులను వెంటనే ఉపసంహరించండని ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను. లోకల్‌గా పన్ను పెంచుకునే అధికారం మునిసిపాలిటీలకే ఇవ్వండి. చట్టప్రకారం, రాజ్యాంగబద్ధంగా కౌన్సిలర్లకు ఉండే అధికారాలను ప్రభుత్వం హరించివేస్తున్నది. ప్రభుత్వం డైరెక్ట్‌గా మునిసిపల్ కమిషనర్‌లకు అధికారాలు కట్టబెట్టటం తప్పు. మన అధికారాలు కేంద్రప్రభుత్వం తీసుకుంటే మనం ఊరుకుంటామా? ఎలక్టెడ్ కౌన్సిలర్లను నిర్లక్ష్యం చేసి ప్రభుత్వం డైరెక్ట్‌గా కమిషనర్లతో కాంటాక్ట్ పెట్టుకోవటం తప్పు. స్థానిక సంస్థలను నిర్వీర్యం చేయటం మంచిది కాదు, ఈ రాష్ట్ర ప్రభుత్వానికి మంచిది కాదు. ఎలక్టెడ్ బాడీస్ ఉన్నాయి, వాటిని సంప్రదించండి. ప్రజాప్రతినిధులు ఉన్నారు, వారిని సంప్రదించి పరిస్థితులనుబట్టి అక్కడ టాక్స్ వేయాలి. వెంటనే జి.ఓ. ఉపసంహరించాలని కోరుతున్నాను.

శ్రీ ఎ. ఇంద్రకరణ్‌రెడ్డి (నిర్మల్): మునిసిపాలిటీలలో ప్రభుత్వం నూతనంగా ఆస్తిపన్ను 300% పెంచటం అనేది చాలా అన్యాయం. పేదప్రజలపై ఎంతో భారంపడుతోంది. దీనిని ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించాలని కోరుతున్నాను. దీనిని ఉపసంహరించాలని దాదాపు మాట్లాడిన గౌరవసభ్యులందరూ సలహా ఇచ్చారు. మునిసిపల్ ఛైర్మన్‌లకు అధికారం ఇవ్వకుండా కమిషనర్‌లను పెంచి వారికి అథారిటీ ఇవ్వటంవల్ల చాలా అవకతవకలు జరిగే అవకాశం ఉన్నది. కాబట్టి తక్షణమే జి.ఓ. ఉపసంహరించి పేదలను ఆదుకోవాలని కోరుతున్నాను.

తెలంగాణా ప్రాంతంలో, నిర్మల్ ప్రాంతంలో, మా ప్రాంతంలో బీడీ కార్మికులు చాలామంది ఉన్నారు. నిర్మల్‌లో సగటున 50% మంది బీడీ కార్మికులే ఉన్నారు. ఆస్తి పన్ను పెంచి వారిని ఈవిధంగా డబ్బు కట్టాలంటే మోయలేని భారం పడుతుంది. బీడీ కార్మికులకు ఎంతో నష్టం జరుగుతుంది కాబట్టి వెంటనే ఉపసంహరించాలని కోరుతున్నాను. నిర్మల్ ప్రాంతంలో గతంలో పైప్ లీకేజెస్‌వల్ల ఇద్దరు, ముగ్గురు మనుషులు చనిపోయారు. 100 మంది పైన హాస్పటల్స్‌లో అడ్మిట్ అయ్యారు. కలరా ఇతర వ్యాధులు సోకాయి. అప్పటి పురపాలకశాఖా మంత్రిగారు విజిట్‌చేసి అక్కడ ఉన్న లీకేజెస్‌ను గుర్తించి పైప్‌లైన్స్ మార్చాలన్నారు,

అయినప్పటికీ ఇప్పటికి కూడా మార్చలేదు. పైప్‌లైన్ మార్చమని కోరటం జరిగింది. నిర్మల్ శ్రీరాంసాగర్‌కు కేవలం 10 కిలోమీటర్ల దూరంలో ఉన్నది. ఇప్పటికి కూడా త్రాగునీటికి పర్మనెంట్ సోర్స్ లేదు. శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్‌వల్ల మా నిర్మల్ తాలూకాలో 40 గ్రామాలు మునిగిపోయాయి. త్రాగటానికి మంచినీటి సౌకర్యం కల్పించాలని, శ్రీరాంసాగర్‌నుండి పర్మనెంట్ వాటర్ సోర్స్ ఇవ్వాలని మంత్రిగారిని కోరుతున్నాను. సరస్వతి కాలువ ద్వారా స్టోరేజ్ ట్యాంక్స్ కట్టవచ్చును. దానికి కూడా ప్రపోజల్ పెట్టాము. తక్షణమే హడ్కోద్వారా మంజూరుచేసి పర్మనెంట్ వాటర్ సోర్స్ ఏర్పాటుచేసి త్రాగునీటి సమస్య పరిష్కారం చూపించాలని కోరుతున్నాము. నిర్మల్ పురపాలక సంఘంలో టాయిలెట్స్ విషయంలో ఎన్నో అవకతవకలు జరిగాయి. రూ.3 కోట్లు మంజూరు అయితే కొన్ని వందల, వేల టాయిలెట్స్ నిర్మాణం చేయకుండా డబ్బు దుర్వినియోగం చేయటం జరిగింది. స్థానిక మునిసిఫ్ కోర్టులో కేసు కూడా వేశారు. హైకోర్టులో కూడా కేసు వేసినప్పుడు స్ట్రిక్చర్స్ పాస్ చేశారు. ఎవరైతే టాయిలెట్స్ కట్టకుండా బిల్స్ తీసుకున్నారో, బాధ్యులైన వారినుండి తక్షణమే రికవరీ పెట్టే చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. అదేవిధంగా పెంచిన ఆస్తిపన్నును తక్షణమే ఉపసంహరించాలని కోరుతున్నాను.

డా. డి. శివరామ్: అధ్యక్షా, ఈ విషయం పత్రికల్లో రావటం జరిగింది. కొన్నిచోట్ల ఆస్తిపన్ను రమారమి 150% నుండి 200% మరియు 250% వరకు పెంచుతున్నట్లు కూడా ప్రపోజల్ పెట్టటం జరిగింది. సెకండ్, థర్డ్ గ్రేడ్ మునిసిపాలిటీలలో ఆస్తిపన్ను ప్రభావం చాలా ఎక్కువగా ఉన్నది. మునిసిపాలిటీ జోనల్ సిస్టమ్ సరిగా చేయలేదు. ఒకేసారి విపరీతంగా పెంచటంవలన చాలా ఎక్కువ భారం పడే అవకాశం ఉన్నది కాబట్టి ప్రభుత్వాన్ని రేషనల్‌గా పెంచాలని రిక్వెస్ట్ చేస్తున్నాను. పెరుగుతున్న అవసరాల దృష్ట్యా టాక్స్ పెంచాలి. మరీ ఎక్కువగా పెంచితే మాత్రం తప్పనిసరిగా రెవ్యూ చేయవలసిన అవసరం ఉన్నది. 50%, 100% మాగ్జిమమ్ ఉండేవిధంగా పెంచాలి. అంతకంటే ఎక్కువగా మరీ 200%, 300% పెంచుకోగూడదని కోరుతున్నాను. జన్మభూమి విషయంలో రూరల్ ఏరియాస్‌కు 35% రైస్ కాంపొనెంట్ ఇవ్వటం జరిగింది. మునిసిపాలిటీలే బేర్ చేయాలని చెప్పారు. అందువల్ల చిన్నచిన్న మునిసిపాలిటీలలో ప్రాబ్లం అవుతుంది. మునిసిపాలిటీలలో సరిపోయినన్ని ఫండ్స్ లేనందున 35% ప్రభుత్వమే బేర్ చేయాలి. డి.ఎఫ్.ఐ.డి. ప్రోగ్రామ్‌ను పెద్దపెద్ద కార్పొరేషన్స్‌కు, మునిసిపాలిటీలకే ఇస్తున్నారు తప్ప సెకండ్, థర్డ్ గ్రేడ్ మునిసిపాలిటీలకు ఇవ్వటంలేదు. వీటి కోసం ప్రత్యామ్నాయంగా వేరే ఏదైనా ప్రోగ్రామ్ తీసుకోవలసిన అవసరం ఉన్నది. చంద్రబాబునాయుడుగారు దయతలచి కందుకూరు మునిసిపాలిటీలో వాటర్ స్కీమ్ కొరకు రూ.5 కోట్లు శాంక్షన్ ఇప్పించటం జరిగింది. ఇంకా రూ.1.8 కోట్లు విలువైన వర్క్స్ మిగిలిపోయాయి. అవి కూడా శాంక్షన్ చేయాలని, హడ్కో ద్వారా ఆ మొత్తం ఇప్పించాలని కోరుతున్నాను. టాక్స్ హైక్ మాత్రం సరైన పద్ధతిలోనే ఉండాలని కోరుతున్నాను. దీనిని రెవ్యూ చేయాలని కోరుతున్నాను.

మ.12.30

శ్రీ టి.జీవన్ రెడ్డి: అధ్యక్షా, అధికార వికేంద్రీకరణలో భాగంగా కేంద్ర ప్రభుత్వం 73, 74 రాజ్యాంగ సవరణలు చేపట్టడం జరిగి స్థానిక సంస్థలకు స్వయం పాలనాధికారాలను కల్పిస్తే పరిపాలనలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వాలు అవసరమైన మేరకు సూచనలు చేయవలసింది పోయి 1990లో చేసిన సవరణలలో భాగంగా ఐదు సంవత్సరాల కొకసారి ట్యాక్స్ అసెస్మెంట్ రివిజన్ చేసుకోవచ్చునంటూ ఇచ్చిన సూచనలను ఆసరాగా చేసుకుని ఈనాడు సామాన్య ప్రజలపై పెను భారం మోపే విధంగా వంద శాతం కాదు మూడు వందల శాతం వరకు పన్నులు పెంచుకోవచ్చునంటూ మాండేటరీగా ఆదేశాలివ్వడం చాల దురదృష్టకరం. స్థానిక పరిస్థితుల దృష్ట్యా మునిసిపల్ కౌన్సిల్‌కు పన్నులు పెంచుకునే అధికారాన్ని కల్పించాలి కాని దానితో సంబంధం లేకుండా దాని ఆమోదం లేకుండా మునిసిపల్ కమీషనర్ ద్వారా పన్నులు పెంచుకోవడమనేది అప్రజాస్వామికం. మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ కమీషనర్ మరియు డైరెక్టర్ ఆర్జేడీలకు మరియు మునిసిపల్ కమీషనర్లకు 7.2.2002 న క్లియర్‌గా ఆదేశాలు పంపించారు. అందులో "kindly closely monitor the performance of each municipality in your region so as to achieve maximum increase in demand...." ఇదెక్కడి ప్రభుత్వం అధ్యక్షా?.... గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు

1993లో నష్టాల్లో ఉన్న మునిసిపాలిటీలు విచక్షణారహితంగా పన్నుల భారాన్ని ప్రజలపై మోపకుండా ఆపడానికిసామాన్య ప్రజలను దృష్టిలో పెట్టుకుని G.O.Ms.No.624, MA&UD, Dt.7.10.1993 ద్వారా 1983 తరువాత పెంచబోయే పన్నుల రివిజన్ 75 శాతానికి మించకూడదని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఆ ఉత్తర్వులను తిరిగి చంద్రబాబు నాయుడు గారు అధికారంలోకి వచ్చాక 13.2.2000న ఒక అమెండ్‌మెంట్ ఇస్యూ చేశారు. అదేమంటే 1993లో 1990వ సంవత్సరపు చట్టానికి సవరణ తెస్తూ 1983 తరువాత పెంచబోయే పన్నుల రివిజన్ 75 శాతానికి మించకూడదని ఆదేశాలు ఏదైతే ఇవ్వడం జరిగిందో దానిని తొలగిస్తూ 75 శాతం కాదు రాష్ట్ర ప్రభుత్వంపై నిధుల కొరకు ఆధారపడకుండా మీ ఇష్టం వచ్చినంత మేరకు పన్నులు పెంచుకోవచ్చునంటూవాళ్లకు స్వేచ్ఛ కల్పిస్తూ సెక్షన్ 16ను అదనంగా చేర్చడం జరిగింది.కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలకిచ్చే NSDP, IDSS, SGSRY లాంటి నిధులను రోడ్ ట్యాక్స్, ఎంటర్‌టైన్‌మెంట్ ట్యాక్స్ లాంటి ఇతర ఏ పన్నుల మీద వచ్చే ఆదాయాన్ని సంబంధిత మునిసిపాలటీలకు రిలీజ్ చేయకుండా ఆ నిధులను తనే వాడుకుంటూ మునిసిపాలిటీలకు పన్నులు పెంచుకునే స్వేచ్ఛ కల్పించడం ద్వారా విపరీతంగా పన్నులు పెంచి ఆ పన్నుల భారాన్ని సామాన్య ప్రజల మీద మోపడమనేది మీ వైఫల్యాన్ని ప్రజల మీద పెట్టడం కాదా? ఇది ఎంతవరకు సమంజసం అని ప్రశ్నిస్తున్నాను. ప్రొఫెషన్ ట్యాక్స్‌ను అత్యధిక ఆదాయ వర్గాల వారి మీద ఎక్కువగా విధించి వసూలు చేయవలసింది పోయి అల్పాదాయ వర్గాల వారైన సైకిల్ రిక్షాలు లాక్కుని బతికే వారి మీద, తోపుడు బళ్లు లాక్కుని బ్రతికేవారి మీద వేయడం ఎంతవరకు న్యాయం? అదేవిధంగా గతంలో ఉన్న మార్కెట్ సౌకర్యాలకు అదనంగా మీరురైతు బజార్‌ల ద్వారా ప్రజలకు మరిన్ని సౌకర్యాలు కల్పిస్తున్నారు. చాలా సంతోషం. కాని ఆ రైతు బజార్ల కోసం లక్షల రూపాయలు వెచ్చించి అన్ని సౌకర్యాలు కల్పించి వాటి మీద ఏవిధమైన పన్నుల భారం వేయవద్దని ఆదేశించారు. ఇది ఎంతవరకు సమంజసం? మరి మునిసిపాలిటీలకు ఆ మేరకు కోల్పోయిన ఆదాయాన్ని మీరు కల్పించవలసిన బాధ్యత మీకు లేదా? కాబట్టి 1993లో అప్పటి ప్రభుత్వం పన్నుల రివిజన్ 75 శాతం మించకూడదని ఏవైతే ఉత్తర్వులిచ్చారో ఆ ఉత్తర్వులను పునరుద్ధరించి ఆస్తి పన్ను విషయంలో సామాన్య ప్రజల మీద భారం పడకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ డి.నరేంద్ర కుమార్ (పొన్నూరు): స్పీకర్ సర్, మునిసిపాలిటీలలో ఆస్తి పన్ను విధించడమనేది మునిసిపల్ యాక్ట్ పరిధికి లోబడే జరుగుతుంది. ఆస్తి పన్ను విధింపుపై ఈ నాడు జరుగుతున్న చర్చలో మంత్రి గారిచ్చిన రిప్లైలో నాకు తెలిసిన సమాచారం మేరకు ఆస్తి పన్ను వాల్యూను నిర్ణయించడానికి బేస్ వాల్యూ అయినటువంటి రెంటల్ వాల్యూను ఫిక్స్ చేయడం గురించి సుప్రీమ్ కోర్టు జడ్జిమెంట్ మేరకు ప్రాపర్టీ ట్యాక్స్‌కు బేస్ వాల్యూ అయిన రెంటల్ వాల్యూను ఫిక్స్ చేసే అధికారం సుప్రీమ్ కోర్ట్ మునిసిపల్ కమీషనర్లకు కల్పిసూ తీర్పు చెప్పిన మాట వాస్తవమేనా? ఈ జడ్జిమెంట్ ప్రకారం మునిసిపల్ కమీషనర్లు మార్కెట్ వాల్యూ ప్రకారం రెంట్ కంట్రోల్ యాక్ట్ పరిధికి లోబడి రెంటల్ వాల్యూను ఫిక్స్ చేసే అధికారం కల్పించబడిందా చెప్పాలని కోరుతున్నాను.

అదేవిధంగా ఈనాడు మునిసిపాలిటీలకు సంబంధించిన పవర్ టారిఫ్‌కు సంబంధించి కూడా సంబధిత శాఖలతో చర్చించి ఖచ్చితమైన నిర్ణయం తీసుకోవలసిన అవసరముంది. అదేమంటే మునిసిపాలిటీలు స్ట్రీట్‌లైట్లకు, వాటర్ సప్లైకి ఉపయోగించే మెటార్లకు సంబంధించిన విద్యుత్తు ఛార్జీలను కమర్షియల్ కేటగిరీ క్రింద కాకుండా మామూలు కేటగిరీ క్రింద వసూలు చేయవలసిన అవసరముందని మనవి చేస్తున్నాను.ఈ విషయంలో సంబంధిత శాఖలతో చర్చించి నిర్ణయం తీసుకోవలసిన అవసరముంది. నేను అడిగిన ఈ రెండు క్లారిఫికేషన్ల గురించి మంత్రి గారు సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్.ఎండి. ఫరూక్: ఛైర్మన్ సర్, పట్టణ ప్రాంతాలలో అధిక ఆస్తి పన్ను విధింపు గురించి జరిగిన అరగంట చర్చలో చాలమంది గౌరవసభ్యులు మాట్లాడారు. వారిలో మునిసిల్ ఛైర్మన్ల ఛేంబర్ మాజీ అధ్యక్షులు శ్రీ ఆనం వివేకానంద రెడ్డి గారు ఇంకా ఎమ్.ఎస్.పార్థసారధి గారు, శ్రీ నోముల నరసింహయ్య గారు, శ్రీ బుచ్చయ్య చౌదరి గారు, శ్రీ బండారు సత్యనారాయణ మూర్తి

గారు, శ్రీ వనమా వెంకటేశ్వర రావు గారు, శ్రీ జలీల్ ఖాన్ గారు, శ్రీ ఇంద్రసేనా రెడ్డి గారు, డా.లక్ష్మణ్ గారు, శ్రీ నారాయణ రెడ్డి గారు, శ్రీ వెంకటరెడ్డి గారు, శ్రీ ఇంద్రకరణ్ రెడ్డి గారు, శ్రీ యూనస్ సుల్తాన్ గారు, శ్రీ వరదరాజుల రెడ్డి గారు, శ్రీ జీవన్ రెడ్డి గారు, శ్రీ శివరామ్ గారు, శ్రీ జీవన్ రెడ్డి గారు, శ్రీ నరేంద్ర కుమార్ గారు మాట్లాడడం జరిగింది.

మ 12.40

గౌరవ సభ్యులు చాలా మంది మాట్లాడారు. వారి వారి అభిమతాలను ఈ సభలో చెప్పడం జరిగింది. మొట్టమొదటిసారిగా పట్టణ ప్రాంతాలను బేరీజు వేసుకుంటే ఏవిధంగా మానవ వనరులు పట్టణ ప్రాంతాలలో పెరుగుతున్నాయో మనకందరికీ తెలుసు . పట్టణ ప్రాంతాలు దినదినానికి అభివృద్ధి చెందుతున్నాయి. ఇక్కడ మానవ వనరులను సమకూర్చడంలో వెనకబడిపోయాం . గౌరవ సభ్యులు వివేకానంద రెడ్డి మాట్లాడుతూ చాలా విషయాలను సభ దృష్టికి తీసుకొచ్చారు. వారు అనేక సూచనలు ఇవ్వడం జరిగింది. వారు ఛేంబర్ ఆఫ్ ఛైర్మన్ గా ఏ ఏ సూచనలు ఏఏ రకంగా ఫాలో అయ్యారో నాకు తెలియదు కాని, చాలా మంది ట్యాక్సేషన్ తగ్గించాలని, ఇది నాలుగు వందల వంతులు వేశారని చెప్పడం జరిగింది. కాని నాకు తెలిసినంత వరకు మూడు వందల వంతులు, నాలుగు వందల వంతులు, త్రీ టైమ్స్, ఫోర్ టైమ్స్ ఎక్కడా వేయలేదు. కాని మేము స్పెసిఫిక్‌గా మున్సిపల్ కమీషనర్స్‌కు ఒక మెమో ఇవ్వడం జరిగింది. పట్టణ ప్రాంతాల అవసరాలను దృష్టిలో పెట్టుకుని మీ మీ పరిధిలో స్థానికంగా ఏరకంగా ప్రజలకు మెరుగైన సేవలు చేయగలుగుతారో దానికి సంబంధించి ఒక రెవ్యూ మీటింగు ఏర్పాటు చేసుకుని, స్థానికంగా పన్నులు పెంచుకోవడానికి మీకు అవకాశం కల్పిస్తున్నామని జీ.ఓ. రూపంలో కాకుండా ఒక మెమోలో ఆదేశాలు ఇవ్వడం జరిగింది. గతంలో కీర్తిశేషులు, పూజ్యులు అయిన విజయభాస్కర్ రెడ్డిగారు వున్నపుడు కేవలం పది శాతం పన్నులు వేశారని చెప్పారు. ఆరోజు వున్న సభ్యులు ఇదే శాసనసభలో ఈనాడు కూడా వున్నారు. ఆనాడు చాలా చర్చలు జరిగాయి. ఆరోజు రెండు వందలు, మూడు వందల శాతం పెంచినపుడు హైకోర్టును ఆశ్రయిస్తే 75శాతం మించకుండా మీరు పన్నులు వేసుకోవలసిన అవసరం వుందని జి.ఓ. ను క్వాష్ చేసి ఆవిధంగా హైకోర్టు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. 1998లో హైకోర్టులో డిస్‌మిస్ అయిన తర్వాత, ఆ ట్యాక్స్‌లు 1993 నాటివి కాబట్టి, ట్యాక్స్ రివిజన్ 1993లో జరిగింది కాబట్టి, అయిదారేళ్ల తర్వాత అంతే 1998లో మళ్లీ ట్యాక్సులు పెంచుకోవలసిన అవసరం వుందని మున్సిపల్ కమీషనర్స్‌కు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. మానవ వనరులు చాలా పెరిగిపోయాయి, ఓ అండ్ ఎం ఛార్జెస్ పెరిగాయి, టిఎ, డిఎ లు పెరిగాయి, ఈవిధంగా అనేక రకాలుగా పెరిగాయి. అదే విధంగా పైప్‌లైన్స్ కాస్ట్ గాని ప్రతిదీ పెరిగిపోయింది. ఉద్యోగుల జీతభత్యాలు పెరిగాయి. వీటన్నింటికీ అనుగుణంగా ట్యాక్సెస్‌ను పెంచుకోవలసిన అవసరం వుందని మేము ఒక మెమో ద్వారా మున్సిపల్ కమీషనర్స్‌కు ఆదేశాలు ఇచ్చిన మాట వాస్తవం .

గౌరవ సభ్యులు మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులను కూడా మళ్లించడం జరుగుతోందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎన్ఎస్‌డిపి, ఎస్‌జిఎస్‌వై, ఐడిఎస్ఎంటి స్కీములకు ఇచ్చిన నిధులను వేరే వాటికి మళ్లిస్తున్నారన్నారు. ఎవరైతే సమర్థంగా పని చేసున్నారో , యుటిలైజేషన్ సర్టిఫికేట్స్ సమర్పించిన తర్వాత ఈ ఎన్ఎస్‌డిపి, ఎస్‌జిఎస్‌వై, ఐడిఎస్ఎంటి ఫండ్సు ఆ మున్సిపాలిటీలకు ఇవ్వడం జరుగుతోందే తప్ప ఎక్కడా వాటిని మళ్లించడం జరుగలేదు. గౌరవ సభ్యులు వివేకానందరెడ్డి మాట్లాడుతూ, మున్సిపాలిటీలకు రావలసిన స్టాట్యుటరీ గ్రాంట్స్, స్టాంప్ డ్యూటీ, వెహికిల్ ట్యాక్స్, ప్రొఫెషనల్ ట్యాక్స్ తదితర వాటిని మున్సిపాలిటీలకు ఇవ్వకుండా వేరే వాటికి మళ్లిస్తున్నారని అన్నారు. వాస్తవానికి ప్రొఫెషనల్ ట్యాక్స్‌ను మళ్లించడం జరిగింది. ఎందుకంటే ఉదాహరణకు నెల్లూరు మున్సిపాలిటీకి వాటర్ స్కీము కావాలి, హడ్కో స్కీము ద్వారా రూ. 15, 16కోట్లు కావాలి, మున్సిపాలిటీ రెజల్యూషన్ పాస్ చేసింది, దానికి 1/3 మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చింది. 2/3 మొత్తానికి కేబినెట్ హడ్కోకు గ్యారంటీ ఇచ్చింది. ఏదైనా మున్సిపాలిటీలో రెజల్యూషన్ పాస్ చేసిన తర్వాత 1/3 వంతు మొత్తాన్ని ఆ మున్సిపాలిటీయే కాంట్రిబ్యూట్ చేయవలసిన అవసరం వుంది. కాని నెల్లూరు మున్సిపాలిటీలో మంచి నీటి వ్యవస్థలో సమ్మర్ స్టోరేజీ ట్యాంక్స్ ఏర్పాటు చేయాలని, మున్సిపాలిటీలో నీటి ఎద్దడి నుంచి ప్రజలను కాపాడాలని చర్చించి, నిర్ణయం తీసుకుని

రెజల్యూషన్ పాస్ చేస్తే, 1/3 వంతు మొత్తాన్ని మేమే కడతామని గౌరవ ముఖ్యమంత్రిగారు చెప్పడం జరిగింది. ఆరోజు దాదాపుగా సెకండు ఫేజులో 26 మున్సిపాలిటీలను ఏర్పాటు చేసుకోవడం జరిగింది. మూడవ ఫేజులో 37స్కీములను ప్రపోజ్ చేస్తే దానికి కేంద్ర ప్రభుత్వం కూడా ఆమోదం తెలిపింది. హడ్కో స్కీములు లేకపోతే మంచినీరు ఇవ్వడం సాధ్యం కాదు, సామాన్య ప్రజలకు పర్ కేపిటా 40 లీటర్ల మంచి నీళ్లు ఇవ్వవలసిన అవసరం వుంది. ఆవిధంగా ఆనాడు ఇవ్వలేని పరిస్థితి వుంటే, శాశ్వతంగా దీన్ని నివారించాలనే ఉద్దేశ్యంతోటే ముఖ్యమంత్రిగారు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఇక్కడ వున్న సభ్యులలో వారి వారి మున్సిపాలిటీలలో సదరు మున్సిపాలిటీ వాళ్లు 1/3 వంతు మొత్తాన్ని కట్టారా? అని అడుగుతున్నాను. హడ్కో స్కీము క్రింద లోను ఇచ్చినపుడు, దాన్ని తిరిగి చెల్లించవలసిన బాధ్యత ఎవరి మీద వుంటుంది? లోను తీసుకున్న మున్సిపాలిటీ మీద వుంటుంది. ఒక మున్సిపాలిటీ చెల్లించకుంటే దాని ప్రభావం ఇతర మున్సిపాలిటీల మీద వుంటుంది. అందుకుని మున్సిపాలిటీలకు రావలసిన గ్రాంట్సులో కొంత మొత్తాన్ని ప్రభుత్వమే పట్టుకుని, దాన్ని తీసుకున్న లోనుకు గాను హడ్కోకు చెల్లించడం జరుగుతోంది.

ఇకపోతే ఎలక్ట్రిసిటీ ఛార్జెస్‌ను ప్రొఫెషనల్ ట్యాక్స్ ద్వారా వచ్చిన మొత్తంతో కడుతున్న విషయం వాస్తవం . లేదని చెప్పడం లేదు. ఎలక్ట్రిసిటీ పరిస్థితి ఎలా వుందో అందరికీ తెలుసు. ఎలక్ట్రిసిటీ ఛార్జెస్ పెరుగుతున్నాయి. మున్సిపాలటీల మీద భారం పడుతోంది, కాదని చెప్పడం లేదు. విద్యుత్ దీపాలు, మంచినీటి వ్యవస్థలో కరెంటును వాడుతున్నాం . చంద్రశేఖర్ గారు మాట్లాడుతూ, తమ మహ బూబ్‌నగర్ లో మున్సిపాలిటీకి వచ్చిన ఆదాయంలో రూ.18లక్షలను ఎలక్ట్రిసిటీ టారిఫ్ క్రింద కడుతున్నామని చెప్పారు. చాలా సందర్భాలలో ఆయన నాతో చెప్పడం జరిగింది. అయ్యా, మాకు వచ్చిన ఆదాయం అంతా ట్రాన్స్‌కో కు కడుతున్నామన్నారు. ట్రాన్స్‌కో ను కూడా ఆదుకోవలసిన అవసరం వుంది. ట్రాన్స్‌కో యొక్క పరిస్థితి మనకందరికీ తెలుసు. మున్సిపాలిటీలకు రావలసిన ప్రొఫెషనల్ ట్యాక్స్, స్టాట్యుటరీ గ్రాంట్సును ఎలక్ట్రిసిటీ టారిఫ్‌ను చెల్లించడకోసం మళ్లించిన విషయం వాస్తవం .

రాష్ట్రంలో సంస్కరణలు తీసుకురావాలి. డిఎఫ్ఐడి స్కీమును అమలు చేస్తున్నాం, రాష్ట్రంలో 32 మున్సిపాలిటీలకే కాకుండా అదనంగా పది మున్సిపాలిటీలకు కేంద్రం సుముఖత వ్యక్తం చేసింది . 32 మున్సిపాలిటీలకు రూ. 745కోట్లు వస్తున్నాయంటే, అవి ఏవిధంగా వస్తున్నాయో ఆలోచించవలసిన అవసరం వుంది. కేంద్ర ప్రభుత్వం యొక్క కాన్‌సెంట్ వచ్చింది. భారతదేశంలో ఏ రాష్ట్రానికి రాని విధంగా మన రాష్ట్రానికి ఉచితంగా రూ. 745కోట్లు వస్తున్నాయి. సంస్కరణలు తీసుకరావాలని వారు చెప్పడం జరిగింది. అందులో భాగంగా ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. అదనంగా ఈరోజు పది పట్టణాలలోని మున్సిపాలటీలకు డిఎఫ్ఐడి లో రూ. 180 నుంచి 200 కోట్లు వచ్చే అవకాశం వుందని తెలియజేస్తున్నాను.

గౌరవ సభ్యులు చాలా మంది మాట్లాడుతూ, చాలా రకాలుగా సూచనలు చేశారు. నిన్న గాక మొన్న ఎన్నికలలో గెలిచి వచ్చాం . దాదాపు 70, 75 మున్సిపాలిటీలలో తెలుగుదేశం పార్టీ అధికారంలో వుందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. వివేకానంద రెడ్డిగారికి గతంలో ఛేంబర్ ఆఫ్ ఛైర్మన్‌గా పని చేసిన అనుభవం వుంది. 75 నుంచి 100 శాతం వరకు పన్నులు పెంచుకోవలసిన అవసరం వుందని వారు కూడా ఆనాడు సూచించడం జరిగింది. ఈనాడు ఉద్యోగులకు జీతభత్యాలు కూడా చెల్లించలేని పరిస్థితిలో 30, 35 మున్సిపాలిటీలున్నాయని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. స్కీములకు, డెవలప్‌మెంటు పనులకు అయితే ప్రభుత్వం ఇవ్వగలుగుతుంది కాని ప్రతి దానికి, జీతభత్యాలకు కూడా ప్రభుత్వమే ఇవ్వాలంటే సాధ్యం అయ్యే పని కాదు. స్థానికంగా ఆర్థిక పరిపుష్టిని పెంచుకోవలసిన అవసరం వుందని సూచించడం జరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా వున్న ఛైర్మన్‌లతో ఒక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. అందులో అన్ని పార్టీలకు చెందిన వారున్నారు, వారు కూడా ఒక లెటర్ ఇవ్వడం జరిగింది. ఆస్తి పన్నును కొంతవరకు పెంచుకోవలసిన అవసరం వుందని వారు తెలియజేశారు. గౌరవ హోం

మంత్రిగారు, చంద్రశేఖర్ గారు, నేను సబ్‌కమిటీలో వుండి రాష్ట్ర వ్యాప్తంగా వున్న మేయర్స్, ఛైర్‌పర్సన్స్‌ను కూర్చోబెట్టి వాళ్లతో సలహా సంప్రదింపులు చేయడం జరిగింది. ఈరోజ చట్టబద్ధంగానే ఈ కార్యక్రమం చేయడం జరుగుతోంది. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం నెలసరి విలువలు, సంవత్సర ఆర్థిక విలువలు అయిదు సంవత్సరాలకు ఒకసారి రెవ్యూ చేసుకోవలసిన అవసరం వుందని చెప్పడం జరిగింది. గౌరవ సభ్యులు ఇంద్రసేనారెడ్డిగారు మాట్లాడుతూ, మా మున్సిపాలిటీలో మేమే చేసుకున్నామన్నారు. పలాస, కాశీబుగ్గ, గడ్డి అన్నారం వంటి కొత్తగా ఏర్పాటైన మున్సిపాలిటీలకు వారంతట వారే చేసుకునే అధికారం వుంది. కాని పాత మున్సిపాలటీలకు సంబంధించి మున్సిపల్ కమీషనర్స్ రివిజన్ చేసుకోవలసిన అవసరం వుంది.

ఈరోజు చాలా మంది చాలా చెప్పారు. ఆస్తి పన్నును మదింపు చేసుకునే అధికారం మున్సిపల్ కమీషనర్స్‌కు వుందని సెక్షన్ 83/3 లో చాలా క్లియర్‌గా పొందుపరచడం జరిగింది. ఆస్తి పన్ను పెంపుకు సంబంధించి మేము మున్సిపల్ కమీషనర్స్‌కు మెమో ఇచ్చాము గాని జీ.ఓ. ఇవ్వలేదు. మీమీ పరిధిలో స్థానికంగా ఆర్థిక పరిపుష్టిని పెంచుకోవలసిన అవసరం వుందని కమీషనర్స్‌కు ఆదేశాలు ఇచ్చాం . హడ్కో స్కీములలో ఏ మున్సిపాలిటీలైతే లేవో, ఏమున్సిపాలిటీలైతే ట్రాన్స్‌కో బిల్లులు కట్టాయో, వారికి ఎటువంటి కోత లేకుండా స్టాట్యుటరీ గ్రాంట్సు గాని ఇతరత్రా ఫండ్స్ ఇస్తున్నాం . వారికి నాన్‌ప్లాన్ గ్రాంట్సును కూడా మార్చి 31 లోపల ఇవ్వడం జరుగుతుందని, ఎక్కడా కూడా డ్యూస్ లేవని తెలియజేస్తున్నాను. గౌరవ సభ్యులు చంద్రశేఖర్ రావు గారు మాట్లాడారు. వారికి కూడా అన్నీ తెలుసు, వారు ప్రపోజ్ చేస్తే సిద్ధిపేట మున్సిపాలిటీలో రూ. 30కోట్ల విలువ హడ్కో స్కీమును టేకప్ చేయడం జరిగింది. గవర్నమెంటు తరపున 1/3 వంతు మొత్తాన్ని ఇవ్వడానికి ముఖ్యమంత్రిగారిని ఒప్పించి ఆ స్కీమును ఏర్పాటు చేయడం జరిగింది. హడ్కో స్కీములకు సంబంధించిన లోన్లను తిరిగి ప్రభుత్వం చెల్లించకపోతే కేంద్రం మనకు లోన్ ఇవ్వదు.

మ. 12.50

మిగతా చాలా మునిసిపాలిటీల నుంచి కూడా వస్తున్నాయి. వాటిని కూడా దృష్టిలో పెట్టుకుని ఈ కార్యక్రమాన్ని చేస్తున్నాము. చాలా మంది చాలా సూచనలు ఇచ్చారు. గతంలో విజయభాస్కర రెడ్డిగారు ఉండగా 67 శాతం పెంచారు. అది కోర్టుకు పోతె, 75 శాతం కంటే మించి పే చేసుకోరాదని వచ్చింది. అది కూడా మరొక సారి రెవ్యూ చేసి, రాష్ట్రవ్యాప్తంగా కమీషనర్స్ నుంచి నివేదికలు చూసిన తరువాత రెవ్యూ చేసుకుని, దానిని కూడా తప్పకుండా ఆలోచించడం జరుగుతుంది.

శ్రీ సి. కృష్ణా యాదవ్(హిమాయత్‌నగర్)ః అధ్యక్షా, మునిసిపాలిటీలలో ప్రాపర్టీ ట్యాక్స్ విషయంలో మంత్రిగారు క్లారిఫికేషన్ ఇచ్చారు. నా విజ్ఞప్తి ఏమంటే, మునిసిపాలిటీలలో కనీస అవసరాలకు సంబంధించి – సువరేజ్, ఎలక్ట్రిసిటీ, డ్రింకింగ్ వాటర్, శానిటేషన్ విషయాలలో సమగ్రంగా ఒక నివేదిక తీసుకుని, అమలు జరిపేందుకు కమీషనర్స్‌కు బాధ్యత పెడతారా? ఈ ట్యాక్స్ పెంచడం అంటే హైదరాబాదులో కొన్ని ప్రాంతాలలో ట్యాక్స్‌ను ఏ విధంగా వసూలు చేస్తున్నారంటే, టైల్స్ ఒక విధంగా ఉంటుంది. బాత్‌రూమ్స్‌లో ఏం ఉన్నాయి,గ్రనైట్ ఉందా టైల్స్ ఉన్నాయా అని అధికారులు అడుగుతున్నారు. అటువంటి విధానం మునిసిపాలిటీలలో కూడా తీసుకువచ్చే ప్రతిపాదన ఉందా? అభివృద్ధి చెందిన కాలనీలలో, స్లమ్స్‌లో ఈ వ్యత్యాసం ఉంటోంది. దానిని సవరించి, అధికారులకు ఖచ్చితమైన ఆదేశాలను ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ జి. బుచ్చయ్య చౌదరిః అధ్యక్షా, రెండు, మూడు పాయింట్స్‌కు వివరణ అడుగుతున్నాను. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అస్తులకు సంబంధించిన కాంపెన్‌సేషన్ లోకల్ బాడీస్‌కు రావడం లేదు. దానిని చర్యలు తీసుకుంటారా? ఉదాహరణకు రైల్వేస్‌కు సంబంధించిన చోట మునిసిపాలిటీ వారు డ్రెయిన్ వెయ్యడానికి పర్మిషన్‌కు పోతే సంవత్సరానికి రు. 80 వేల దాకా రెంట్ తీసుకుంటారు, ఆ డ్రెయిన్ వారికి కూడా ఉపయోగిస్తుంది. అటువంటప్పుడు కోట్లాది రూపాయల ఆస్థి ఉంటే, అర్బన్ ప్రాంతాలకు సంబంధించిన మునిసిపాలిటీల మీద భారం వేస్తుంటే, ఆస్థి పన్ను చెల్లించక పోవడం న్యాయం కాదు. అటువంటి

వాటిపై చర్య తీసుకుంటారా? మరొకటి. రెవెన్యూ కలెక్షన్స్ సిబ్బంది – రెవెన్యూ ఇన్స్‌పెక్టర్స్ కానీ, బిల్ కలెక్టర్స్ కానీ స్థానికంగా కౌన్సిల్స్ ద్వారా నియామకం అయిన వారు కులం, బంధుప్రీతితో సరైన నిర్ణయాలు తీసుకోవడం లేదు. సంవత్సరాల తరబడి సిబ్బంది అక్కడే పాతుకుపోతున్నారు. వారి పని తీరు మెరుగుపడడం లేదు. రావలసిన పన్నులు సరిగ్గా వసూలు కావడం లేదు. ఉదాహరణకు మా రాజమండ్రిలో సుమారు 3 వేల కనెక్షన్స్ ఇచ్చారు. దానికి సంబంధించిన ఎకౌంట్ మాత్రం రావడం లేదు. నీరు పోతుంది. బిల్స్ కావడం లేదు. భూమిలో పైప్స్ ఉంటాయి. రావలసినవి రావు.. అక్కడ సిబ్బంది వల్ల సరిగ్గా రావడం లేదు. కనుక జోనల్ ట్రాన్స్‌ఫర్స్ చేస్తారా? చెయ్యాలని కోరుతున్నాను. పని తీరు మెరుగు పరిచేందుకు చర్యలు ఎప్పటి లోగా తీసుకుంటారు? మునిసిపాలిటీలలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంగా చేసే కొన్ని కార్యక్రమాలు నీరుకారిపోతున్నాయి. ఉదాహరణకు ఐ.డి.ఎస్.ఎం.డి పథకం ఉంది. 1995లో శాంక్షన్ అయింది. ఇప్పటికీ కాలేదు. వడ్డీ పెరుగుతోంది. అసలుకు కొసరు ఎక్కువయింది. సత్వర చర్యలు తీసుకుంటారా?

డా. ఎం.వి. మైసూరా రెడ్డిః అధ్యక్షా, మంత్రిగారు సమాధానం చెబుతూ ఈ ప్రాపర్టీ ట్యాక్స్ మునిసిపాలిటీల ఛైర్మన్స్ కాన్ఫరెన్స్‌లో అయితేనేమి, మేయర్స్ అండ్ ఛైర్స్‌పర్సన్స్ కాన్ఫరెన్స్‌లోనయితేనేమి, ఛేంబర్ ఆఫ్ ఛైర్‌పర్సన్స్ మీటింగ్‌లో నయితేనేమి పెంచాలని రెజల్యూషన్ ఇచ్చారని, దానిని ఆధారంగా చేసుకుని మెమో మాత్రమే ఇచ్చామని మంత్రిగారు చెప్పారు. ట్యాక్స్‌లు పెంచుకోడానికి పర్మిషన్ ఇచ్చారు. మంత్రిగారు తమ సమాధానంలో చెప్పారు. 81 (1) (ఎ) లో 'Every Council shall pass resolution levying the following taxes viz., property tax ..' కౌన్సిల్స్ ఒక రెజల్యూషన్ పాస్ చేసి, ట్యాక్స్ వెయ్యవచ్చని ఉంది. 81 (2) లో 'Any resolution of the Council determining to levy a tax shall satisfy the rate and the date from which any tax shall be levied.' ఎంత రేటు వేస్తున్నాము అనేది రెజల్యూషన్‌లో కౌన్సిల్ వారు డిటర్మిన్ చెయ్యాలి. చాలా క్రూషియల్ పాయింట్. provided before passing the resolution పేపర్‌లో పబ్లిష్ చెయ్యాలి. 'Imposing of tax increasing for the first time of the existing rate the Council shall publish a notice in at least one Newspaper published in the main language of the district having a circulation in the municipality.' Put up on the notice board of the Municipal Office and any such other place within the municipal limit, as may be specified by the Council and by Tam, Tam' ఇన్ని చేసిన తరువాత ఆ రెజల్యూషన్ పాస్ అయిన తరువాత గవర్నమెంట్‌ని పర్మిషన్ అడగాలి. గవర్నమెంట్ అంటే ఇక్కడ ఒకటి చెప్పాలి. 73-74 అమెండ్‌మెంట్ వచ్చిన తరువాత సెల్ఫ్ గవర్నెన్స్ అనేది వచ్చింది. దాని ప్రకారం మంత్రి గారి దృష్టికి ఒక విషయం తెస్తున్నాను. Power to impose tax by and if it is by the Municipalities the Legislature of a State, may, by law authorise the Municipality to levy and collect and appropriate such taxes and duties even in accordance with such procedure and subject to certain limits.' అంటే గవర్నమెంట్ అని ఎక్కడా లేదు. స్టేట్ లెజిస్లేచర్ అనే ఉంది. ఎన్‌యాక్ట్‌మెంట్ ఇచ్చారంటే కూడా గవర్నమెంట్ ఎందుకు మెమో ఇచ్చినట్లు? రెండు, మూడు క్లారిఫికేషన్స్ అడుగుతున్నాను. ఎన్ని మునిసిపాలిటీలు ఈరాష్ట్రంలో రెజల్యూషన్స్ పాస్ చేసి, నోటీస్ బోర్డులో పెట్టి, టాంటాం ప్రచారం చేసి ప్రాపర్టీ ట్యాక్స్ పెంచాలని ప్రభుత్వం ముందుకు వచ్చాయి? వాటి పేర్లు చెబుతారా? మరొకటి. మెమో ఉంది, గవర్నమెట్ పర్మిషన్ ఉందంటే, రాజ్యాంగ సవరణ ప్రకారమే ఒక వేళ ఎన్‌యాక్ట్‌మెంట్ ఉన్నా, కనీసం ఒక స్టేట్‌మెంట్ అయినా ఇవ్వాలి. బులెటిన్ అయినా రిలీజ్ చేసి శాసన సభ్యులందరికీ తెలియపరచాలి. ఇన్ని మునిసిపాలిటీలు ప్రాపర్టీ ట్యాక్స్ పెంచాలని రెజల్యూషన్స్ పాస్ చేసి పంపారు అనే స్టేట్‌మెంట్ అయినా ఒకటి ఇవ్వవచ్చు కదా? అసలు గవర్నమెంట్ అని ఎక్కడా లేదు. రాజ్యాంగంలో చూడమనండి. లెజిస్లేచర్ అని ఉంది. ఎన్‌యాక్ట్‌మెంట్ ఉన్నా, జరిగిన అంశాలు మా దృష్టికి తెచ్చి ఉండాలి. కనీసం మా దృష్టికి తెచ్చారా? తేలేదు. రిప్లయ్‌లో చెప్పారు. రీజనల్ ఆఫీసర్స్, రీజనల్ డైరెక్టర్స్, మునిసిపల్ డైరెక్టర్స్ అసెస్‌మెంట్ చేసి వెంటనే గవర్నమెంట్‌కు ఏమేమి చేశారు అనేది ఇవ్వాలని చెప్పారు. అది వాస్తవం కాదా? మునిసిపాలిటీలకు సర్వ హక్కులు ఉన్నాయనుకుంటే, గవర్నమెంట్ నుంచి మంత్రిగారు మెమో ఎందుకు ఇవ్వాల్సి వచ్చింది? 5 సంవత్సరాలకు ఒకసారి రెవ్యూ చేసుకోవచ్చని ఉంది. కానీ సుప్రీం కోర్టు జడ్జిమెంట్ గురించి చెబుతున్నారు. మునిసిపాలిటీలు ట్యాక్స్‌లు పెంచాలని రెజల్యూషన్ ఇచ్చిన తరువాత అసెస్‌మెంట్‌కు మునిసిపల్ కమీషనర్‌కు పోతుంది తప్ప ఆర్బిట్రేటర్‌కు పోనే పోదు. This is an enactment and the Memo cannot over rule the enactment.

ఉ.1.00

దిస్ యానాక్ట్‌మెంట్ కెన్నాట్ ఓవర్‌రూల్. దయచేసి, ఏప్రెల్ 1వ తేది నుండి పెంచబోతున్న పన్నులను నిలుపుదల చేయాలి. ఆయా ప్రొసీజర్లను ఫాలో అయి , ఏయే మున్సిపాల్టీలు ట్యాక్స్ పెంచాలనుకొంటున్నాయో, దానికి అనుకూలంగా రిజల్యూషన్ పాస్ చేసి, పేపర్లో ప్రకటనలిచ్చి, టామ్ టామ్ చేసి, గవర్నమెంట్ దగ్గరకు వస్తాయో , వాటికి మీరు పర్మిషన్ ఇవ్వండి. అట్లా లేకుండా, పెంచమని కమీషనర్ల మీద ఒత్తిడి తెచ్చి పెంచడం న్యాయం కాదు. మీరు ఇప్పటికైనా సరే ఈ మెమోను విత్‌డ్రా చేసుకొని ప్రాపర్ ప్రొసీజర్ ఫాలో అవుతారా, లేదా?

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :- మంత్రిగారు ఇంతకు ముందు మాట్లాడుతూ రెసిడెన్షియల్‌కు సంబంధించి ట్యాక్స్ రేటును తగ్గించామని చెప్పారు. అయినా కొత్తగా పన్నులు విధించడం లేదని అంటున్నారు. కొత్తదా, పాతదా కాదు సమస్య . రెసిడెన్షియల్ ట్యాక్స్ తగ్గించి, కమర్షియల్ పెంచుకోమని మేము చెప్పాం . తరువాత, కలెక్టబుల్ మరియు నాన్ కలెక్టబుల్ ట్యాక్సెస్ అని చెప్పారు. క్రింది స్టాఫ్ ఎట్లా చెపితే అట్లాగే పై అధికారులు వ్యవహరిస్తున్నారు. మిస్‌లీడ్ అవుతూ ఉంటారు. అసలు అటువంటి వర్డింగ్ మీ దృష్టికి వచ్చిందా? మిమ్మల్ని మిస్ లీడ్ చేస్తున్నారని చెప్పినా సరిచేసుకోకపోతే ఎట్లా? కలెక్టబుల్ ట్యాక్సెస్ 80 నుండి 90 శాతం వరకు చేశామని చెప్పారు. అసలు ఆ కలెక్టబుల్ అనే వర్డ్ ఎందుకు? దానిని కరెక్టు చేసుకొంటే, ఇప్పుడు వచ్చే ఆదాయం ఇంకా పెరిగే అవకాశం ఉంది. మరో వైపు మీరిస్తున్న గ్రాంట్లు సిబ్బంది జీతాలకే సరిపోతున్నాయి. అభివృద్ధికి పోవడం లేదు. కాబట్టి మీరు ఇచ్చే గ్రాంట్సు డైరక్టుగా డెవలప్‌మెంట్‌కు పోవాలని చెప్పి మీరు ఏదైన సర్క్యులర్ ఇస్తారా లేదా? తరువాత హడ్కో స్కీమ్ అమలు కాని మున్సిపాల్టీలకు గ్రాంట్లు ఎక్కువ ఇస్తామన్నారు. మా గడ్డిఅన్నారం, ఎల్.బి. నగర్ మున్సిపాల్టీలో చేయడం లేదు. అక్కడ లోన్ తీసుకోలేదు. మరి మాకు ఎందుకు గ్రాంట్సు ఇవ్వడం లేదు. ఇక్కడ మీరు అన్ని ఇస్తాం ఇస్తామంటున్నారు. కాని మీరు ఇవ్వడం లేదు. ఆ రకంగా మీరు మున్సిపాల్టీలను అన్యాయం చేయకండి . అదే రకంగా ఇంతకు ముందు చెప్పినట్లుగా, మీరు మున్సిపాల్టీల్లో సిబ్బందిని అధికంగా నియమించడం వల్ల జీతభత్యాలు పెరిగి, మున్సిపాల్టీలు ఆ భారాన్ని మోయలేకుండా ఉన్నాయి. దాని గురించి కూడ చెప్పండి.

శ్రీ ఆనం వివేకానందరెడ్డి :- అధ్యక్షా, హితులు, మిత్రులు, శత్రువులు అందరూ చెప్పారు పెంచిన పన్నుల్ని తగ్గించమని, మెమోను విత్‌డ్రా చేసుకోమని. కాని మంత్రిగారి నోటి వెంట ఆ మాట రాలేదే? ఏమి సార్ ఈ అన్యాయం? ఒక్క విషయాన్ని నేను చెప్పదలచుకున్నాను. తమలపాకుల్ని ఎప్పుడూ తడుపుతూ ఉండాలి, అట్లాగే ఈ ప్రభుత్వం ప్రజల్ని ఎప్పుడూ పన్నులతో తడుపుతూనే ఉంటుంది. సిబ్బంది సాలరీస్ పెద్ద బర్డన్ అయిందని మీరు చెపుతున్నారు. 1994వ సంవత్సరం నుండి ఈ రోజు వరకు రిక్రూట్‌మెంట్ లేదు. ఖాళీ అయిన ఒక్క ఉద్యోగాన్ని కూడ భర్తీ చేయని పరిస్థితి ఉంది. ఇంత నిరుద్యోగాన్ని ఎక్కడా పోషించలేదు. ఉద్యోగస్తులను పోషించాలి కాని, నిరుద్యోగాన్ని పెంచి పోషించే పద్ధతి ఎక్కడా చూడలేదు. ఎ.పి. ట్రాన్స్‌కో పద్దతి ఎలా ఉందంటే, మా ఇంటికి వస్తే ఏమి తెస్తావు, మీ ఇంటికి వస్తే ఏమి ఇస్తావు అనే పద్ధతిలో ఉంది. ట్రాన్స్‌కో ఛార్జీల వసూలు గురించి ఏమి చేయబోతున్నారో ప్రభుత్వం నుండి సమాధానం లేదు. ఇది మూడున్నర కోట్ల మంది ప్రజలకు సంబంధించిన సమస్య . వాళ్లంతా అన్యాయమైపోతున్నారు. ఈ పన్నులు కట్టే దాని కన్నా ఇల్లు అమ్ముకోవడం మంచిదని అనిపిస్తున్నది. మున్సిపల్ ఛాంబర్స్ మీటింగ్‌లో పన్నులు పెంచాలనే మాట అనుకొన్నట్లుగా మంత్రిగారు చెపుతున్నారు. అక్కడ ఎవరున్నారండీ? అంతా తెలుగుదేశం పార్టీ వాళ్లే కదా ! మనం ఏది చెపితే అదే అక్కడ తాళం వేస్తారు. అక్కడ అన్ని పార్టీల వాళ్లు లేరు. నేను మున్సిపల్ ఛాంబర్స్‌కు ప్రెసిడెంట్‌గా ఉన్నప్పుడు అన్ని పార్టీలకు సరైన ప్రాతినిధ్యం ఇచ్చాం . కాని మీరు మాత్రం ఏమీ ఇవ్వలేదు. అక్కడ ఉన్న వాళ్లంతా తెలుగుదేశం పార్టీ వాళ్లే . ఆ ఛైర్మన్లు కూడ పెంచాలని మనస్ఫూర్తిగా చెప్పలేదు. మీ భయానికి, మీ క్రమశిక్షణ అనే బెత్తానికి భయపడి పెంచమన్నారు తప్ప ఇంకొకటి కాదు. ఇప్పుడు పది సంవత్సరాలకు సరిపడ పన్నులు పెంచారు. పన్నుల విధానాన్ని రేషనలైజ్ చేస్తే మంచి రిజల్ట్సు వస్తాయి. దానికిగాను మేము ఎన్నో సూచనలు చేశాం . ఆ సూచనలు మంత్రిగారి

తలకెక్కడం లేదు. ఐడిఎస్‌మ్ క్రింద శాంక్షన్ అయిన నిధుల్ని దేని క్రింద పెట్టారు? ఆ డబ్బులన్నీ ఎక్కడకు పోతున్నాయి అని మీ ద్వారా ప్రశ్నిస్తున్నాను. 74వ అమెండ్‌మెంట్ ప్రకారం, స్టేట్ ఫైనాన్స్ కమీషన్ రికమెండేషన్స్ ప్రకారం ఈ రోజు వరకు ప్రభుత్వం నిధుల్ని స్థానిక సంస్థలకు విడుదల చేయలేదు. చేశామని మీరు చెపుతున్నారు. ఇంతవరకు ఏ ఒక్క పురపాలక సంఘానికి నిధులు రాలేదు. దాదాపు 35 మున్సిపాల్టీలకు బ్రిటిష్ గవర్నమెంట్‌కు చెందిన డిఎఫ్‌ఐడి నిధులు ఇస్తున్నామని చెపుతున్నారు. అది ఒక భజన కార్యక్రమం అయిపోయింది. ఈ నిధుల నుండి ఈ ఒకటిన్నర సంవత్సర కాలంలో కేవలం 10 కోట్ల రూ.లు మాత్రమే రిలీజ్ చేశారు. అది కూడ ఎస్టాబ్లిష్‌మెంట్‌కే తప్ప, ప్రజల కొరకు చేపట్టవలసిన అభివృద్ధి కార్యక్రమాలకు పెట్టలేదు. ఎంతసేపు బ్రిటిష్ బ్రిటిష్ స్కీమ్ అంటూ భజన తప్ప అభివృద్ధి లేదు. పన్నులు పెంచవలసిందిగా ఎన్ని మున్సిపాల్టీలు ఇప్పటివరకు రిజల్యూషన్ పాస్ చేసి మీకు పంపాయో, వాటిని మంత్రిగారు తెలియచేయవలసిందిగా మీ ద్వారా మంత్రిగారిని అభ్యర్థిస్తున్నాను. అంతేకాకుండా ప్రభుత్వం జారీ చేసిన మెమోను వెంటనే విత్‌డ్రా చేసుకోవాలి.

శ్రీ నోముల నర్సింహయ్య :- నేను తమరి ద్వారా రెండు క్లారిఫికేషన్లు అడగదలచుకున్నాను. మంత్రిగారు మాట్లాడుతూ, ఈ ఇష్యూ చట్టబద్ధతకు సంబంధించినది అని అన్నారు. 73,74 రాజ్యాంగ సవరణల ప్రకారం ,అదే విధంగా మున్సిపాల్టీ చట్టంలోని సెక్షన్ 80,81 ప్రకారం ప్రజలపై వేయబడే పన్నులను పెంచే సమయంలో ముందుగా అట్టి విషయాన్ని బహిరంగ ప్రదేశాల్లో తెలియచెప్పాలి. అదే విధంగా శాసనసభకు కాని, శాసనసభ్యులకు కాని తెలియచేయాలి. అదే విధంగా సంబంధిత మున్సిపాల్టీ యొక్క కౌన్సిల్ సమావేశంలో తీర్మానం పాస్ చేసి, దానిని గవర్నమెంట్‌కు తెలియచేయాలి. ఈ విధానాలు ఏవీ పాటించకుండా పన్నులు పెంచడం రాజ్యాంగ సవరణలకు వ్యతిరేకమా, కాదా? అందువల్ల మీరు ఈ మెమోను విత్‌డ్రా చేసుకొంటారా లేదా? అది ఒకటి.

మ.1-10

300 రెట్లు, 150 రెట్లు, 100 రెట్లు పెరుగుతూ వుంటే మీ ప్రభుత్వంలో వుండే పెద్దల దృష్టికి రాలేదా? వస్తే ఇది పూర్తిగా ప్రజల మీద భారం కాదా? ఒక వైపు విద్యుత్ ఛార్జీల భారం, మరొక వైపు సేవలతో భారం ఈ రెండు రకాలుగా ప్రజల మీద భారం వేయడమనేది సరైన పద్ధతి కాదని చెబుతున్నాము. చివరకు నేను చెప్పదలచుకున్నది ఏమిటంటే ఇదంతా ప్రజల మీద పడుతున్న భారం. మా దగ్గర ఎప్పుడు అంటూ వుంటారు. 'కరువు వచ్చిందని భార్యను తల్లిగారింటికి పొమ్మని, అటు బిడ్డలను అమ్మమ్మగారింటికి పొమ్మని, అతను అత్తగారింటికి వెడుతున్నానని చెప్పాడట'. అంటే వీరందరు కలిసి వెళ్లేది ఎక్కడికంటే అవతలి వాళ్ల ఇళ్లు ముంచడానికి. ఇక్కడ వీరు ప్రజల ఇళ్లు ముంచబోతున్నారు. ప్రజల మీద భారం వేయబోతున్నారు. ఈ విషయం ఆలోచించలేరా? అందుకని మెమో విత్‌డ్రా చేసుకోమని తమరి ద్వారా కోరుతూ అవకాశం ఇచ్చినందులకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. చంద్రశేఖరరావు:- అధ్యక్షా, మంత్రిగారు చెబుతూ చంద్రశేఖరరావు నియోజక వర్గంలో కూడా 30 కోట్ల రూపాయలతో మంచి నీటి పథకం పెట్టాము, అందంతా జరగాలి గదా అని మాట్లాడుతున్నారు. ఇంతకు ముందు డిమాండ్స్ సమయంలో నేను చాలా స్పష్టంగా, క్లియర్‌గా చెప్పాను. మంత్రిగారు ఆ విషయం గమనించారో, లేదో నాకు తెలియదు. మంచి నీటి సదుపాయం కల్పించడంలో కానీ, పవర్ సదుపాయాల కల్పనలో కానీ, తప్పనిసరిగా ట్యాక్స్ అనేది పెరుగుతుంది. పెరగవు అని ఎవ్వరు అనరు. ఆ పెరగడానికి ఒక హద్దు, పద్దు వుంటుంది. గతంలో 10 సంవత్సరాలు పెంచలేదు కాబట్టి ఇప్పుడు వున్న పళంగా ఏకిపారేస్తామంటే పేద వర్గాల ప్రజలు వున్నారనే విషయం గమనించాలి. మన రాష్ట్రం యూరోపియన్ సొసైటీ కాదు. 'పులిని చూసి నక్క వాతలు పెట్టుకున్నట్లు' మీ ఇష్టం వచ్చిన పద్ధతిలో కొడతామని పేద ప్రజలను సంక్షోభం లోకి నెట్టి వేస్తున్నారు. బీడీ కార్మికుల విషయం ఇంద్రసేనారెడ్డిగారు చెప్పారు. చేనేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఇళ్ల కిరాయి, కరెంటు బిల్లు కట్టిన తరువాత తిండికి లేదని వాళ్లు చెబుతున్నారు. ఇలాంటి పరిస్థితులలో మీరు రూ. 30 కోట్లు పెంచినాము కాబట్టి,

ఫలానా స్కీముకు రూ. 40,000లు పెంచినాము కాబట్టి పెంచవలసి వచ్చిందని చెబుతున్నారు. ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరిస్తున్నది. ఆ బాధ్యతల నుంచి మీరు తప్పుకుంటారా? ప్రజల సంక్షేమాన్ని ప్రభుత్వం చూడకుంటే ఎవరు చూస్తారు? మీరు సంస్కరణల పేరు మీద ఏ మాత్రం రిలీఫ్ ఇవ్వకుండా బాదిందే బాదుడు క్రింద అన్ని రంగాలలో పన్నులు ఇబ్బడి ముబ్బడిగా పెంచడం సమంజసం కాదు. పేద ప్రజల సంక్షేమాన్ని కాపాడే బాధ్యతల నుంచి ప్రభుత్వం తప్పుకుంటున్నదా?

శ్రీ డి. శ్రీనివాస్:- అధ్యక్షా, సుదీర్ఘంగా చర్చ జరిగింది. నేను మంత్రిగారిని ఒక్కటే విషయం అడగదలచుకున్నాను. ఏ ప్రొసీజర్‌ను అడాప్ట్ చేయాలను అనుకుంటున్నారో అది అడాప్ట్ చేయలేదు. మరి కౌన్సిల్ రెజల్యూషన్స్ వచ్చిన విషయాన్ని తెలియపరచమంటే ఇంతవరకు ఎన్ని రెజల్యూషన్స్ వచ్చాయో తెలుపలేదు. నేను ఇప్పటికి కూడా సూచన చేస్తున్నాను. సుదీర్ఘంగా చర్చ జరిగింది. Better late than never. చాలా మంచి, మంచి సూచనలు చేశారు. మీరు రెవిన్యూను పెంచడానికి బీద ప్రజానీకం నడ్డి విరగగొట్టకుండా వేరే రకంగా చేయమని సూచనలు ఇచ్చారు. స్ట్రీట్ లైట్స్, వాటర్ సప్లయ్ కొరకు ట్రాన్స్‌కో ద్వారా విద్యుచ్ఛక్తి వాడే దానికి ఎగ్జంప్షన్ ఇవ్వమని కోరారు. ప్రొసీజర్ ప్రకారం జరగలేదు గనుక ఎన్ని మున్సిపాలిటీల నుంచి రెజల్యూషన్స్ వచ్చాయో మీరు దయచేసి తెలియజేయండి. ఇది ప్రొసీజర్ ప్రకారం జరగలేదు గనుక మీరు ఇష్యూ చేసిన మెమో యాక్ట్ ప్రకారం సమంజసం కాదు. మీరు మెమోను విత్‌డ్రా చేసుకుని, ప్రొసీజర్‌ను వెంటనే అడాప్ట్ చేసుకుని, ఈ రోజు సభ్యులు ఇచ్చిన సూచనలను పరిగణనలోకి తీసుకుని ఏ మున్సిపాలిటీకైనా వారికే స్వాతంత్రాన్నిచ్చి వారే పెంచుకోవడానికి తగిన చర్యలు తీసుకుంటారా, లేదా?

డా. ఎం.ఎస్. పార్థసారథి:- అధ్యక్షా, అనూహ్యంగా రూ.5,000లను రూ. 20,000 వరకు పెంచి తరువాత కేవలం రూ.5,600 మాత్రం చేసిన అధికారుల మీద ఏదైనా చర్యలు తీసుకుంటారా అని స్పష్టంగా అడిగాను. అది గుర్తు వుంచుకుని మంత్రిగారు సమధానం చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్.ఎండి. పరూఖ్:- అధ్యక్షా, గౌరవ సభ్యులు మైసూరారెడ్డిగారు మాట్లడుతూ సెక్షన్ 81-ఎ.పి.ఎం. యాక్ట్ ప్రకారం క్రొత్తగా పన్నులు విధిస్తే అంటే లేని పన్నులు గాకుండా క్రొత్తగా పన్నులు విధిస్తే కౌన్సిల్ ఆమోదం పొందవలసిన అవసరం వుంటుంది. మేము లేని పన్నులు గాకుండా క్రొత్తగా తీసుకువచ్చి పన్నులు వేయలేదు. ఉండే పన్నులనే కొంతవరకు పెంచేలా చర్యలు తీసుకున్నామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. పన్నులను పెంచే అధికారం మున్సిపల్ కమీషనర్ గారికి వున్నదని సుప్రీం కోర్టు తెలియజేసింది. అదే విధంగా ఇంద్రసేనారెడ్డిగారు కలెక్టబుల్, నాన్ కలెక్టబుల్ ట్యాక్స్ గురించి మాట్లాడడం జరిగింది. అది రివ్యూ చేయడం జరుగుతుంది. హడ్కో స్కీమ్స్ లేవు కాబట్టి మాకు డబ్బులు రాలేదని అన్నారు. అది కూడా పరిగణనలోకి తీసుకుని ఏదైనా క్రొత్తగా వచ్చిన మున్సిపాలిటీ కాబట్టి ఏదైనా నిధులు వస్తే తప్పకుండా ఈ మార్చి 31వ తేదీ లోపల ఇవ్వడం జరుగుతుందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. వివేకానందరెడ్డిగారు చాలా గట్టిగా ఈ ప్రభుత్వం పేదల ప్రభుత్వం కాదు, పేదల మీద అధిక భారం వేస్తున్నదని అన్నారు. ఎక్కడైనా సరే పాకలు వున్నా, కొట్టాలు వున్నా ఒక్క రూపాయి కూడా కలెక్ట్ చేయడం లేదు. ఈ ప్రభుత్వం కట్టిన 37 లక్షల ఇళ్లకు ఒక్కొక్క ఇంటికి ఒక్కొక్క రూపాయి చొప్పున కలెక్ట్ చేయడం జరుగుతూ వున్నది. వారు డి.ఎఫ్.ఐ.డి. గురించి క్వశ్చన్ చేశారు. డి.ఎఫ్.ఐ.డి. నిధులతో పనులు చేయకపోతే నేను చాలాసార్లు చెప్పడం జరిగింది. నేను పర్సనల్‌గా ఇంటరెస్ట్ తీసుకుని ప్రొద్దుటూరు కానీ, కడప కానీ, నెల్లూరు కానీ చేయడం జరిగింది. ఇక్కడ కూర్చున్న గౌరవ సభ్యులు వున్నారు. ఈ మంత్రిగారు వున్నారు, ఆ మంత్రిగారు వున్నారు. వారి దగ్గర డిఎఫ్.ఐ.డి. ప్రోగ్రామ్ ఇప్పటికి నాలుగున్నర కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి ఈ కార్యక్రమాలు జరుగుతూ వున్నాయి. కూకట్‌పల్లి, చిత్తూరు, కుత్‌బుల్లాపూర్‌లలో జరుగుతున్నాయి. మరి డి.ఎఫ్.ఐ.డి. ప్రోగ్రామ్‌ను కూడా వారు శంకిస్తే నేను దాని గురించి చెప్పదలచుకోలేదు. ఇది బ్రహ్మాండమైన స్కీము. భారత దేశంలో ఎవ్వరికి ఇవ్వలేదు. కేంద్ర ప్రభుత్వం ఉచితంగా రూ. 745 కోట్లు

మనకు ఇచ్చిందంటే వాళ్లు హాస్యాస్పదంగా మాట్లాడుతూ వుంటే నేను ఏమీ చేయలేను. పెద్దలు గౌరవనీయులు శ్రీనివాస్‌గారు కొన్ని సూచనలు చేశారు. పట్టణ పరిసర ప్రాంతాలు పెరిగిపోతున్నాయి కాబట్టి పట్టణ పరిసర ప్రాంతాల్లో మున్సిపాలిటీలు లేవు కాబట్టి ఆ ప్రాంతాల్లో రియల్ ఎస్టేట్స్ కానీ, స్కూల్స్ కానీ, కాలేజీలు కానీ చాలా వస్తున్నాయి. వాటిని కూడా దృష్టిలో పెట్టుకోవాలని చెప్పారు. చాలా మంచి సూచన. 300 శాతం, 400 శాతం పన్నులు వేశారని చెప్పడం జరిగింది. దానిని నేను 100 శాతానికి మించకుండా ఎక్కడైనా సరే రాష్ట్ర వ్యాప్తంగా 75 శాతం, 100 శాత లోపల వేయడం జరుగుతుందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. కావున రివ్యూ చేయడం తప్పకుండా జరుగుతందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి:- అధ్యక్షా, సమస్యను ప్రక్క దారి పట్టించే ప్రయత్నం చేయవద్దు. ఇప్పుడు సమస్య వీరికి లేని అధికారాన్ని అసర్ట్ చేసుకున్నారు. మున్సిపాలిటీలకు, మున్సిపల్ కమీషనర్ తీర్మానం మేరకు పన్నులు పెంచుకునే అవకాశం వున్నది. కానీ ప్రభుత్వం రకరకాలైన జి.ఓ.లు, మెమోలు ఇచ్చింది. జి.ఓ.ఎం.ఎస్.నెం.159 తేదీ 13-3-2000 ప్రకారం అంతకు ముందు వున్న 75 శాతం కంటే పన్నులు పెంచకూడదనే కండిషన్స్‌ను ఒమిట్ చేయించారు ఈ జి.ఓ.లో. మరల 16-1-2002 మరియు 7-2-2002 ఈ రెండు మెమోల ప్రకారం ఏదో ఒక విధంగా పన్నులు పెంచే కార్యక్రమం చేయము అని కమిషనర్‌ను చాలా గట్టిగా ఆదేశిస్తున్నారు. వీరికి లేని అధికారాలను అసర్ట్ చేసుకుని మాట్లాడుతున్నారు. స్థానిక సంస్థలకు వున్న అధికారాలను టోటల్‌గా నీరు కార్చే కార్యక్రమం చేస్తున్నారు. మామూలుగా సగటు ఇన్‌ప్లేషన్ ఏ విధంగా తీసుకున్నా 5 శాతం వున్నది. గడచిన 7,8 సంవత్సరాలుగా పన్నులు పెంచలేదని చెబుతున్న విషయం అవాస్తవం. గడచిన రెండు, మూడు సంవత్సరాలలో చాలా మున్సిపాలిటీల్లో పన్నులు పెంచారు. ఒక వేళ పెంచలేదని అనుకున్నప్పుడు ఇంతకు ముందు వున్న పరిస్థితి ప్రకారం 75 శాతం కంటే పెంచకుండా వుంటే సమస్యలు వుండేవి కావు. ఇప్పుడు కేంద్ర ప్రభుత్వంలో కానీ, రాష్ట్ర ప్రభుత్వంలో కానీ ఏదో ఒక విధంగా కరెంటు రేట్లు, కిరోసిన్ రేట్లు, డీజిల్ రేట్లు, గ్యాస్ రేట్లు పెంచారు. అది, ఇదీ అనకుండా ప్రతి దాని రేట్లు పెంచుతున్నారు.

(అంతరాయం)

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి:- డీజిల్ రేట్లు తగ్గించాము.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి:- ఈ విధంగా రేట్లు పెంచుతూ వుంటే పట్టణాలలో సామాన్య మానవుడు We are not allowing them to lead their lives. ఇలాంటి పరిస్థితులలో మీరు మరల ప్రత్యేకంగా మున్సిపల్ కమీషనర్స్ మీద అధికారం చెలాయించి వారితో తప్పనిసరిగా ఈ ట్యాక్స్‌లు పెంచే కార్యక్రమాలు చేయవద్దని మనవిచేస్తున్నాను. అవసరాల మేరకు మున్సిపాలిటీ కమిటీల యొక్క ఆలోచన మేరకు, వాటి తీర్మానాల మేరకు పెంచుకోనియ్యండి. దయచేసి మీరు ఇచ్చిన మెమోలు విత్‌డ్రా చేసుకోండి. ప్రొసీజర్ ఫాలోకండి. ఉన్న అధికారాలను మీరు అసర్ట్ చేసుకోవద్దు. సామాన్య మానవుడిని దృష్టిలో పెట్టుకుని 1-4-2002 నుంచి ఖచ్చితంగా 300 శాతం, 400 శాతం క్రొత్త పన్నులు పెంచండని మీరు ఇచ్చిన ఆదేశాలను ఖచ్చితంగా ఉపసంహరించుకోవాలని కోరుతున్నాను.

మ. 1-20

శ్రీ ఎన్.ఎండి. పరూఖ్:- అధ్యక్షా, గౌరవ సభ్యులు రాజశేఖరరెడ్డిగారు చెప్పినట్లు 1993వ సంవత్సరంలో రివిజన్ జరిగింది. నేను ఇంతకు ముందే క్లియర్‌గా చెప్పడం జరిగింది. అప్పుడు ఆ ప్రభుత్వం దాదాపుగా 200 శాతం నుంచి 300 శాతాం వరకు పెంచుకోవాలని జి.ఓ. ఇచ్చింది. జి.ఓ. ఇచ్చిన తరువాత మరల అసెంబ్లీలో కూడా చర్చించిన తరువాత ఏమి జరిగిందనేది అందరికి తెలిసిన విషయమే. కానీ హైకోర్టుకు వెళ్లిన తరువాత 75 శాతానికి మించి మీరు పన్నులు పెంచవలసిన అవసరం లేదని చెప్పడం జరిగింది. దానికి గాను మేము 67 శాతానికి ఆ రోజు ఆ పన్నులు పెంచడం జరిగింది. 1993వ సంవత్సరం తరువాత రివిజన్ జరగలేదు. క్రొత్త పన్నులు కూడా వేయలేదు. రివిజన్ జరగలేదు కాబట్టి మరల కమీషనర్‌లకు

మేము ఏమీ ఆదేశాలు ఇవ్వలేదు. ఈ రోజు మానవ వనరులు పెరిగి పోతున్నాయి. అవి దృష్టిలో పెట్టుకుని మీ మున్సిపాలిటీలలో మీరు ఏ రకంగా వనరులు పెంచుకుంటారో పెంచుకోండని మెమో రూపకంగా సలహా ఇవ్వడం జరిగింది. ఆ సలహా మేరకు ఈ రోజు పట్టణ ప్రాంతాలలో పారిశుధ్యం కానీ, త్రాగు నీరు కానీ, వీధి దీపాలు కానీ, రిక్రియేషన్ కానీ, రోడ్లు కానీ, మురుగుపారుదల సదుపాయాలుకానీ బాగా పెరిగిపోతున్నాయి. దానిని దృష్టిలో పెట్టుకుని ఆలోచించుకోమని వారికి చెప్పడం జరిగింది. మీరు ఏ మేరకు పన్నులు తగ్గిస్తారు అని మేము కమీషనర్లు అందరికి ఆదేశాలు ఇచ్చి వందశాతానికి మించకుండా వుండే విధంగా మీరు రివ్యూ చేయవలసిన అవసరం వుందని చెప్పాము. ఇంతకు ముందు ఏమైనా వుంటే తప్పకుండా రివ్యూ చేయడం జరుగుతుంది.

శ్రీ ఆనం వివేకానందరెడ్డి:- పాయింట్ ఆఫ్ ఆర్డర్ సర్.

ఛైర్మన్:- పాయింట్ ఆఫ్ ఆర్డర్ ఏమిటి? పాయింట్ ఆఫ్ ఆర్డర్‌కు క్లారిఫికేషన్స్‌కు తేడా తెలియదు. దయచేసి కూర్చోండి. ఆ సబ్జక్ట్ క్లోజ్ అయింది.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి:-ఎట్టి పరిస్థితులలోను మెమోను విత్‌డ్రా చేసుకోవాలి. మున్సిపల్ కమిటీలు పన్నులు పెంచుతామని అంటే పెంచుకునే దానికి అవకాశం ఇవ్వండి. మాకు అభ్యంతరం లేదు. కానీ మున్సిపాలిటీ కమిటీలు అడగకుండానే మీరు మెమోలు ఇచ్చి వాళ్ల పైన దౌర్జన్యంగా పన్నులు పెంచండనే కార్యక్రమం ఆపండి. దయచేసి మెమో విత్‌డ్రా చేసుకోండి. మున్సిపల్ కమిటీలకు వున్న అధికారాలను మీరు తీసుకుంటున్నారు. దయచేసి అది చేయవద్దని మరొకసారి కోరుతున్నాను.

శ్రీ ఎన్.ఎండి. ఫరూఖ్:- అధ్యక్షా, నేను క్లియర్‌గా చెప్పడం జరిగింది. మానవ వనరులు పెరిగిపోయాయి. ఖర్చులు పెరిగిపోయాయి. కాబట్టి కమీషినర్లకు సలహా ఇవ్వడం జరిగింది. మౌలిక సదుపాయాలు చేయవలసిన అవసరం వున్నది. కాబట్టి ముఖ్యంగా ట్యాక్స్‌ల గురించి ఈరోజు కమీషనర్లకు ఆదేశాలు ఇవ్వలేదు కానీ రివ్యూ చేయమని చెప్పడం జరిగింది. కాబట్టి జనాభా ప్రాతిపదికన చూసుకుంటే 1991 తరువాత 2002 సంవత్సరం వరకు కూడా పట్టణ ప్రాంతాలలో జనాభా పెరిగిపోతున్నది. కాబట్టి మానవ వనరుల కోసం ముఖ్యంగా మేము ఈ రోజు వీధి దీపాలు కానీ, మంచి నీటి వసతులు కానీ, రోడ్లు కానీ, సానిటేషన్ విషయంలో మరొకసారి రివ్యూ చేసుకోమని కమీషనర్లకు ఆదేశాలు ఇచ్చాము. తద్వారా వారు ఈ కార్యక్రమం కొంత వరకు చేయడం జరిగింది. అది 100 శాతానికి మించితే మేము రివ్యూ చేయడం జరుగుతుందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. మెమో విత్‌డ్రా చేయమని సలహా ఇచ్చారు కాబట్టి ఆ మెమోను విత్‌డ్రా చేసుకోవలసిన అవసరం లేదు. మెమోలో ఏమి వున్నదో క్లియర్‌గా చదువుకోండి.

(కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు గౌరవ సభ్యులు వారి, వారి స్థానాలలో నిలబడి మాట్లాడడానికి పయత్నించసాగారు)

ఛైర్మన్:- ఆ సబ్జక్ట్ క్లోజ్ అయింది. ఇంద్రసేనారెడ్డిగారు నాన్ అఫీషియల్ రెజల్యూషన్‌ను మూవ్ చేయండి.

( ఈ దశలో కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు గౌరవ సభ్యులు వారి స్థానాలను వదిలి పోడియం దగ్గరకు వెళ్లి మెమో విత్‌డ్రా సంగతి చెప్పమని ఛైర్మన్‌గారితో వాదనకు దిగారు)

మంత్రిగారు ఆన్సర్ ఇచ్చారు. గవర్నమెంట్‌ను మీరు కంపెల్ చేయలేరు. మీరు చెప్పవలసినది చెప్పారు గదా? ఆయన ఆన్సర్ ఇచ్చారు. అయిపోయింది. మీకు కావలసిన ఆన్సర్ ఇవ్వమని నేను చెప్పలేను. ఇక్కడ గొడవ పెడితే ఎలా? If you are

not satisfied with the answer given by the Hon'ble Minister then, you can register your protest. దయచేసి కూర్చోండి. ఇది మంచి పద్ధతి కాదు. మీరు కావాలంటే రెజల్యూషన్ మూవ్ చేయండి. ఓటింగ్ పెడదాము. కావాలంటే ప్రొటెస్ట్ చేయండి.

. ( కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు గౌరవ సభ్యులు పోడియం దగ్గర నుంచే

" ఏడు కోట్ల ఆంధ్రులకు అన్యాయం జరుగుతున్నది "

" తెలుగు దేశ ప్రభుత్వం ఇచ్చిన మెమోను విత్‌డ్రా చేయాలి "

" పెంచిన ఆస్తి పన్నులు తగ్గించాలి "

" ప్రజా వ్యతిరేక చర్యలను మానుకోవాలి " )

మ. 1.30

**"తెలుగుదేశం ప్రభుత్వం పెంచిన ఆస్థి పన్నును తగ్గించాలి ", " ప్రభుత్వం జారీ చేసిన మెమోను విత్‌డ్రా చేసుకోవాలి** "అంటూ కాంగ్రెస్ పార్టీకి చెందిన గౌ.సభ్యులు పెద్ద ఎత్తున నినాదాలు చేయసాగారు.)

(అంతరాయం )

The House is adjourned to meet again at 8..30 a.m. tomorrow.

(Then the House was adjourned at 1.32 p.m. to meet again at 8.30 a.m. tomorrow, i.e. Saturday, the 16th March, 2002)